ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

హైదరాబాద్ f : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

11-5-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 101 పేజీలు: 10+4 వెల: 6.50

చత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్
12 మంది మావోయిస్టులు మృతి 2లో

కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిలు మంజూరు 7లో

# తెలంగాణకు ఇక కొత్త దశ, దిశ

## ట్రిబుల్ ఆర్ టాక్స్, రజాకార్ టాక్స్‌లను తిప్పికొట్టండి
## జూన్ 4 తర్వాత భారత్ విరోధులు పారిపోక తప్పదు
## ఆ మూడు పార్టీలను ప్రజలు వద్దంటున్నారు
## ఎల్‌బి స్టేడియం సభలో ప్రధాని మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మే10:** తెలంగాణకు ఉజ్వల భవిష్యత్ ఇచ్చేందుకు బిజెపి కట్టుబడి ఉందని, ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్,బిఆర్ఎస్, ఎంఐఎం వద్దని ప్రజలు నిశ్చయించుకున్నారని,బిజెపిని గెలిపించుకోవాలని ప్రజలు కృత నిశ్చయంతో ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని మోడీ ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోని 140 కోట్ల మంది కాషాయ పార్టీని గెలిపించాలని సంకల్పం తీసుకున్నారన్నారు. జూన్ 4 తర్వాత భారత విరోధులు పారిపోక తప్పదని హెచ్చరించారు. ఉమ్మడి పౌరస్మృతి విరోధులు,ఆర్టికల్ 370 రద్దు వ్యతిరేకులు, ఓట్ జిహాద్ వాళ్లు పారిపోక తప్పదని దుయ్యబట్టారు. మధ్య తరగతి ప్రజల కలను బిజెపి సర్కార్ నెరవేరుస్తోందని,గత పదేళ్లలో ఎన్నో సమస్యలను ఎన్డీయే సర్కార్ పరిష్కారం చూపిందని తెలిపారు.

డిజిటల్ రంగంలో, అంకుర సంస్థల్లో నేడు భారత్ సూపర్ పవర్ అని, దేశాన్ని లూటీ చేయడం, వారసత్వ రాజకీయాలు చేయడంలో కాంగ్రెస్‌ది ట్రాక్ రికార్డ్ అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పాలనలో నగరంలో ఎన్నోచోట్ల బాంబు పేలుళ్లు జరిగాయని, వారి పాలనలో ఎక్కడికెళ్లాలన్నా భయపడాల్సి వచ్చేదని అంటూ దిల్‌సుక్‌నగర్ బాంబు పేలుడు సంఘటనను వివరించారు. కుటుంబ సభ్యులతో కలిసి ఎక్కడైనా భోజనం చేయాలన్నా,అల్పహారాలు తినాలన్నా అక్కడ బాంబు పేలుళ్ల సంఘటనలు చోటు చేసుకోవడంతో కుటుంబాలు ప్రాణాలు కోల్పోయన్నారు. గతంలో బాంబు పేళుళ్ల జరిగేవి... ఇప్పుడు జరుగుతు >>2



శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరిగిన భారీ బహిరంగ సభలో ప్రధాని మోడీ

మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం: ప్రధాని 2లో



# బిజెపి రాష్ట్రాల్లో అభివృద్ధేలేదు

## పదేళ్లలో వందేళ్ల విధ్వంసం చేసిన కెసిఆర్: సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే10:** రాజ్యాంగంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికార విభజన స్పష్టంగా ఉందని తెలంగాణ సిఎం రేవంత్ అన్నారు, ఇప్పటి వరకు జరిగిన లోక్‌సభ ఎన్నికలన్నీ అభివృద్ధి,సంక్షేమం చుట్టూ నడిచాయని,ప్రస్తుతం అవి పక్కకు వెళ్లాయని అభిప్రాయపడ్డారు. నగరంలోని ఓ హోటల్ శుక్రవారం సాయంత్రం ప్రెస్ క్లబ్ నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో సిఎం మాట్లాడారు. రాజ్యాంగమే భగవద్గీత,ఖురాన్,బైబిల్ అని,బలహీన వర్గాల అభివృద్ధికి తోడ్పడేలా రాజ్యాంగ రచన జరిగిందని పేర్కొన్నారు. దేశ ప్రజల ఆలోచనలకు అనుగుణంగానే కాంగ్రెస్ విధి విధానాలను రూపొందించిందని చెప్పారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అభివృద్ధి జరగలేదన్నారు. ఢిల్లీకి కూతవేటు దూరంలో ఉన్న యూపికి పెట్టుబడులు రాలేదన్నారు. బిజెపి తీసుకుంటున్న విధానాలే అందుకు కారణమన్నారు. పెట్టుబడులకు కేంద్రంగా హైదరాబాద్ అభివృద్ధి చెందుతోందన్నారు. పదేళ్లలో కెసిఆర్ వందేళ్ల విధ్వంసం చేశారని, రాష్ట్రంలో బిజెపి అడుగు పెడితే సమాజం రెండుగా చీలిపోతుదకన్నారు, భావోద్వేగాలు రెచ్చగొట్టి ఎన్నికల్లో గెలవడమే మోడీ విధానమని, అన్ని సంస్థలను బిజెపి చెరబట్టిందన్నారు. రాజ్యాంగాన్ని మారుస్తామని మోడీ అంటున్నారని, తాము ప్రజలకు స్వేచ్ఛ అందించాలనే లక్ష్యంతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నామన్నారు. మేధావులు,పౌర హక్కుల నేతలపై అసెంబ్లీలో చర్చించి కేసులు ఎత్తివేస్తామన్నారు. బిజెపికి రాష్ట్రాన్ని అప్పగించడానికి కుట్ర జరుగుతోందని, మతాలు,భాషలు,వ్యక్తుల మధ్య బిజెపి విషం చిమ్ముతోందన్నారు. 2025 నాటికి రిజర్వేషన్ల రద్దు అనేది కూడా ఆర్ఎస్ఎస్ అజెండాలోనే ఉందని పేర్కొన్నారు,. ఎన్నికల కోడ్ ఉన్నప్పుడు ఇసి కాకుండా కేంద్ర హోం శాఖ నాపై ఎందుకు చర్యలకు సిద్ధమైందన్నారు. ఇవాళ మూడు,నాలుగు వందల మంది ఢిల్లీ పోలీసులను తెలంగాణలో కేంద్ర హోమ్ శాఖ మోహరించిందని తెలిపారు. ఇవాళ మోడీ,అమిత్‌షా నాపైనే ఎక్కువగా దృష్టి సారించారని, నేను లేవనెత్తిన అంశం వాస్తవమైనందునే నాపై దృష్టి పెట్టారన్నారు.



శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం కార్నర్ మీటింగ్‌లో అభివాదం చేస్తున్న మాజీ సిఎం కెసిఆర్

# బిజెపి అజెండాలో పేదలున్నారా?

## వేములవాడ గుడికి మోడీ ఒక్క రూపాయి ఇచ్చారా?
## అధికారం కోసం అలవిగాని హామీలిచ్చిన కాంగ్రెస్
## రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం బహిరంగసభలో కెసిఆర్

**సిరిసిల్ల బ్యూరో, మే 10, ప్రభాతవార్త :** బిజెపి ఎజెండాలో పేదలుండరని అంబానీ, ఆదానీలాంటి కార్పోరేట్ శక్తులకు మాత్రం లక్షల కోట్లు మాఫీ చేస్తుందని మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అగ్రనేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆరోపించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో శుక్రవారం రాత్రి బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ బిజెపి పదేండ్ల పాలనలో ఎవరికి న్యాయం జరుగలేదని విమర్శించారు. ఇక >>2





శుక్రవారం ఎల్బీ స్టేడియంలో జరిగిన బహిరంగ సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మాధవీ లత, ఈటల





శుక్రవారం నారాయణపేటలో జరిగిన బహిరంగసభలో ప్రధాని మోడీకి జ్ఞాపికను బహూకరిస్తున్న బిజెపి నేతలు, సభకు హాజరైన జనసందోహం

# ఇక కొత్త దశ, దిశ

>> న్నాయా? ఢిల్లీలో బలమైన ప్రభుత్వ ఉండటంతో వచ్చే పేలుళ్లు ఆగిపోయాయన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేయడమంటే మళ్లీ పాత రోజులను ఆహ్వానించడమే.. మీ సంపదను లాక్కునేవారు కావాలా? సంపదను పెంచేవారు కావాలా? అని ప్రశ్నించారు. భారతీయుల పట్ల కాంగ్రెస్ నేతలు జాతి వివక్ష వ్యాఖ్యలు చేస్తున్నారని, కాంగ్రెస్ రాకుమారుడి గురువు మనల్ని ఆఫ్రికన్లు అని మాట్లాడారని, దేశాన్ని విభజించి పాలించాలనేది ఆ పార్టీ కుట్ర అని పేర్కొన్నారు. శ్రీరామనవమి జరుపుకోవడం కూడా తప్పే అన్నట్లు మాట్లాడుతున్నారని, శ్రీరాముడిని పూజించడం దేశ ద్రోహమా? అని ప్రశ్నించారు. అహింసో పరమోధర్మో అనేది ఇండియా సిద్ధాంతం, భారత్‌ది వసుదైక కుటుంబమన్నారు. బుద్ధం శరణం గచ్చామి... ప్రజాసేవే భగవాన్ సేవ... నరుడే నారాయణుడు అన్నదే భారత్ సిద్ధాంతమన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ విముక్తి దివస్‌ను నిర్వహించలేదన్నారు. బిజెపి ప్రభుత్వం సెప్టెంబర్ 17ని అధికారికంగా నిర్వహించిందన్నారు. మతపరమైన రిజర్వేషన్లు ఉండకూడదనేది బిజెపి సిద్ధాంతమన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ వచ్చినప్పటి నుంచి ఆర్ఆర్ ట్యాక్స్ మొదలైందని, రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన నిధులను ఎటిఎంగా మార్చుకున్నారన్నారు. ఇప్పుడు కొత్తగా ట్రిబుల్ ఆర్ (ఆర్ఆర్ఆర్) ట్యాక్స్ కూడా మొదలైందన్నారు. మూడో ఆర్ అంటే... రజాకార్ ట్యాక్స్ అని వ్యాఖ్యానించారు. తెలంగాణకు ఏమీ ఇవ్వలేదని కాంగ్రెస్ అంటోందని పేర్కొన్నారు. రాష్ట్రానికి 4 వందే భారత్ రైళ్లు ఇచ్చిందెవరు? తొలి ఎయిమ్స్ ఇచ్చిందెవరు? ఫెర్టిలైజర్స్ పరిశ్రమ ఇచ్చిందెవరు? పసుపు బోర్డు ఇచ్చిందెవరు? గిరిజన విశ్వవిద్యాలయం ఇచ్చిందెవరు? అని మోడీ ప్రశ్నించారు. బిజెపి అధికారంలోకి వచ్చాక... ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తామని, రిజర్వేషన్లపై హైదరాబాద్ వేదికగా మోడీ మరోసారి క్లారిటీ ఇచ్చారు. నాకు హైదరాబాద్ చాలా ప్రత్యేకం, బిజెపి గెలిపించుకోవాలని ప్రజలు కృతనిశ్చయంతో ఉన్నారని ఆయన మరోసారి స్పష్టం చేశారు. తెలంగాణలో ఎక్కడికి వెళ్లినా కాంగ్రెస్ వద్దు, బిఆర్ఎస్ వద్దు, మజ్లీస్ వద్దు అంటూ ఒక్కటే మాట వినిపిస్తోందన్నారు బహిరంగ సభ వేదికపై నుంచి సికింద్రాబాద్ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డి, హైదరాబాద్ అభ్యర్థి మాధవీలత, భువనగిరి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్, మల్కాజ్‌గిరి అభ్యర్థి ఈటల రాజేందర్‌ను ప్రజా సమూహానికి పరిచయం చేసి వారికి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని ప్రధాని మోడీ కోరారు. బిజెపి అభ్యర్థులగెలుపుకోసం ఇంటింటికి వెళ్లి తనమాటగా ప్రచారం చేయాలని, ప్రజల నుంచి ఆశీర్వాదం తీసుకోవాలని కార్యకర్తలనుకోరారు. ఎల్‌బి స్టేడియంలో సభ ముగిసిన అనంతరం బేగంపేట విమానాశ్రయంనుంచి భువనేశ్వర్‌కు వెళ్లిపోయారు.

**ప్రధాని మోడీ సభా వేదిక మీదకు రాజాసింగ్‌కు నో ఎంట్రీ**

ఎల్బీ స్టేడియంలో ప్రధాని మోడీ సభా వేదిక మీదకు రాజాసింగ్‌కు ఎంట్రీ లభించలేదు. లిస్ట్‌లో తన పేరు లేకపోవడంతో వేదిక మీదకు అనుమతించలేదని రాజాసింగ్ వెల్లడించారు. నిర్దేశించిన సమయం కంటే ఆలస్యంగా వచ్చిన కారణంగా అనుమతిచలేదని పోలీసులు తెలిపారు.

# మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం

**• దేశం, హిందువులపై కాంగ్రెస్‌కు ప్రేమ లేదు • బిఆర్ఎస్, కాంగ్రెస్ సీటు ఫిక్సింగ్ • నారాయణపేట సభలో ప్రధాని మోడీ**

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే10, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్, బిఆర్ఎస్ సీటు ఫిక్సింగ్ చేసుకున్నాయని ప్రధాని నరేంద్ర మోడీ ఆరోపించారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో బిజెపి మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణకు మద్దతుగా ఏర్పాటు చేసిన జనసభలో ప్రధాని ప్రసంగించారు. ఈ గడ్డ మీద చెంతనే కృష్ణ, తుంగభద్ర నదులు ప్రవహిస్తున్నా రైతులు దినసరి కూలీలుగా ఇతర ప్రాంతానికి వెళ్లాల్సి వస్తుందని మోడీ అన్నారు. రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్ వసూలు చేస్తున్నారని, ఆ విషయం తాను చెబితే ముఖ్యమంత్రి మీడియాకు ముందుకు వచ్చి మాట్లాడడంతో ప్రజలకు తెలిసిపోయిందన్నారు. పరిశ్రమలు పెట్టి యువతకు అవకాశాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఫేక్ వీడియోల పరిశ్రమ పెట్టిందని మండిపడ్డారు. కేంద్రం నుంచి లక్షల కోట్లు నిధులు ఇస్తే బీఆర్ఎస్ పదేండ్లు రాష్ట్రాన్ని లూటీ చేస్తే ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే చేస్తుందన్నారు. ధర్మం ఆధారంగా రిజర్వేషన్లుఇస్తే దేశం సర్వనాశనం అవుతుందని, ఈ విషయం కూడా కాంగ్రెస్‌కు తెలుసన్నారు. దీని వల్ల అక్రమ మత మార్పిడి ప్రోత్సహించినట్లు అవుతుందని, అయినప్పటికీ ముస్లిం రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో కాంగ్రెస్ వెనకడుగు వేయడం లేదని ఇదే కాంగ్రెస్ అజెండా అని మోడీ స్పష్టం చేశారు. కాంగ్రెస్‌కు ఈ దేశం పట్ల, హిందువులు పట్లా ప్రేమ లేదని పేర్కొన్నారు. ముస్లిం రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ తన శక్తి మేరకు పని చేస్తుందని, కానీ అదే కాంగ్రెస్ పార్టీ మాదిగలకు రిజర్వేషన్ ఇచ్చే విషయంలో కనీసం నాయకులు మాటలు కూడా వినడం లేదన్నారు. ప్రజల శక్తి, ప్రేమ మోడీకి బలం అని, డికె అరుణకు ఓటు వేసి తమ ప్రేమను చాటాలని, డికె అరుణకు వేసే ప్రతి ఓటు మోడీకి వేసినట్లే అని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఫిక్సింగ్‌కు పాల్పడుతున్నాయని, డికె అరుణ మన ఆడబిడ్డను ఇష్టమున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లడుతున్నాడని, దీనికి ఓట్ల ద్వారా సమాధానం చెప్పాలని డికె అరుణకు మద్దతు తెలుపాలని ప్రధాని కోరారు. అంతకముందు డికె అరుణ మాట్లాడుతూ దేశంలో మోడీ ఉంటేనే పేదల బతుకులు మారుతాయని, 50ఏండ్లలో కాంగ్రెస్ చేయని పనులను కేవలం పదేండ్లలోనే మోడీ చేసి చూపించిన విశ్వగురువు మోడీ అని చెప్పారు. గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి మళ్లీ మోసం చేసేందుకు కుయుక్తులు పన్నుతున్నారని, రాహుల్ ప్రధాని అయితే గ్యారంటీలు అమలు చేస్తామని చెబుతున్నారని ప్రజలు మళ్లీ మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి డికె అరుణ, నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి పోతు గంటి భరత్, ఎంపీ రాములు, బిసి కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, నేతలు నాగూరావు నామాజీ తదితరులు పాల్గొన్నారు.

## నేటి సాయంత్రం ప్రచారానికి తెర

### నేడు రాష్ట్రానికి రానున్న ప్రియాంక, అమిత్‌షా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మే10:** లోక్‌సభ ఎన్నికల ప్రచార పర్వం తుది అంకానికి చేరింది. శనివారం సాయంత్రం 5 గంటలకు తెరపడనుంది. సాయంత్రం తర్వాత అంతా గప్‌చుప్ కానుంది. మైకుల హోరు బంద్ కానుంది. జాతీయ స్థాయి అగ్రనేతలకు తెలంగాణ కేరాఫ్‌గా మారింది. శనివారం ప్రియాంకగాంధీతో కలిసి తాండూర్, కామారెడ్డిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు పఠాన్‌చెరు కార్నర్ మీటింగ్‌లో సిఎం పాల్గొననున్నారు. మధ్యాహ్నం 1 గంటకు తాండూర్ జనజాతర సభకు ప్రియాంకగాంధీతో కలిసి సిఎం హాజరుకానున్నారు. సాయంత్రం 3.15 గంటలకు ప్రియాంక గాంధీతో కలిసి కామారెడ్డి రోడ్‌షోలో పాల్గొనంటారు. అక్కడే ప్రచార కార్యక్రమాన్ని ముగించుకుని హైదరాబాద్ చేరుకోనున్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆఖరు రోజు పర్యటన కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా తెలంగాణలో చేయనున్నారు.

## చత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

**12 మంది మావోయిస్టుల మృతి**

**చర్ల, మే 10, ప్రభాతవార్త:** ఛత్తీస్‌ఘడ్‌లోని గంగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పిడియా అటవి ప్రాంతంలో శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు మావోయిస్టులకు భద్రతా బలగాల మధ్య భీకరపోరు సాగింది.. పిడియా అటవి ప్రాంతంలో మావోయిస్టులు భారీ ఎత్తున సమావేశం అయ్యారన్న పక్క సమాచారంతో బీజాపూర్ సుక్మా దంతెవాడ జిల్లాల ఉమ్మడి డిఆర్జి ఎస్టీఎఫ్ సిఆర్ పిఎఫ్ బలగాలు మావోల డెన్‌పై ఏకకాలంలో దాడికి పాల్పడ్డారు. భద్రతా బలగాల రాకను గమనించిన మావోయిస్టులు కాల్పులకు దిగారు. ఇరు వార్గల మధ్య ఉదయం నుండి సాయంత్రం వరకు ఎదరు కాల్పులు జరిగాయి..

**పన్నెండు మంది మావోయిస్టులు మృతి**

పిడియా అటవి ప్రాంతంలో జరిగిన ఎదురు కాల్పుల్లో పన్నెండు మంది మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో అగ్రనేతలు ఉన్నట్లు సమాచారం. దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు డీవీసీఎం సభ్యులు ఏరియా కమిటీ సభ్యులు ఉన్నట్లు తెలుస్తుంది. భారీ ఎత్తున ఆయుధాలు, మందుగుండి సామాగ్రి, కిట్ బ్యాగులు, ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది.

## పవన్ ప్రచారానికి వెళ్లడం లేదు

### అటువంటి ఆలోచన లేదు

### భారతరత్నకి ఎన్‌టిఆర్ అర్హుడన్న చిరంజీవి

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్ తరపున ప్రచారం చేయడానికి మెగాస్టార్ పద్మవిభూషణ్ చిరంజీవి వెళ్లడం లేదు. తాను రాజకీయాలకు అతీతుడనని పద్మవిభూషణ్ చిరంజీవి అన్నారు. గురువారం రాత్రి భారత రెండో అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ స్వీకరించిన చిరంజీవి శుక్రవారం ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడారు. తాను రాజకీయాలకు అతీతంగా ఉంటానని తెలిపారు. తన తమ్ముడు పవన్ కల్యాణ్‌కి మద్ధతుగా పిఠాపురం వెళుతున్నాననే ప్రచారంలో వాస్తవంలేదన్నారు. పిఠాపురంలో ప్రచారానికి తాను రావాలని కల్యాణ్ కోరుకోడన్నారు. తన సోదరుడు రాజకీయంగా ఎదగాలని వారి కుటుంబం మనస్ఫూర్తిగా కోరుకుంటుందన్నారు. కుటుంబ సభ్యుడిగా పవన్ కల్యాణ్‌కి మద్ధతుగా తాను వీడియో విడుదల చేశానని.. అతను గెలిచి ప్రజలకు మంచి చేయాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. స్వర్గీయ ఎన్‌టి రామారావు భారతరత్నకి అర్హులని.. కూటమి ప్రభుత్వంవస్తే ఎన్‌టిఆర్‌కి భారత రత్నపై ఆలోచన చేయాలన్నారు చిరంజీవి.

## సిఎం రేవంత్‌రెడ్డికి ఇసి నోటీసులు

### కెసిఆర్‌పై వ్యక్తిగత దూషణల ఆరోపణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మే10:** సిఎం రేవంత్‌రెడ్డికి ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేసింది. మాజీ సిఎం కెసిఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బిఆర్ఎస్ నేతలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును పరిశీలించిన ఇసి... ఎన్నికల కోడ్ ఉల్లంఘించినందుకు సిఎం రేవంత్‌కి నోటీసులు జారీ చేసింది. 48 గంటల్లోగా వివరణ ఇవ్వాలని పేర్కొంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా బహిరంగ సభల్లో మోడల్ కోడ్‌ను ఉల్లంఘిస్తూ కెసిఆర్‌ను వ్యక్తిగతంగా దూషించేలా సిఎం రేవంత్‌రెడ్డి అసభ్య పదజాలంతో మాట్లాడారని బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్‌రెడ్డి చేసిన ఫిర్యాదుపై ఇసి చర్యలు తీసుకుంది.

దీనిపై 48 గంటల్లో సమాధానం ఇవ్వాలని కాంగ్రెస్‌కు ఆదేశాలు జారీ చేసింది. నిర్ణీత గడువు లోగా ఎలాంటి వివరణ రాని పక్షంలో... తదుపరి సూచన లేకుండా చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

## బిజెపి అజెండాలో పేదలున్నారా?

>>కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అలవికాని హామీలిచ్చి గ్యారంటీలను అమలు చేయడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని రైతులను, మహిళలను, పేదలకు అన్యాయం చేసిందని విమర్శించారు. చేనేత కార్మికులు సచ్చిపోతుంటే బాదపడుతూ ఏఢ్చి పార్టీ తరపున 50 లక్షలు తెచ్చి ట్రస్ట్ ఏర్పాటు చేసి కాపాడుకున్నామని తెలంగాణ రాష్ట్రం వచ్చినంక కెటిఆర్ ఆద్వర్యంలో అనేక పథకాలు పెట్టి ప్రభుత్వ ఆర్డర్‌లు ఇచ్చి కార్మికులను కడుపులో పెట్టుకున్నామని తెలిపారు. బతుకమ్మ చీరలు, రంజాన్, క్రిస్మస్, స్కూల్ యూనిఫాంస్ ప్రభుత్వ ఆర్డర్‌లు ఇచ్చి ఒక్కో కార్మికునికి 15 వేల నంచి 20వేలవరకు వేతనం వచ్చేలా చేశమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రభుత్వ ఆర్డర్‌లు అన్ని బంద్‌చేసి కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. కార్మికులకు పని కోసం తాము ప్రభుత్వ ఆర్డర్‌లు ఇవ్వగా కాంగ్రెస్ ఆర్డర్‌లు ఇవ్వడం లేదన్నారు. కార్మికులకు పెండింగ్ బకాయిలు 370 కోట్లు ఇవ్వకుండ, ఆర్డర్‌లు ఇవ్వకపోవడంతో పాటు అవమానించేలా మాట్లాడడంతో తాను సిరిసిల్లలో ఆగ్రహంతో మాట్లాడితే తనపై 48 గంటల పాటు నిషేదం విదించి ప్రచారంలో పాల్గొనకుండ చేశారని విమర్శించారు. నిన్ననే వేములవాడకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వచ్చారని గుడికి ఒక్క రూపాయికూడ ఇస్తానని చెప్పలేదని ఆరోపించారు. తాము అధికారంలో ఉన్నపుడు గుడి అభివృద్ధి కోసం 35 ఎకరాలు కేటాయించి అభివృద్ధి చేశామన్నారు. దేశంలోనే చేనేతపై జిఎస్టీ వేసిన మొట్ట మొదటి ప్రధాని నరేంద్ర మోడని వారికి కార్మికులంటే లెక్కలేదని మండిపడ్డారు.

అధికారంలోకి రావడా నికి కాంగ్రెస్ పార్టీ అలవికానీ హామీలిచ్చిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తరువాత గ్యారంటీలను అమలు చేయడంలేదని రైతుబంధు, నీళ్లు, కరంట్ రాలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ మహిళలను, పేదవారిని అందరినీ మోసం చేసిందని, మహిళలకు ఇస్తానన్న 2500 రూపాయలు ఇవ్వలేదని, రైతు రుణమాఫీ చేయలేదని ఆరోపించారు. సిఎం రేవంత్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లాను రద్దు చేస్తాడటా...? జిల్లా ఉండాలంటే వినోద్‌ను గెలిపించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:10/05/24

DAY - SINGAM SERIES Dr No:238
1st Prize Rs.100000/- 661149
2nd Prize Rs.7000/- 92688
3rd Prize Rs.3500/-
07045 24450 25917 30839 54594
57357 63433 73420 80947 96508
4th Prize Rs.200/-
0304 0362 2333 3651 3705 6121 7866
8209 9030 9746
5th Prize Rs.100/-
0680 4015 4571 6462 6645 6819 7529
7748 8254 9067
6th Prize Rs.50/-
0290 1407 2666 3986 5568 7153 8900
0352 1545 2717 4105 5570 7169 9065
0509 1550 2757 4132 5670 7417 9090
0632 1568 2963 4191 5688 7551 9321
0665 1698 2968 4334 6185 7655 9589
0702 1740 3139 4345 6361 7998 9597
0710 1928 3140 4403 6464 8058 9607
0758 1971 3156 4713 6501 8151 9709
0809 1980 3219 4760 6598 8277 9852
0847 1994 3232 4901 6802 8374 9950
0920 2013 3364 4999 6861 8403
1066 2145 3527 5283 6865 8580
1080 2263 3537 5312 6964 8711
1181 2509 3781 5319 7037 8788
1189 2527 3853 5392 7109 8807

DAY - KUIL SERIES Dr No:238
1st Prize Rs.100000/- 189898
2nd Prize Rs.7000/- 05499
3rd Prize Rs.3500/-
15184 26641 27217 36477 43378
43985 53524 64119 69178 79691
4th Prize Rs.200/-
1011 1793 2290 3010 3667 3861 4659
6507 8082 9235
5th Prize Rs.100/-
0807 2511 2685 3532 4626 4824 6162
6576 7053 7158
6th Prize Rs.50/-
0214 1989 3556 5218 6547 7334 8712
0229 2180 3643 5326 6594 7335 8758
0265 2215 3646 5460 6611 7361 9393
0506 2218 3717 5480 6702 7385 9465
0590 2241 3730 5491 6757 7430 9489
0611 2317 4074 5571 6919 7696 9517
0711 2431 4467 5603 6964 7903 9678
0733 2945 4655 5774 7025 7956 9840
0937 2968 4706 5780 7039 8071 9932
1060 2997 4827 6003 7088 8216 9975
1106 3144 4896 6065 7122 8222
1388 3222 4955 6091 7139 8304
1494 3229 5031 6150 7159 8401
1729 3245 5126 6214 7273 8543
1740 3317 5148 6526 7323 8698

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:10/05/24

DAY - ROSA SERIES Dr No:238
1st Prize Rs.100000/- 394867
2nd Prize Rs.7000/- 57979
3rd Prize Rs.3500/-
15502 29650 35500 42200 47714
61429 71318 75563 76014 76427
4th Prize Rs.200/-
1391 2046 2090 2976 3293 4356 5916
5977 6045 8800
5th Prize Rs.100/-
0291 0676 0880 1973 4253 4304 4541
5408 7308 8601
6th Prize Rs.50/-
0199 1420 2937 4037 5252 6374 8725
0209 1523 3078 4226 5292 6538 8806
0240 1623 3152 4236 5317 6578 8908
0372 1705 3273 4337 5486 7087 8931
0432 1714 3309 4340 5489 7277 8992
0594 1859 3352 4360 5845 7445 9128
0643 2139 3368 4389 5854 7611 9328
0770 2211 3528 4430 5855 7674 9388
0842 2323 3609 4467 5948 7681 9800
0870 2461 3640 4547 5962 8022 9821
1098 2473 3668 4572 6062 8080
1120 2699 3761 4674 6082 8124
1216 2841 3835 4807 6274 8556
1228 2861 3901 4850 6311 8636
1405 2890 3937 5251 6323 8712

DAY - DEAR SERIES Dr No:238
1st Prize Rs.100000/- 836724
2nd Prize Rs.7000/- 00638
3rd Prize Rs.3500/-
38525 41135 45962 48736 51173
54686 69821 79081 93012 94883
4th Prize Rs.200/-
0822 1209 1417 2364 2388 3783 4516
5966 6154 7716
5th Prize Rs.100/-
2252 2780 3721 4406 5394 5884 6572
8349 9046 9374
6th Prize Rs.50/-
0002 1802 3398 4666 6182 7825 9068
0174 1939 3496 4748 6277 7866 9082
0262 2102 3528 4755 6312 8047 9128
0353 2190 3555 5001 6314 8126 9328
0540 2360 3615 5112 6397 8129 9393
0824 2414 3629 5195 7034 8189 9438
0875 2753 3723 5491 7072 8204 9537
1133 2802 3896 5503 7157 8355 9615
1213 2830 3933 5592 7307 8425 9823
1215 2860 4000 5829 7347 8440 9968
1243 3036 4022 5890 7643 8565
1574 3115 4055 6045 7654 8865
1680 3139 4073 6115 7742 8890
1794 3175 4203 6129 7750 8901
1800 3297 4230 6131 7761 9011

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:10/05/24

DAY - THANGAM SERIES Dr No:238
1st Prize Rs.100000/- 458936
2nd Prize Rs.7000/- 69768
3rd Prize Rs.3500/-
01922 06806 06950 21865 30605
75252 77633 78218 85017 86880
4th Prize Rs.200/-
0971 3049 3353 4728 5573 5653 7898
8152 8183 8307
5th Prize Rs.100/-
0437 1364 3232 3277 4169 4950 6499
8408 8448 8846
6th Prize Rs.50/-
0022 1483 2677 4600 5751 7389 9220
0035 1532 3098 4668 5830 7494 9277
0197 1702 3289 4725 5911 7741 9400
0432 1765 3366 4741 6122 7930 9447
0494 1818 3486 4888 6204 8237 9611
0539 1846 3831 4937 6338 8360 9650
0560 1852 3932 5051 6547 8365 9789
0621 1928 3955 5086 6558 8454 9865
0750 1949 4077 5140 6789 8482 9899
0768 2071 4218 5288 6901 8617 9916
0823 2229 4317 5362 6931 8730
1024 2236 4320 5489 7078 8737
1107 2343 4347 5528 7086 8900
1120 2403 4453 5570 7159 9080
1373 2437 4525 5654 7282 9082

DAY - VAIRAM SERIES Dr No:97
1st Prize Rs.50000/- 719383
2nd Prize Rs.7000/- 78583
3rd Prize Rs.3500/-
15532 20554 23410 30413 54980
59598 62459 67946 68027 81619
4th Prize Rs.200/-
1217 2925 3023 3452 4476 5111 5323
6546 6602 7546
5th Prize Rs.100/-
0622 1882 2453 4942 5383 6661 6705
8238 8623 9799
6th Prize Rs.50/-
0052 1129 2605 4718 6999 8494 9418
0293 1145 2887 4739 7030 8536 9579
0357 1293 3011 4814 7213 8595 9611
0430 1322 3287 4821 7215 8657 9705
0484 1419 3511 5001 7229 8727 9708
0551 1476 3577 5160 7238 8800 9803
0583 1496 3636 5374 7415 8808 9810
0666 1759 3650 5636 7572 8914 9837
0717 1899 3781 5855 7817 8929 9952
0756 1960 3826 6008 7825 8976 9987
0766 2093 3924 6061 7904 8984
0878 2098 4283 6173 7985 9012
0989 2117 4371 6257 8088 9164
1080 2236 4552 6391 8401 9279
1101 2479 4572 6910 8471 9296

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:10/05/24

DAY - NALLANERAM SERIES Dr No:238
1st Prize Rs.50000/- 986955
2nd Prize Rs.7000/- 99294
3rd Prize Rs.3500/-
03987 13704 30569 32400 33673
38630 49147 53344 65801 98449
4th Prize Rs.200/-
0361 0527 1816 1948 3287 4074 4327
6439 7269 8437
5th Prize Rs.100/-
1672 2295 2467 3860 3980 6846 8660
8681 9005 9353
6th Prize Rs.50/-
0014 1400 3508 5028 6387 8046 9010
0190 1496 3512 5074 6391 8186 9098
0232 1627 3513 5141 6486 8192 9182
0318 1735 3802 5239 6629 8263 9426
0339 1775 3971 5479 6881 8311 9501
0509 1836 4104 5502 6904 8342 9639
0513 2066 4138 5719 7242 8370 9747
0624 2110 4143 5737 7350 8411 9758
0729 2521 4298 5794 7391 8459 9767
0820 2591 4493 5802 7511 8683 9876
0854 2696 4556 6164 7623 8690
0913 2774 4576 6166 7660 8774
0941 2841 4705 6300 7719 8890
1143 2856 4855 6316 7782 8891
1353 3425 5015 6345 7850 8938

DAY - MANI SERIES Dr No:97
1st Prize Rs.50000/- 281612
2nd Prize Rs.7000/- 56029
3rd Prize Rs.3500/-
25060 38093 50389 55234 58039
69476 73494 76429 85379 91563
4th Prize Rs.200/-
1837 1884 2034 3089 5467 6461 6875
6892 9647 9860
5th Prize Rs.100/-
1833 2224 3788 3872 5193 5484 6185
6400 7184 9876
6th Prize Rs.50/-
0138 1806 3285 5083 6282 7863 9099
0353 1844 3525 5187 6332 7906 9117
0442 2050 3554 5215 6337 7925 9137
0553 2051 3619 5259 6498 7945 9232
0719 2058 3646 5303 6674 8156 9432
0808 2192 3704 5393 6855 8195 9645
0874 2229 3940 5451 6905 8286 9872
1011 2261 4160 5613 6917 8396 9898
1079 2476 4185 5819 6936 8432 9974
1105 2691 4264 5936 7120 8532 9990
1186 2715 4283 5953 7165 8595
1209 3085 4593 6004 7173 8883
1391 3144 4647 6141 7176 8980
1416 3214 4781 6255 7274 9027
1445 3267 4876 6280 7580 9060

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:10/05/24

DAY - KUMARAN SERIES Dr No:238
1st Prize Rs.50000/- 147743
2nd Prize Rs.7000/- 42690
3rd Prize Rs.3500/-
01614 05082 11742 16673 29756
33579 42115 67449 74469 76167
4th Prize Rs.200/-
0131 0489 2191 4022 4097 4997 7306
7752 8326 8766
5th Prize Rs.100/-
0674 0706 1396 3416 3461 3909 4540
8319 8636 9425
6th Prize Rs.50/-
0086 1890 3143 4544 6094 7369 9083
0669 1967 3324 4741 6201 7422 9286
0734 2051 3573 4841 6204 7971 9318
0745 2097 3637 5062 6218 8131 9595
1019 2216 3793 5182 6236 8157 9648
1046 2257 3829 5241 6302 8233 9676
1077 2359 3902 5482 6327 8431 9704
1097 2457 3992 5493 6354 8509 9716
1128 2528 4038 5525 6392 8571 9748
1391 2622 4091 5551 6612 8592 9853
1402 2645 4288 5619 6705 8779
1523 2811 4396 5806 6878 8827
1691 3060 4403 5937 6964 8845
1718 3067 4419 5995 7123 8867
1768 3125 4468 6037 7171 8993

DAY - VISHNU SERIES Dr No:238
1st Prize Rs.50000/- 835956
2nd Prize Rs.7000/- 94753
3rd Prize Rs.3500/-
36472 42671 47257 47665 57605
58360 66335 71485 79144 92108
4th Prize Rs.200/-
1446 2115 3297 5373 6380 6730 6994
7655 8250 8970
5th Prize Rs.100/-
1307 1719 1842 2700 3122 3968 6927
8284 9436 9852
6th Prize Rs.50/-
0169 1457 3320 4896 6280 7231 8627
0200 1486 3344 4914 6286 7313 8865
0215 1553 3496 5006 6322 7505 9069
0367 1565 3574 5083 6346 7621 9070
0404 1652 3703 5091 6487 7811 9273
0490 1738 3800 5125 6569 7850 9319
0496 1765 4131 5267 6581 8029 9677
0500 1829 4141 5326 6696 8032 9815
0539 2401 4371 5331 6769 8089 9878
0545 2580 4408 5333 6790 8240 9987
0631 2808 4420 5416 6793 8373
0635 2958 4465 5715 6847 8419
1108 3037 4862 5759 6948 8430
1220 3043 4865 6079 7110 8546
1380 3087 4871 6226 7188 8586

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:10/05/24

SWARNALAXMI SERIES Dr No:238
1st Prize Rs.50000/- 379518
2nd Prize Rs.7000/- 65834
3rd Prize Rs.3500/-
14563 26648 34305 41364 56565
74909 83236 84659 95231 99756
4th Prize Rs.200/-
0104 1725 1828 2061 2354 3469 4830
5592 8344 8415
5th Prize Rs.100/-
0598 2808 3671 4332 4758 5739 6849
6919 6968 7588
6th Prize Rs.50/-
0139 1646 3376 4784 5976 7228 9036
0172 1718 3445 4932 5994 7252 9167
0183 2169 3485 4934 6032 7338 9420
0237 2324 3598 5022 6086 7855 9458
0303 2333 3601 5032 6244 7986 9544
0479 2611 3686 5285 6281 8162 9603
0662 2700 4052 5334 6344 8214 9704
0669 2919 4122 5335 6353 8233 9840
0744 2951 4180 5409 6399 8240 9916
0757 3002 4185 5464 6462 8277 9966
0865 3009 4291 5528 6524 8409
1038 3201 4389 5683 6726 8477
1080 3237 4502 5890 6887 8780
1290 3283 4625 5931 7046 8842
1517 3372 4658 5963 7080 8864

DAY - LION SERIES Dr No:97
1st Prize Rs.50000/- 256991
2nd Prize Rs.7000/- 14738
3rd Prize Rs.3500/-
15324 25601 33991 37486 45662
55457 68560 75214 83564 95637
4th Prize Rs.200/-
0999 2640 4633 5385 5825 5857 7106
7843 8148 9911
5th Prize Rs.100/-
1638 3130 3821 3973 4642 5188 5418
5592 6092 8798
6th Prize Rs.50/-
0117 1838 3823 5564 7094 8109 8925
0167 2120 3899 5655 7184 8134 8965
0191 2144 3961 5871 7198 8208 9153
0404 2230 4091 5931 7291 8279 9240
0464 2369 4166 5939 7301 8403 9421
0586 2511 4187 5976 7352 8575 9503
0671 2616 4205 6176 7365 8603 9772
0839 2673 4224 6249 7389 8604 9889
0896 2748 4261 6344 7443 8637 9921
1142 2762 4323 6491 7551 8661 9997
1320 2806 4394 6520 7768 8721
1361 2912 4680 6647 7881 8774
1594 3017 4689 6793 7885 8861
1678 3131 4887 6894 7972 8898
1730 3203 5095 7019 8047 8924

## వారం - వర్జ్యం

తేది : 11-05-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
చవితి రా.2.04, మృగశిర ఉ.10.14,
వర్జ్యం సా.6.42-8.19
దు.సా.ఉ.5.45-7.25
శుభసమయం ఉ.10.35-12.18,
సా.6.38-8.51
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** విందు,వినోదాలలో పాల్గొంటారు. వాహన సౌఖ్యం పొందుతారు.

**వృషభం :** మిత్రుల నుండి ధనలాభం పొందుతారు. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**మిథునం:** బంధుమిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. స్వల్పధనలాభం పొందుతారు.

**కర్కాటకం :** కోపతాపాలకు దూరంగా వుండడం మంచిది. నూతన విద్యలపై ఆసక్తి కలిగివుంటారు.

**సింహం :** విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. దైవ దర్శనం చేసుకుంటారు.

**కన్య :** కుటుంబంలో శుభకార్యాలు జరుగుతాయ ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుంటుంది.

**తుల :** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. నూతన మిత్రులతో పరిచయాలు ఏర్పడతాయి.

**వృశ్చికం:** కుటుంబంలో శుభకార్యాలు జరుగుతాయి. వస్తులాభాలు పొందుతారు. దైవ చింతన కలిగివుంటారు.

**ధనుస్సు:** అనుకోని అతిథుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**మకరం :**కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వాహనయోగం పొందుతారు.

**కుంభం :** ఆరోగ్యం వాహనాల విషయాలలో మెలకువ అవసరం. స్థిరాస్థి కొనుగోలు యత్నాలు సాగిస్తారు.

**మీనం :** కళత్ర ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు అవసరం. మనో బలంతో కార్యజయం సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మేడిగడ్డ కుంగుబాటుపై ఉత్తరాఖండ్ ఆరా

## నిర్మాణ దశలో కూలిందా? డిఫెక్ట్ లయబులిటీ పీరియడ్‌లోనా?

## ఎల్ అండ్ టి పనితీరుకు 'తృప్తి' చెందినట్లు తెలంగాణ జారీచేసిన ధ్రువీకరణ పత్రం సరైనదేనా?

## ఉత్తరాఖండ్ ప్రభుత్వం నుంచి నీటిపారుదల శాఖకు అందిన లేఖ

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** మేడిగడ్డ కుంగుబాటుపై ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఆరా తీసింది. ఉత్తరాఖండ్ గౌలా నదిపై జమ్రాని డ్యామ్ నిర్మించడానికి ఆ రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం 26న టెండర్లను పిలువగా మేడిగడ్డ ఆనకట్ట నిర్మాణం చేసిన ఎల్ అండ్ టి సంస్థ కూడా కాంట్రాక్టు పొందేందుకు తన ప్రతిపాదనను కూడా దాఖలు చేసింది. ఎల్అండ్‌టి నిర్మాణ ప్రక్రియలో ఇంతవరకు ఎలాంటి వైఫల్యాలు లేవని గతంలో చేసిన పనులకు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు తృప్తిచెంది జారీచేసిన ధ్రువీకరణలు కూడా జతపరుచగా అందులో మేడిగడ్డకు సంబంధించిన ధృవపత్రం ఉండటంతో నిజంగానే తెలంగాణ ప్రభుత్వం ఎల్ అండ్ టికి అలాంటి ధృవీకరణ జారీచేసిందా అయితే ఇటీవల పత్రికలలో మేడిగడ్డ కుంగుబాటు వైఫల్యం వంటి వార్తలు వస్తుండటంతో దానికి ఎల్ అండ్ టికి ఏమీ సంబంధంలేదా అనే విషయం తెలుపాలని నీటి పారుదలశాఖను ఉత్తరాఖండ్ కోరింది. ఉత్తరఖండ్ రాసిన లేఖ 8వ తేదిన తెలంగాణ ఇఎన్‌సికి చేరగా దానిని సంబంధిత కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్‌స్కీమ్ ఎస్ఇకి వివరణతో కూడిన సమాచారం ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశించింది. మే13 తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో సిబ్బంది అదేపనిలో ఉండటంతో మే మూడవవారం చివరలో సమాధానం ఉత్తరఖండ్ ప్రభుత్వంకు ఎస్ఇ ఇచ్చే అవకాశం ఉంది. మేడిగడ్డ వైఫల్యంకు నిర్మాణసంస్థ ఎల్ అండ్‌టి నా లేక ఇతర సంస్థనా నీటిపారుదలశాఖ ఇంజనీర్లా అనే అంశం స్పష్టం చేయాలని ఉత్తరఖండ్ ప్రభుత్వం ప్రాజెక్టు అభివృద్ధి సంస్థ కోరింది. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ధృవీకరణ పత్రం సరైనదా కూడా తెలుపాలని ఆ సంస్థ లేఖలో పేర్కొంది. డిఫెక్ట్‌లాయబులిటి పీరియడ్‌లో ఈ కుంగుబాటు జరిగిందా అని ఆ సంస్థ అడిగింది. విపత్తు కారణంగా కుంగుబాటు జరిగింఅ లేక నాణ్యత లేకపోవడం వల్లనా అని కూడా ఆరా తీసింది. మేడిగడ్డ బ్యారేజి పని పూర్తయినట్లు పొరపాటున ధృవీకరించామని ఇఇ ఇటీవలే తెలంగాణ ప్రభుత్వంను అభ్యర్థించినారు. బ్యారేజి మరమ్మతు బాధ్యత నిర్మాణ సంస్థ దే అని కూడా పేర్కొన్నారు. ఇప్పుడు కూడా అదే సమాధానం ఇచ్చే అవకాశం ఉంది.

# తెరచుకున్న కేదార్‌నాథ్ ఆలయ తలుపులు

## ప్రధాని మోడీ పేరిట మొదటిపూజ నిర్వహించిన సిఎం ధామి



**డెహ్రాడూన్, మే 10:** దేశంలోని పవిత్రపుణ్యక్షేత్రాల్లో ఒకటిగా అలరారుతున్న కేదార్‌నాథ్ ఆలయం తలుపులు తెరుచుకున్నాయి. ఆరునెలల విరామం తర్వాత శుక్రవారం ఆలయం తెరిచి పూజలునిర్వహించారు. మొదటి పూజ ప్రధాని నరేంద్ర మోడీపేరు మీద నిర్వహించినట్లు ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామి అన్నారు. ముఖ్యమంత్రి సమక్షంలోనే ఆలయతలుపులు తెరిచి భక్తులందరికీ స్వాగతం పలికారు. చార్‌ధామ్ తీర్థయాత్రకు బయలుదేరేవారందరికీ సురక్షితమైన సంతృప్తికరమైన ప్రయాణంకోసం ప్రార్థనలుచేసారు. దేశం నలుమూలల నుంచి మాత్రమే కాకుండా ఇతరదేశాల నుంచి కూడా భక్తులుయాత్రీకులు ఈ తీర్థయాత్రకోసం వేచి ఉంటారు. ఈ కారణంగానే చాలామంది భక్తులు పెద్ద ఎత్తున దర్శనంకోసం వచ్చారు. వారందరికీ సీఎం పుష్కరసింగ్ శుభాకాంక్షలు తెలిపారు. నరేంద్రమోడీప్రధాని అయినప్పటినుంచి బాబా కేదార్ ఆలయ పునరాభివృద్ధికి సంబంధించిన పనులు మూడుదశల్లో జరుగుతున్నాయి. ప్రాజెక్టును సత్వరమే పూరినతచేయడానికి తాము కృషిచేస్తున్నట్లు ధామి అన్నారు. చలికాలంలో ఆరునెలల విరామం తర్వాత దైవ దర్శనానికి ఆలయతలుపులు తెరిచారు. అయితే బద్రీనాథ్ ఆలయ తలుపులు ఈనెల 12వ తేదీ తెరుస్తారు.

# పార్లమెంట్ వ్యవస్థను ధ్వంసం చేసిన ప్రధాని

## ప్రతిపక్ష నేతలపై దాడులు చేయించారు

## 700 మంది రైతులను పొట్టన పెట్టుకున్న బిజెపి ప్రభుత్వం

## తెలంగాణలో ఒక్క ఇల్లు నిర్మించలేదు: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



మీట్ ది ప్రెస్‌లో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 10, ప్రభాతవార్త:** దేశంలో పార్లమెంట్ వ్యవస్థను ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం ధ్వసం చేసిందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ధ్వజమెత్తారు. దేశ, రాష్ట్ర ప్రజలు, కుటుంబసభ్యులకు భవిష్యత్తు లేకుండా చేశారని ఆరోపించారు. నా రాజకీయ అనుభవంలో ఇంతటి ఘోరాలను ఎన్నడు చూడలేదని, బిజెపి ప్రతి పక్ష పార్టీలను కించపరిచిందని, వారిని తొక్కెసి బిల్లులను అమోదింపజేసుకుందని, ఈ ఫాసిస్టు, నియంతృత్వాన్ని దేశ ప్రజలకు తెలియజేయాలన్నారు. టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీట్ ది ప్రెస్‌లో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర భారతదేశంలో 186 మంది పార్లమెంట్ సభ్యులను గెంటెసిన చరిత్ర బిజెపిదని, అసలు పార్లమెంట్‌లో చర్చించకుండానే గెంటివేశారని, 17వ లోక్‌సభలో అతి తక్కువ దినాలు పార్లమెంట్ కొనసాగిందన్నారు. ప్రతిపక్ష నాయకులపై కే ంద్ర ప్రభుత్వం ఇది, సిబిఐ, ఐటి దాడులు కొనసాగించి బెయిల్ దొరకకుండా చేసిందని ముఖ్యమంత్రులను సైతం జైల్లో పెట్టించిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని ఆయన అగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి, మోడీ తిరిగి వస్తే పార్లమెంటరీ ప్రజాసామ్యం ప్రశ్నార్థకంగా మారుతుందని, అసలు బిజెపికి పాలించడం రాదని, సామాన్య ప్రజల జీవితాలను దెబ్బతీశారని, ఢిల్లీ శివారులో 700 మంది రైతులను పొట్టన పెట్టుకున్నారని, తెలంగాణ రాష్ట్రంలో ఇళ్లు నిర్మించలేదని ఆరోపించారు. పదేళ్ల బిజెపి రాష్ట్రానికి చేసింది ఏమిలేదని హైదరాబాద్-విజయవాడ బుల్లెట్‌ట్రైన్ అడిగినా కేటా యించ లేదన్నారు. మాజీ సిఎం కెసిఆర్ నీటి పారుదల ప్రాజెక్టులను సర్వ నాశనం చేశారని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిశితంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకం కొనసాగుతున్నదని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పెంచు తుందని స్పష్టం చేశారు. కెసిఆర్ ప్రభుత్వం పోయిన తరువాత తెలంగాణ ప్రజలు స్వేచ్ఛా వాయివులను పీల్చుకుంటున్నారని, సిఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, కేబినేట్ మంత్రులు సమైక్యంగా బృందంలా పనిచేస్తున్నారని, ఎన్నికల తరువాత రేషన్ కార్డులు పంపిణి చేస్తామన్నారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాదన్నారు. కార్యక్రమంలో టియుడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ ఆలీ, నాయకులు సత్య నారాయణ, ఆంజనేయులు, శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కవిత బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టులో విచారణ వాయిదా

**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయి తీహాడ్ జైల్లో వున్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టులో విచారణ వాయిదా పడింది. కవిత బెయిల్ పిటిషన్ ఇంతకు ముందు సిబిఐ ప్రత్యేక కోర్టులో డిస్మిస్ అవడం తెలిసిందే. ఈ పిటిషన్‌ను ఇడితోపాటు సిబిఐ కూడా వ్యతిరేకించడంతో సిబిఐ ప్రత్యేక కోర్టు కొట్టివేయడం విదితమే. దీనిని కవిత సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా ఈ పిటిషన్ శుక్రవారం ఉదయం విచారణకు వచ్చింది. కాగా కవిత బెయిల్ పిటిషన్‌పై వాదనలు వినిపించడానికి, కౌంటర్ దాఖలు చేయడానికి తమకు కొంత సమయం కావాలని ఈడీ అధికారులు కోర్టును కోరా రు. ఈ సందర్భంగా న్యాయమూర్తి స్వరణ కాంత శర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. కవితకు మధ్యంతర బెయిల్ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని, దీనిపై విచారణ తరువాత నిర్ణయాన్ని ప్రకటిస్తామని పేర్కొన్నారు. రెండు వారాలలోగా ఈడీ అధికారులు తమ వాదనలు వినిపించాలని, కౌంటర్ దాఖలు చేయాలని న్యాయమూర్తి చెప్పడంతో పాటు దీనిపై తదుపరి విచారణను ఈ నెల 24వ తేదీకి వాయిదా వేశారు.

# రాష్ట్రంలో 13న వేతనంతో కూడిన సెలవు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 10:** తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలు, సికిందరాబాద్ కంటోన్మెంట్ ఉపఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం సెలవుల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఈ నెల 13న వేతనంతో కూడిన సెలవు(పెయిడ్ హాలిడే) ఇస్తున్నట్లు ప్రకటించింది. సికిందరాబాద్ కంటోన్మెంట్ ఉపఎన్నిక పోలింగ్ 13న జరగనుంది. ఇదేరోజు తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలు కూడా జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసింది. దేశవ్యాప్తంగా మొత్తం ఏడు దశల్లో లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నట్లు ఓట్ల లెక్కింపు జూన్ 4న జరగనుంది.


భారత ప్రభుత్వం
పృథ్వీ విజ్ఞాన మంత్రిత్వ శాఖ
**సముద్ర జల సజీవ చర వనరులు మరియు పర్యావరణ కేంద్రం**
అటల్ భవన్, LNG రోడ్, పుత్తె వైప్ సౌత్, ఒచంతురుత్ P.O
కోచి-682 508

F.No.AE-20/8/2022-Admn Section-CMLRE-Part(1) (e-268) తేది: 08.04.2024

**టెండర్ కోరుతూ ప్రకటన**

సముద్ర జల సజీవ చర వనరులు మరియు పర్యావరణ కేంద్రం (CMLRE) ఈ క్రింద పేర్కొనబడిన కెమికల్స్, గ్లాస్ సామాన్లు, ప్లాస్టిక్ వస్తువులు మరియు ప్రయోగశాలల సామగ్రి 2024-25లో ఒక సంవత్సర కాలానికి సరఫరా నిమిత్తం పేరొందిన సంస్థల నుండి సీల్డు కొటేషన్‌లు, రేట్ కాంట్రాక్ట్ క్రింద కోరుతోంది. టెండర్ డాక్యుమెంట్‌లను www.cmlre.gov.in నుండి ఆన్‌లైన్ / ఆఫ్‌లైన్ దాఖలు కొరకు డౌన్‌లోడెడ్ చేసుకొనవచ్చును.

సం/- అండర్ సెక్రటరీ CMLRE
CBC 12110/11/0002/2425



భారత ప్రభుత్వం
**పెట్రోలియం మరియు సహజవాయువు మంత్రిత్వ శాఖ (MoPNG)**
శాస్త్రి భవన్, న్యూ ఢిల్లీ

'టెక్నికల్ మెంబర్ (PNG) అప్పెల్లేట్ ట్రిబ్యునల్ ఫర్ ఎలక్ట్రిసిటీ యొక్క ఉద్యోగ భర్తీ నిమిత్తం నిర్దేశిత నమూనాలో దరఖాస్తులు కోరబడుతున్నవి
1. పై ఉద్యోగానికి దరఖాస్తు ఫారం మరియు అర్హత, సర్వీస్ యొక్క నియమ నిబంధనలు గురించిన సవివర సమాచారం, మంత్రిత్వ శాఖ యొక్క క్రింద పేర్కొనబడిన వెబ్‌సైట్‌పై అందుబాటులో ఉంది. https://mopng.gov.in/
2. సక్రమంగా నింపబడిన దరఖాస్తుఫారం, అవసరమైన డాక్యుమెంట్‌లతో సహా జాతీయ స్థాయి దినపత్రికలో ప్రకటన యొక్క తేదీ నుండి 30 రోజుల లోపుగా జాయింట్ సెక్రటరీ (GP డివిజన్) MoPNG, శాస్త్రి భవన్, న్యూ ఢిల్లీ 110001 కార్యాలయమునకు తప్పక చేరవలెను
CBC 33101/11/0002/2425


# షాద్‌నగర్‌లో బిజెపి ఎంపి నవనీత్‌కౌర్‌పై కేసు

## ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు



షాద్‌నగర్ రోడ్‌షోలో ప్రసంగిస్తున్న ఎంపి,నవనీత్‌కౌర్

**షాద్‌నగర్, మే 10, ప్రభాతవార్త:** బీజేపీ పార్టీ స్టార్ క్యాంపెయినర్ మహారాష్ట్ర లోని అమరావతి ఎంపీ, సినినటి అయిన నవనీత్ కౌర్‌పై రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైనట్లు స్థానిక పోలీసులు తెలిపారు. ఎలక్షన్ కమీషన్ ఫ్లయింగ్ స్క్వాడ్ కృష్ణమోహన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు శుక్రవారం వారు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... షాద్‌నగర్ పట్టణంలో బీజేపీ పార్టీ ఎంపీ అభ్యర్థి అరుణమ్మ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇటీవల షాద్‌నగర్ ముఖ్య కూడలిలో నిర్వహించిన రోడ్ షోకు ముఖ్యఅతిథిగా హాజరైన మహారాష్ట్ర రాష్ట్ర అమరావతి ఎంపీ, సినీనటీ నవనీత్‌కౌర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటువేస్తే పాకిస్థాన్‌కు వేసినట్లే అని చేసిన వ్యాఖ్యాలను, ప్రసంగంపై పలు ఆక్షేపణలు ఉన్నాయని విధులు నిర్వహిస్తున్న ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ క్రిష్ణమోహన్ టీం గుర్తించి ఉన్నతాధికారులకు తెలియజేయసి వారి ఆదేశాల ప్రకారం ఎన్నికల నిబంధనల ప్రకారం స్థానిక షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. దీంతో పలుసెక్షన్ల కింద రోడ్‌షోకు అనుమతులు తీసుకున్న బీజేపీ నాయకులతో పాటు వివాద వ్యాఖ్యలు చేసిన ఎంపి నవనీత్ కౌర్‌లతో కలిపి మొత్తం 6 మందిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# స్కూలు స్విమ్మింగ్ పూల్‌లో బాలుడు మృతి

## మొయినాబాద్ పిఎస్ పరిధిలో దుర్ఘటన

**మొయినాబాద్, మే 10, ప్రభాతవార్త:** సుజాత స్కూల్‌లో స్విమ్మింగ్ పూల్‌లోపడి బాలుడి మృతి చెందిన దుర్ఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్‌లో పరిధిలో శుక్ర వారం జరిగింది. మండలంలోని సురంగల్ గ్రామానికి చెందిన గాండ్ల విక్రమ్ కుమారుడు శివశౌర్యన్(6) సుజాత స్కూల్‌లో మొదటి తరగతి చదువు తున్నాడు. వేసవిసెలవులు రావడంతో అడ్మిషన్ల పేర్లతో లక్షల్లో వసూలుచేసే సుజాత పబ్లిక్ స్కూల్.. అది చాలదన్నట్లు సమ్మర్‌క్యాంప్ పేర్లతో నెలకు రూ. 8000 క్రికెట్, బ్యాడ్మింటన్, స్విమ్మింగ్ వంటి కోచింగ్‌లు ఇస్తామని విద్యార్థుల తల్లిదండ్రులకు సమావేశం ఏర్పాటు చేశారు. దాంతో వారు తమతమ పిల్లలను వారికి నచ్చిన ఆటలో కోచింగ్ ఇప్పించడానికి పంపించారు. కోచింగ్‌లు ఏప్రిల్ 25న ప్రారంభించారు. ఈ సమ్మర్ క్యాంపులకు ప్రభుత్వ అధికారుల నుంచి అనుమతులు తీసుకున్నట్లు ఎలాంటి దాఖలాలు లేవు. శివశౌర్యన్ బ్యాడ్మింటన్ కోచింగ్ కోసం క్యాంపులో జాయిన్ చేశారు.

ప్రతిరోజులాగే శిక్షణ కొనసాగి స్తున్నారు. శుక్రవారం ఉదయం స్కూల్ వద్దకు వెళ్లాక బ్యాడ్మింటన్ కోచ్ రాలేదని కొంతమందిని స్విమ్మింగ్ చేయడానికి తీసుకువెళ్లారు. అయితే శివశౌర్యన్ అందరూ చూస్తుండగానే స్విమ్మింగ్ పూల్‌లో పడి మృతి చెందాడు. ఈ ఘటన జరిగిన చాలాసేపటి వరకు ఆ విషయాన్ని కప్పిపుచ్చి పాఠశాల నుంచి బాలుడి మృతదేహాన్ని ఆసుప త్రికి తీసుకువచ్చి వారి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. కాగా, ఆ బాలుడి తల్లిదండ్రులు హుటాహుటిన హాస్పిటల్‌కు వచ్చి బాబును పరిశీలిచారు. బతుకుతాడేమోనని ఆశతో నగరం లోని రెయిన్‌బో హాస్పిటల్‌కు తరలించారు. బాలుడు అప్పటికే చనిపోయాడని డాక్టర్లు నిర్ధారించారు. ఇంత పెద్దసంఘటన జరిగినా తమకు సంబంధం లేదన్నట్లుగా సుజాత పబ్లిక్ స్కూల్ యాజమాన్యం వ్యవహరిస్తున్నారని తల్లిదం డ్రులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. చిన్నపిల్లల స్విమ్మింగ్ వాటర్ పొడ్డై పోవడంతో కోచ్‌లు స్కూల్ యాజమాన్యానికి చెందిన చీఫ్ ఆఫీసర్ చంద్రశేఖర్‌కు పలుమార్లు ఫిర్యాదు చేశారు. సుజాత స్కూల్ యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలని, ఆఫీసర్ చంద్రశేఖర్‌పై చర్యలు తీసుకుని బాలుడి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తల్లిదండ్రులు మొయినా బాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై సిఐ పవన్‌కుమార్‌రెడ్డి మాట్లా డుతూ సుజాత పబ్లిక్ స్కూల్ యాజమాన్యంపై కేసులు నమోదు చేశామని పూర్తి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.


**నెం.A-12019/11/2023-VSP-(A)**
భారత ప్రభుత్వం
చట్టం మరియు న్యాయ మంత్రిత్వ శాఖ
విధి సాహిత్య ప్రకాశన్

I.L.I బిల్డింగ్, భగవాన్ దాస్ రోడ్,
న్యూ ఢిల్లీ-110001
తేది, 24వ ఏప్రిల్, 2024

**ఉద్యోగ ఖాళీ ప్రకటన**

చట్టం మరియు న్యాయ మంత్రిత్వ శాఖ, లెజిస్లేటివ్ విభాగం, విధి సాహిత్య ప్రకాశన్ ఈ క్రింది ఉద్యోగాలను డిప్యుటేషన్‌పై (సంక్షిప్త టెరమ్ కాంట్రాక్ట్ కలుపుకొని/అబ్సార్ప్షన్ పద్ధతి) భర్తీ చేయడానికి దరఖాస్తులు కోరుతోంది. (i) అసిస్టెంట్ ఎడిటర్-07 (ఏడు), (ii) స్టెనోగ్రాఫర్ (పర్సనల్ అసిస్టెంట్)-05 (ఐదు), (iii) ఎకౌంటెంట్-01 (ఒకటి). అర్హతా ప్రమాణాలు గురించిన వివరాలు మరియు ఇతర సమాచారానికి వెబ్‌సైట్ https://legislative.gov.in/hi/document-category/ఆదేశ్-మరియు-పరిపత్ర్ పై అందుబాటులో ఉన్న సవివర సర్క్యులర్‌ను దయచేసి రిఫర్ చేయండి. దరఖాస్తులు స్వీకరించడానికి ముగింపు తేదీ ఎంప్లాయిమెంట్ న్యూస్ మరియు పాన్ ఇండియాలోని ఇతర వార్తాపత్రికలలో ఈ ప్రకటన ప్రచురింపబడిన తేదీ నుండి 30 రోజులుగా ఉంటుంది.

సం/- (ఉత్తమ్ ప్రకాష్)
భారత ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీ
టెలిఫోన్: 011-23383248
CBC 24304/12/0002/2425



**BEFORE THE HONE'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
1st Floor, Triveni Complex,
Abids, At: Hyderabad
**O.A. No. 737 of 2023**
Between:
HDFC Bank Ltd. ...Applicant
And
M/s. Highgrow Crop Care Pvt Ltd & Another ...Defendants
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
To,
**M/s. Highgrow Crop Care Pvt Ltd., Rep by Its Authorised Signatory,** R/o. 3-6-369/B Street No. 1, Himayath Nagar Circle 20, Hyderabad, Telangana 500029.
2. **Mr. Perisetti Govinda Raju,** S/o. Not Known, R/o. H. No. 1-8-700/7, Padma Colony New, Nallakunta Ramayya HT Study Center New, Nallakunta, Hyderabad, Telangana 500044.
Please take the summons in the above **O.A. No. 737/2023** filed by the Applicant for Recovery of money of **Rs. 24,74,882.00/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vartha Telugu Daily"** and posted the matter to **18-06-2024.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **18.06.2024 at 10.30 a.m.** at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this Day of **29th Day of April, 2024.**
(By order of the Tribunal)
Registrar
Debts Recovery Tribunal - II
Hyderabad.


# కక్షతోనే కేజ్రీవాల్ అరెస్టు.. బెయిల్ రావడం సంతోషం

## కాంగ్రెస్ జాతీయ నేత శశిథరూర్

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను రాజకీయ కక్షతోనే బిజెపి పాలకులు అరెస్టు చేశారని ఇప్పటికైనా ఆయనకు బెయిల్ రావడం సంతోషంగా ఉందని కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ జాతీయ ఐక్యత పెంచడం కోసం దక్షిణ, ఉత్తర భారతదేశం నుంచి పోటీ చేస్తున్నారని అంతేకాదు విద్వేషాలు నింపిన పాలకులు ఉన్నఈదేశంలో ప్రేమను పంచుతున్నారని శశిథరూర్ అన్నారు. దేవుడిని రాజకీయ కోసం వాడుకోవడం వల్లే మేం అయోధ్య ప్రారం భోత్సవానికి వెళ్లలేదని రామ మందిరం ఎన్నికల కోసం వాడటం మేం తప్పుపడుతున్నామని ఆయన అన్నారు. తెలంగాణకు ఇచ్చిన వాగ్దానం ఒక్కటికూడా నెరవేర్చలేదన్నారు.

# ప్రశాంత ఎన్నికలకు సమన్వయంతో పనిచేయాలి

## క్షేత్రస్థాయి పోలీసు అధికారులతో కొత్వాల్ సమావేశం



పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై బల్దియా కమిషనర్‌సహా ఇతర అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పోలీసు అధికారులతో సమావేశం సందర్భంగా మాట్లాడుతున్న కొత్వాల్ శ్రీనివాస్ రెడ్డి. చిత్రంలో బల్దియా కమిషనర్ రొనాల్డ్‌రోస్ తదితర అధికారులున్నారు.

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** వచ్చే సోమవారం హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానాలతో పాటు కంటోన్మెంట్ అసెంబ్లీకి జరగనున్న ఎన్నికల నే పథ్యంలో నగర పోలీసు విభాగంలోని అన్ని ఉప విభాగాలకు చెందిన ఎస్ఐ అంతకు పై పైస్థాయిలో క్షేత్రస్థాయి అధికారులతో సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం భేటీ అయ్యారు. బంజారాహిల్స్‌లోని కుమురం భీం సేవాలాల్ భవనంలో జరిగిన ఈ భేటీ ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగింది. బల్దియా కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రొనాల్డ్ రోస్‌తో పాటు శాంతి భద్రతల అదనపు పోలీసు కమిషనర్ విక్రం సింగ్ మాన్ తదిత రులు పాల్గొన్న ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికలకు తుది గడువు సమీపిస్తున్నందున చివరి 72 గంటలు, 48 గంటలు, 24 గంటలు ఎంతో కీలకమైందని అన్నారు. ఈ ఎన్నికలకు ఎలా సిద్ధమవాలనే దానిపై ఇప్పటికే పలు దఫాలు అందరికి వివరించడం జరిగిందని ఆయన అన్నారు. ఎన్నికల విధులకు తరలి వెళుతున్న క్షేత్రస్థాయి అధికారులు తమ సహచర పోలీసు సిబ్బంది, సాటి పౌర అధికారులు, ఆయా విభాగాల సిబ్బందితో సమ న్వయంతో వుండి ఎన్నికలు సాఫీగా ముగిసేలా కృషి చేయాలని, ఎక్కడా నిర్లక్ష్యం కానీ, ఏమరపాటుకానీ వుండరాదని ఆయన కోరారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న గస్తీ బృందాలు, జోనల్ బృందా లు, క్యుఆర్‌టి బృందాలు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, ట్రాఫిక్ క్లియరెన్స్ బృందాలు నిరంతరం అప్రమత్తంగా వుండాలని, ఎక్కడా ఎలాంటి అవాంతరాలు లేకుండా, అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని కమిషనర్ కోరారు. పోలింగ్ ముగిసిన తరువాత ఈవిఎంలను ఓట్ల లెక్కింపు కేంద్రాలకు భద్రంగా తరలించ డంలో మరింత శ్రద్ధ వహించాలని ఆయన కోరారు.

ఎన్నికలకు చివరి నిమిషం వరకు తనిఖీలను సాగించాలని. ఈ సందర్భంగా పట్టుబడే నగదు, మద్యం, ఇతర వ స్తువులను చట్ట ప్రకారం జప్తు చేయాలని కమిషనర్ సూచించారు. ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద వుండే నిషేధాజ్ఞలను ఎవరు ఉల్లంఘించకుడా చూడా లని శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో నగర సాయుధ బలగం జాయింట్ సిపి సత్యనారాయణ, పరిపాలన విభాగం జాయింట్ సిపి పరిమళ హన్నా నూతన్‌తోపాటు ఆయా జోన్ల డిసిపిలు, అదనపు డిసిపిలు, ఎసిపిలు, ఇన్‌స్పెక్టర్లు, కమాండ్ కంట్రోల్‌లో పనిచేసే అధికారులు కూడా పాల్గొన్నారు.

# మీడియా అధినేత శ్రవణ్‌కుమార్ అరెస్టుకు వారంట్ జారీ

## ఫోన్ ట్యాపింగ్‌లో ఎ6 నిందితుడు..

## రెడ్‌కార్నర్ నోటీసు జారీకి లైన్‌క్లియర్

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఎ6 నిందితుడుగా వు న్న మీడియా అధినేత శ్రవణ్ కుమార్ అరెస్టుకు నాంపల్లి కోర్టు శుక్రవారం వారెంట్ జారీ చేసింది. ఇదే కేసులో ప్రధాన నిందితుడుగా వున్న ఎస్ఐబి మాజీ బాస్ ప్ర భాకర్ రావు అరెస్టుకు వారెంట్ జారీ చేసిన వెంటనే శ్రవణ్ కుమార్ అరెస్టుకు కూడా నాంపల్లి కోర్టు వారెంట్ జారీ చేయడం గమనార్హం.

ప్రస్తుతం అమెరికాలో వున్న శ్రవణ్ కుమార్‌కు ఫోన్ ట్యాపింగ్‌లో కీలక పాత్ర వుందని ఈ కేసును విచారిస్తున్న పశ్చిమ మండల పోలీసులు నిర్ధారించడం తెలిసిందే. ఫోన్ ట్యాపింగ్‌కు కావలసిన ఉపకరణాలను ఇజ్రాయిల్ నుంచి అనధికారికంగా కొనుగోలు చేయడంలో శ్రవణ్ కుమార్ కీలకంగా వ్యవహరించాడని పోలీసుల అభియోగం. అయితే ఈ కేసు వెలుగు చూసిన వెంటనే ప్రభాకర్ రావుతో పాటు శ్రవణ్ కుమార్ కూడా అమెరికాకు వెళ్లిపోయారు. ఈ క్రమంలో ప్రభాకర్ రావుతో పాటు ఈయనకు కూడా పోలీసులు లుక ఫుట్ నోటీసులు జారీ చేశారు.

అయితే దీనివల్ల ఎలాంటి ప్రయోజనం లేక పోవడంతో ప్రభాకర్ రావుతోపాటు శ్రవణ్ కుమార్ అరెస్టుకు వారెంట్లు ఇవ్వాలని పోలీ సులు కోర్టును కోరారు. అమెరికాలో వున్న వీరి అరెస్టుకు వారెంట్ జారీ చేస్తే రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసి, ఇంటర్ పోల్ సహాయంతో అరెస్టు చేసి, హైదరాబాద్‌కు తీసుకు వస్తామని పోలీసులు నాంపల్లి కోర్టుకు తెలిపారు. అయితే తన అరెస్టుకు వారెంట్ ఇవ్వరాదని శ్రవణ్ కుమార్ కూడా కోర్టును కోరగా అందుకు న్యాయమూర్తి తిరస్కరించారు.

చివరగా శుక్రవారం నాడు అరెస్టు వారెంట్ జారీ చేశారు. ఈ వారెంట్‌తో శ్రవణ్ కుమార్‌పై రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసేందుకు పోలీసు శాఖకు వున్న అవాంతరాలు తొలగిపోయాయి. ఒకటి రెండు రోజుల్లో శ్రవణ్ కుమార్‌పై రెడ్ కార్నర్ నో టీసు జారీ అయ్యే వీలుందని సమాచారం.


ఇండియా పోర్ట్స్ గ్లోబల్ లిమిటెడ్
CIN:U61100MH2015GO1261274
బహిరంగ టెండర్ ప్రకటన-టెండర్ నం: IPGL/AMC/MHC/SBP/2024-25/01

"ఛబహార్ ఓడరేవు బిహెష్టి షహీద్ యొక్క ఫెసిలిటీ వద్ద ITALGRU తయారీ హార్బర్ మొబైల్ క్రేన్‌లు (140 టన్నుల సామర్థ్యం యొక్క 2 నంబు, 100 టన్నుల సామర్థ్యం వున్న 4 నంబు) 4 నంబు గ్రాబ్స్, 2 నంబ స్ప్రెడర్స్ మరియు 2నంబ హుక్స్‌తో సహా కలుపుకొని ఒక సంవత్సర కాలానికి మరొక సంవత్సరం పొడిగింపు అవకాశంతో వార్షిక నిర్వహణ కాంట్రాక్ట్" నిర్వర్తించడానికి "ప్రతిపాదనకు అభ్యర్థన". పైన పేర్కొన్న టెండర్‌కు, తాజా బిడ్స్ కోరబడుతున్నవి. ఆసక్తి గల బిడ్డర్‌ల నుండి ప్రతిపాదనల ఆహ్వానానికి 01.05.2024 తేదీ గల టెండర్ కొరకు నోటీస్ అప్‌లోడెడ్ చేయబడినది. దాఖలు యొక్క స్వీకరణకు చివరి తేది:10.06.2024 (15:00గం॥) వివరాలకు https://www.ipgl.co.in, https://www.ipa.nic.in, https://www.sdclindia.com/ వద్ద లాగిన్ అవ్వవచ్చు.
CBC 37220/12/0002/2425



**బహిరంగ ప్రకటన**

**SBICAP సెక్యూరిటీస్ లిమిటెడ్ "SSL" ie. కంపెనీతో ఉద్యోగం పొందడానికి మోసగాళ్లచే అబద్ధపు మరియు దగా చేసే ప్రాతినిధ్యాల విషయం.**

"SSL" యొక్క మానవ వనరుల విభాగానికి ప్రతినిధులుగా తమను గురించి చెప్పుకుంటూ కొందరు వంచకులు తప్పుడుగా ప్రతినిధులుగా వ్యవహరిస్తున్నట్లు రూఢీ అయిన నిదర్శనలను SSL గమనించింది. మరియు వారు SSLతో ఉద్యోగం పొందే విషయానికి సంబంధించి ఉద్యోగ ఇంటర్వ్యూలకు ప్రజలకు "SSL" యొక్క "ట్రేడ్ మార్క్/లోగో"తో ఇ-మెయిల్స్/ఉత్తరం/వాట్సాప్ మెసింజర్ గ్రూప్ ద్వారా ఉత్తర ప్రత్యుత్తరాలు చేసారు.
అటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలలో, ఆ మోసగాళ్లు కంపెనీ యొక్క ఇంటర్వ్యూ నియామక పత్రం/ఆఫర్, జారీ చేయడానికి, అభ్యర్థుల నుండి కమిషన్‌లు/ ఫీజులు/సొమ్ము డిమాండ్ చేసారు.
ఈ ఉత్తర ప్రత్యుత్తరాలు కేవలం ప్రజలను మోసం చేసే అవినీతి ఉద్దేశ్యంతో జారీ చేయబడుతున్న మోసపూరిత మరియు అబద్ధపు స్వభావం గల ఉత్తర ప్రత్యుత్తరాలు మేము ఇందుమూలముగా యావన్మంది ప్రజలను హెచ్చరించునది, సూచించునది ఏమనగా "అటువంటి ఏ ఉత్తరాలకు సమాధానం ఇవ్వవద్దు మరియు వాటిని పంపేవారితో ఏ విధమైన ఉత్తర ప్రత్యుత్తరాలు జరపవద్దు"
మీ దృష్టికి అటువంటి సంఘన(లు) వచ్చినట్లయితే, మీకు దగ్గరలో ఉన్న "SSL" యొక్క శాఖకు కనెక్ట్ చేయవలసినదిగా మిమ్మల్ని ఇందుమూలముగా కోరుతున్నాము.
ఎటువంటి చర్య తీసుకోకపోవడం లేదా కప్పిపుచ్చి వదిలి వేయడం వంటి విరుద్ధతలకు మీరే రిస్క్ తీసుకోవలసి ఉంటుందని, దానికి సంబంధించిన వెలలకు మరియు పరిణామాలకు మీరే బాధ్యత వహించవలసి ఉంటుందని గమనించ కోరుతూ ఇందుమూలముగా బహిరంగ ప్రకటన తెలియజేస్తున్నాము.

**SBICAP సెక్యూరిటీస్ లిమిటెడ్ కొరకు మరియు తరఫున**
12వ అంతస్తు, B వింగ్, మరథాన్ ఫ్యూచరెక్స్,
NM జోషి మార్గ్, లోయర్ పరేల్, ముంబై-400013

వార్త

చెడును విస్మరించి మంచిని సంస్మరించి సంరక్షించుకోవడం యోగ్యత లక్షణం.

-వివేకానంద

# కనుమరుగైన మద్యనిషేధ నినాదం

'కరంచంద్ నేడుండీనా ఈ నిషాబంద్ కాకుండే నా' ఎంతో ఆవేదనతో అన్నాడో ఓ కవి. వాస్తవానికి మద్యపాన నిషేధానికి మహాత్ముడు భారత ప్రజలకు అందించిన అమృత సందేశం. ఆనాడు కాంగ్రెస్ పార్టీయే కాదు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న ప్రజాస్వామ్యవాదులెందరో మద్యపానాన్ని దేశం నుంచి పారద్రోలాలని నినదించారు. ప్రతి ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీతో సహా అన్నిపార్టీలు తమ మేనిఫెస్టోల్లో ఈ మద్యపాన నిషేధం గురించి ప్రస్తావించేవారు. ఆ తర్వాత కూడా జరిగిన అన్ని ఎన్నికల్లోనూ ఏదో రూపంలో మద్యపాన నిషేధాన్ని ఎన్నికల నినాదంగా వాడుకునేవారు. గత ఎన్నికల్లో కూడా కొన్ని పార్టీలు దశలవారీగా మద్యపానాన్ని నిషేధిస్తామని ప్రకటించారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నోసార్లు మద్యనిషేధం నినాదంగా ఎన్నికల బరిలో దిగి లక్ష్యాన్ని సాధించారు. మరొకసారి పాక్షిక నిషేధమంటూ గట్టెక్కారు. అంతెందుకు ఎన్టీరామారావు కూడా సంపూర్ణ మద్యనిషేధమే ఏకైక పరిష్కారమంటూ అధికారాన్ని కైవసం చేసుకున్నారు. ఇచ్చిన మాట ప్రకారం లాల్‌బహాదూర్ స్టేడియంలో వేలాది మంది ప్రజల మధ్య సంపూర్ణ మద్యనిషేధంపై మొదటి సంతకం చేశారు. ఆ తర్వాత ప్రత్యక్షంగానో, పరోక్షంగానో మద్యనిషేధాన్ని నాయకులు ప్రస్తావిస్తూ వస్తున్నారు. దేశంలో కొన్ని రాష్ట్రాలు మద్యనిషేధాన్ని అమలు చేస్తున్నాయి. కానీ మొట్టమొదటిసారిగా ఈసారి జరుగుతున్న ఎన్నికల్లో మద్యపాన నిషేధం గురించి ప్రస్తావన చేయడం లేదు. దాని గురించి ఏ పార్టీ నేతలు ప్రస్తావించడం లేదు. వాస్తవంగా అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు మద్యపాన నిషేధం దేశంలో మొట్టమొదటిసారిగా అమలు చేసింది. అప్పటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోని ఆనాడు తాగుబోతులంటేనే సమాజంలో ఏమాత్రం గౌరవ భావాలు ఉండేవి కాదు. ఒకరకంగా చెప్పాలంటే వారిని సమాజం బహిష్కరించినట్లుగా వ్యవహరించేది. ఎక్కడో చాటుమాటుగా తాగేవారు. పూర్తి మైకంలో పదిమందిలోకి రావడానికి ఏమనుకుంటారోననే సిగ్గు, బిడియం ఉండేది. తాగుబోతుల విషయంలో అప్పటి ప్రభుత్వాలు కూడా ఎంతో కఠినంగా వ్యవహరించేవి. దొంగసారా, మద్యం అమ్మకందారులపై ప్రభుత్వం ఎంతో దృఢవైఖరి అవలంబించేది. కానీ రానురాను పరిస్థితులు మారిపోయాయి. మద్యం సేవించడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. ఎంతవరకు వెళ్లిందంటే చివరకు వివాహాది కార్యక్రమాల్లో భోజనానికి ముందు మద్యం సరఫరా చేయడం గౌరవంగా భావించే దురదృష్టపు రోజులు దాపురించాయి. ప్రభుత్వాలు కూడా ఆదాయం కోసం దుకాణాలు పెట్టించి మద్యం సేవించండి, ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చండంటూ బతిమాలి భంగపడి తాగించే రోజులు వచ్చాయి. క్రమేపీ మద్య ఆదాయాన్ని పెంచుకుంటున్నారు. యేడాదియేడాదికి పెరుగుతున్న మద్యం ఆదాయాన్ని చూస్తే ఏ స్థాయిలో వినియోగం అవుతుందో అర్థం అవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో మంచినీరు దొరకని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. గుక్కెడు మంచినీళ్లకోసం మైళ్ల కొద్దీ నడిచివెళ్లే పరిస్థితుల నుండి ఇప్పటికీ బయట పడని పల్లెలు కోకొల్లలు. బెల్టుషాపుల విధానం ఎవరి ఆలోచన విధానమోకానీ గ్రామగ్రామానికి మద్యాన్ని చేర్చింది. రికార్డు ప్రకారంగా సారాను నిషేధించారు. కానీ అమలుచేసే త్రికరణశుద్ధి, సామర్థ్యం పాలకులకు లేకపోవడంతో కొన్ని ప్రాంతాల్లో నాటుసారా, గుడుంబా తయారీ ఒక కటీర పరిశ్రమగా మారిపోయింది. అప్పుడప్పుడు రికార్డుల కోసం నాటుసారా బట్టీలు పగులకొట్టి కేసులు పెడుతున్నారు. అసలు అక్రమంగా మద్యం అమ్ముకునేవారికి కానీ, నాటుసారా తయారీదారులకు కానీ పోలీసు అధికారులన్నా భయభక్తులు లేకుండాపోయాయి. కొందరు వ్యాపారులు మద్యంపేరుతో చీప్ లిక్కర్ తయారు చేసి నాటుసారా తాగేవారిని తమవైపు తిప్పుకుంటున్నారు. ఒక రకంగా చెప్పాలంటే రంగు కలిపి నాటుసారా రెక్టిఫైడ్ స్పిరిట్‌లో నీళ్లు కలిపి రంగుపొడి చల్లి సీసాల్లో నింపితే చీప్ లిక్కర్ అవుతుంది. తగిన పరిణామంలో నీళ్లు కలవకపోయినా, వాడే రంగులు కాలం చెల్లినా ఖాళీసీసాలు సరిగ్గా శుభ్రం చేయకపోయినా చీప్‌లిక్కర్ కాస్త విషతుల్యంగా మారి ప్రాణాలను హరిస్తుంది. దీనికితోడు కిక్ బాగా ఎక్కించాలని కొందరు వ్యాపారులు రసాయనాల పెస్టిసైడ్స్ కలుపుతున్నట్లు కూడా ఆరోపణలున్నాయి. వ్యాపారులకు ఆదాయం తెచ్చిపెట్టే ఈచీప్ లిక్కర్ అమ్మకాలే అగ్రస్థానంలో ఉన్నాయి. ఈ చీప్ లిక్కర్‌తాగి లక్షలాది మంది నిరుపేదలు అనేక రోగాలబారిన పడి ఆస్పత్రిపాలవుతున్నారు. అందులో కొందరి ప్రాణాలుగాలిలో కలిసిపోతున్నాయి. ఇంకొందరు కేన్సర్‌లాంటి ప్రాణాంతక వ్యాధుల బారినపడి మంచానికే పరిమితమై కృంగికృశించి అసువులు బాస్తున్నారు. ఇక మహిళలపై జరుగుతున్న అనేక నేరాలకు మద్యం కూడా ఒక కారణం అవుతున్నది. ప్రధానంగా అత్యాచారాల విషయంలో చాలా కేసులు నిందితులు మద్యం మత్తులో ఉన్నవారే. ఢిల్లీలో నిర్భయకేసు నుంచి హైదరాబాద్ శివారులో జరిగిన దిశ కేసు విషయంలో కానీనిందితులు పూర్తిగా మద్యంమత్తులో ఉన్నవారే. ఇవేకాదు రోడ్డుప్రమాదాలకుకూడా మద్యం ప్రధానకారణం అవుతున్నది. యేటా వేలాదిమంది అసువులు బాస్తున్నారు. దాదాపు డెబ్బైశాతం పైగా ప్రమాదాలు వాహనచోదకులు మద్యంమత్తులో ఉండడంవల్లనే జరిగినట్లు అనేక దర్యాప్తుల్లో బయటపడింది. మొత్తంమీద అనేకరూపాల్లో మద్యం ప్రజాజీవనంపైదుష్ప్రభావం చూపుతున్నది. మద్యాన్ని మట్టుపెట్టడమే అసలైన ప్రజాసంక్షేమమన్న వాస్తవాన్ని పాలకులు గుర్తించాలి.



ఇతరులలో మంచి చూడలేకపోవడం మనలో మంచితనం లేకపోవడాన్నే సూచిస్తుంది.

సోక్రటీస్



ఎత్తైన పర్వతాలను ఎక్కేందుకు ఎలా వంగి నడుస్తామో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కొంత అణుకువతో మెలగాలి.

రామకృష్ణ పరమహంస

# నేర చరితులను తిరస్కరించలేమా?

**ప్రజాస్వామ్యం ఖరీదైన వ్యాపారంగా మారిపోయింది. రానురాను డబ్బున్న నేరచరితుల గుత్తసొత్తుగా రూపుదాలుస్తున్నాయి. నైతిక విలువలు, నీతి నియమాలు అదృశ్యమైపోతున్నాయి. ప్రజాస్వామ్యమే ప్రశ్నార్థకంగా మారిపోతున్నది. ఈ పరిస్థితుల్లో మార్పురావాలంటే ప్రజల్లో కూడా చైతన్యం రావాలి. ఓటు వేసే ముందు మనసుపెట్టి ఆలోచించాలి. మద్యం, డబ్బు లాంటి ప్రలోభాలకు ఆశపడి రౌడీలు, మోసగాళ్ల లాంటి నేరచరితులను ఎన్నుకొంటే ప్రజలు బాధితులేకాదు భాగస్వాములవుతారు.**

**దామెర్ల సాయిబాబ**

'రాజ్యం వీరభోజ్యం అన్న రాజుల కాలం నాటి క్షాత్ర ధర్మాన్ని నేటికీ కొందరు నేతలు మరిచిపోలేకపోతున్నారేమోననిపిస్తోంది. డబ్బు వెదజల్లో, మద్యం ఏరులా పారించి రిగ్గింగ్‌చేసి గజకర్ణ, గోకర్ణ టక్కుటమార లాంటి విద్యలు ఎన్నయినా ప్రదర్శించి విజయం సాధించాలనే ఏకైక లక్ష్యంతో చాలామంది నేతలు, పార్టీలు వ్యవహరిస్తుండటంతో రాజకీయాల్లో గందరగోళ పరిస్థితులు ఏర్పడి పతనావస్థకు చేరుకుంటున్నాయి. ఇది ఇప్పటికిప్పుడుపుట్టిన సాంప్రదాయం కాకపోయినా రానురాను పెరిగిపోతుండటం ఆందోళన కలిగించే అంశం. రాత్రికి రాత్రే పార్టీలు మారడానికి వెనుకాడటంలేదు. ప్రజలు ఏమనుకుంటారో? వారికి ఏం సమాధానాలు చెప్పుకోవాలో? తదితర అంశాలేమీ పట్టించుకోవడంలేదు. ఎవరేమనుకున్నా, ఎన్ని చీదరింపులు ఎదురైనా పదవుల ఆరాటంలో అవేమీ కనిపించడంలేదు. ఈ పోరాట ఆరాటాల్లో చట్టనిబంధనలు కూడా ఖాతరు చేయడంలేదు. చట్టమన్నా, అది అమలుచేసే అధికారులన్నా జంకుబొంకు లేకుండాపోతున్నది. నేరచరితులు రాజకీయాల్లోకి ప్రవేశించినప్పటి నుంచి ఈ దుస్సంస్కృతి అదుపు తప్పుతున్నదేమోననిపిస్తున్నది. నేర చరితులను రాజకీయాలకు దూరంగా ఉంచాలని ఏనాటి నుంచో నినదిస్తున్నా, పార్టీలు ప్రకటిస్తున్నా ఆచరణకు వచ్చేసరికి రాజకీయ పార్టీలు ఏమాత్రం పట్టించుకోలేదు. ఎన్నికల్లో విజయం సాధించాలనే ఏకైక ధ్యేయంగా అడుగులేస్తున్నారే తప్ప మిగిలిన విషయాల జోలికి వెళ్లడంలేదు. మరొక పక్క నేరచరితుల ప్రవేశంతో రాజకీయాల్లో సచ్ఛీలురు తగ్గిపోతున్నారు. క్రమేపీ నేరచరితుల రాజకీయ ప్రవేశాలు పెరిగి ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలైన చట్టసభల్లోకి కూడా చొచ్చుకువస్తున్నారు. తలపట్టే సందిస్తే గుడారాన్నంతా ఆక్రమించుకొనే ఒంటెద్దులాగా ఒకనాడు మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, రాజ్యాంగ నిపుణులకు నెలవైన చట్టసభల్లో నేడు నేరచరితుల సంఖ్య గణనీయంగా పెరుగుతుండడం ఆందోళన కలిగించే అంశం. 14వ లోక్‌సభలో 24 శాతం నేరచరితులు ఉండగా 15వ లోక్‌సభకు వచ్చేసరికి 30శాతంవరకూ పెరిగింది. 16వ లోక్‌సభకు ఆ సంఖ్య 34శాతానికి పెరగ్గా ఇటీవల ముగిసిన 17వ లోక్‌సభకు 44శాతానికి చేరుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న 18వ లోక్‌సభకు ఎంతమంది ఎన్నిక అవుతారో జూన్ నాలుగవతేది తరువాత వెల్లడవుతుంది. ఇలాగే వీరి సంఖ్య పెరుగుతూపోతే ఏదో ఒకనాటికి దేశంలోని చట్టసభల్లో అన్ని ఇలాంటి వారితో నిండిపోతాయేమోననే అనుమానాలే కాదు భయాందోళనలు వ్యక్తమౌతున్నాయి. దేశంలో వివిధ కోర్టుల్లో నేరపూరితకేసులు ఎదుర్కొంటున్న ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధులు (ఎంపీలు, ఎమ్మెల్యేలు) మొత్తం నాలుగు వేల 474 మందికిపైగా ఉన్నట్లు మొన్నామధ్య సుప్రీంకోర్టుకు అధికారికంగానే సమాచారం అందింది. అందులో ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపిలు, ఎమ్మెల్యేల పేర్లమీద 2వేల 566కిపైగా కేసులు నడుస్తున్నాయి. దాదాపు 413 మందిపై నమోదయిన కేసులు యావజ్జీవ శిక్షలు పడేంత నేరమైనవి. తెలుగురాష్ట్రాలకు సంబంధించి మాజీ ఎంపిలు ఎమ్మెల్యేలపై 260కిపైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. అందులో ఆంధ్రప్రదేశ్ 145, తెలంగాణలో 118 కేసులు నడుస్తున్నాయి. ప్రజాప్రతినిధులపై ఉన్న కేసులు ఏడాది లోపల పూర్తిచేయాలని 2015లో దేశసర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలు అమలు కావడంలేదంటూ అశ్వినీ కుమార్ అనే వ్యక్తి దాఖలుచేసిన కేసులో సుప్రీంకోర్టు సహాయకుడిగా అమికస్‌క్యూరీ విజయ్ అన్సారీ నియమితులయ్యారు. దేశంలోని రాష్ట్రాల హైకోర్టుల ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా ఆయన కొన్ని వివరాలు సుప్రీంకోర్టుకు సమర్పించారు. అందులో కొందరు ప్రజాప్రతినిధులు తీవ్రమైన నేర అభియోగాలను ఎదుర్కొంటున్నారు. వేధింపులు, హత్య లాంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి వాస్తవంగా చూస్తే ప్రభుత్వ కార్యాలయాల్లో స్వీపర్ ఉద్యోగానికి, పోలీసు కానిస్టేబుల్‌కు ఎంపికయ్యే అవకాశాలు లేవని అదే వ్యక్తి మంత్రి అవుతున్నారని గతంలో న్యాయస్థానం సూటిగా ప్రశ్నించింది. రానురాను రాజకీయాల్లో నేరచరితులు ప్రవేశం పట్ల ప్రజాస్వామ్యవాదుల్లో ఆవేదన ఆందోళన వ్యక్తం అవుతున్నది. 1960 ప్రాంతంలో నేరచరితుల పక్కన కూర్చోడానికి కూడా రాజకీయ నేతలు భయపడేవారు. ప్రజలేమనుకుంటారో అని జంకేవారు. నేరం చేసి శిక్ష అనుభవించి జైలునుంచి తిరిగి వచ్చిన వ్యక్తిని సమాజం కూడా వెలివేసినట్లు చూసేది. అలాంటివారు జనంలోకి రావడానికి వెనుకంజ వేసేవారు. కాలంతోపాటు పరిస్థితులు కూడా మారిపోయాయి. జైలుకు వెళ్లిరావడం అదనపు అర్హతగా భావించే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. నేరుగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి దిగుతున్నారు. ఇది ఎంతో కాలంగా గౌరవప్రదంగా రాజకీయాల్లో జీవనం సాగిస్తున్న వారికి మనోవేదనగా మారి అప్పుడప్పుడూ కట్టలు తెంచుకుని బయటకువస్తున్నది. గతంలో ఒకసారి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నేరచరితులను దూరంగాపెట్టే విషయంలోదాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేసాయి. కొన్ని స్వచ్ఛంద సంస్థలు రికార్డులతో సహా నేర చరితుల పేర్లు, కేసుల వివరాలను బయటపెట్టాయి. అయితే వారికి ఆయాపార్టీలు ఎన్నికల్లో టికెట్లు ఇవ్వకుండా ఉండలేకపోయాయి. ఒకరిని చూసి ఒకరు నేరచరితులను రంగం లోకి దించుతున్నారు. ఇంకొక పక్క నేరచరితుల నినాదం కేవలం తమ ప్రత్యర్థులను దెబ్బతీయడానికే ఉపయోగించుకుంటున్నారే తప్ప రాజకీయాల్లోకి వారిని రాకుండా నిరోధించడానికి త్రికరణశుద్ధిగా ప్రయతం జరగడంలేదు. చట్టంలో కూడా స్పష్టత లేకపోవడం మరోకారణం. అసలు నేర చరితులంటే ఎవరు? నేరారోపణలకు గురైనవారా? కేసులు నమోదైన వారా? శిక్షలుపడ్డవారా? ఆ శిక్షలు రద్దుచేయాలంటూ అప్పీలు చేసుకున్నవారా? తదితరప్రశ్నలు ఎన్నో ఉదయిస్తున్నాయి. 1951లో అమలులోకి వచ్చిన ప్రజాప్రాతినిధ్య చట్టంలో ఎనిమిదో సెక్షన్‌ప్రకారం నిర్దేశించిన నేరాల్లో శిక్షపడిన వారు కొంతకాలం పాటు ఎన్నికల్లో పోటీచేయడానికి అనర్హులు. ఇందులో అనేక నేరాలున్నాయి. అవినీతి, ఎన్నికల్లో అక్రమాలు, అత్యాచారాలు, దొంగరవాణా, మాదకద్రవ్యాలు తేవడం వంటి నేరాల్లో శిక్షపడినవారు ఆరేళ్లపాటు ఎన్నికల్లో పోటీచేయడానికి అనర్హులు. నల్లబజారు విక్రయాలు కల్తీలు, వరకట్నం తీసుకోవడం తదితర నేరాల్లో శిక్షపడితే శిక్షాకాలం పూర్తయిన తర్వాత మరో ఆరేళ్లపాటు ఎన్నికల్లో పోటీకి నిషేధం వర్తిస్తుంది. ఏనేరానికైనా రెండేళ్లకుపైగా శిక్షపడితే ఆరేళ్లపాటు అనర్హులు. ఎనిమిదవ సెక్షన్(ఎ) ప్రకారం అవినీతికారణంగా ఉద్యోగం నుంచి తొలగించబడినవారు ఐదేళ్లపాటు అంతకుముందు ఎన్నికల్లో ఖర్చుతెలపనివారుమూడేళ్లపాటు పోటీచేయడానికి వీలుండేదికాదు. అయితే ఆ తర్వాత కొన్ని మినహాయింపులు కల్పించారు. ఎవరైనా శాసనసభ్యుడిగా, పార్లమెంటు సభ్యుడిగా ఉన్నప్పుడు శిక్షపడితే ఆ సభ్యుడు హైకోర్టుకు అప్పీలు చేసుకుంటే అది పరిష్కారం అయ్యేవరకూ నిషేధం వర్తించదు. నాలుగున్నర దశాబ్దాలకు పైగా కొనసాగిన ఈ మినహాయింపు శిక్షపడ్డక అప్పీలు చేసుకున్నా నిషేధం వర్తిస్తుందని ఎన్నికల కమిషన్ వివరణ ఇవ్వడంతో కొంత మార్పువచ్చింది. నేరారోపణకు గురైనవారు తమపై నమోదైన కేసుల వివరాలు ఎన్నికల్లో పోటీచేస్తున్నప్పుడు నామినేషన్ పత్రంతోపాటు ఎన్నికల అధికారికిలిఖితపూర్వకంగా ఇవ్వాలని అవి పత్రికల్లో ప్రచురించాలని కూడా నిబంధనలు విధించారు. వీటన్నింటికంటే మించి దర్యాప్తుల్లో జరుగుతున్న జాప్యంతో చాలా కేసులు పెండింగ్‌లో పడి ఐదేళ్లకాల పరిమితి పూర్తయిన తర్వాత తీర్పులు వెలువడటంతో ఫలితం లేకుండాపోతున్నది. దర్యాప్తు అధికారుల్లో కూడా ఈ కేసుల పరిశోధనపట్ల ఉత్సాహం సన్నగిల్లుతున్నది. ఎన్నో వ్యయప్రయాసలతో సాక్ష్యాలు సేకరించి సంకెళ్లు వేసిన వారికి ఆ తర్వాత సెల్యూట్ చేయాల్సిన పరిస్థితి ఎదురవుతుండటంతో కొందరు నిజాయితీపరులైన అధికారులు జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రజాస్వామ్యం ఖరీదైన వ్యాపారంగా మారిపోయింది. రానురాను డబ్బున్న నేరచరితుల గుత్తసొత్తుగా రూపుదాలుస్తున్నాయి. నైతికవిలువలు, నీతి నియమాలు అదృశ్యమైపోతున్నాయి. ప్రజాస్వామ్యమే ప్రశ్నార్థకంగా మారిపోతున్నది. ఈపరిస్థితుల్లో మార్పురావాలంటే ప్రజల్లో కూడా చైతన్యం రావాలి. ఓటువేసే ముందు మనసుపెట్టి ఆలోచించాలి. మద్యం, డబ్బులాంటి ప్రలోభాలకు ఆశపడి రౌడీలు, మోసగాళ్ల లాంటి నేరచరితులనుఎన్నుకొంటే ప్రజలు బాధితులేకాదు భాగస్వాములవుతారు. •

## ఒక్క మాట

# కూటమి హామీల అమలు సాధ్యమేనా?

**కనుమ ఎల్లారెడ్డి**

ఆంధ్రలో కూటమి పలు హామీలు గుప్పించింది. ప్రత్యేకంగా తెలుగుదేశమే ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ప్రకటించింది. అందులో ఆడవాళ్లకు రాష్ట్రవ్యాప్తంగాఉచిత బస్ ప్రయాణం ఉపయుక్తమే. అయితే దీని స్థానంలో ఛార్జీలు గణనీయంగా తగ్గించి ఉంటే బాగుండేదేమో. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు ఎప్పుడూ నష్టాలతోనే నడుస్తుంది అనే మాట వింటుంటాం. మరి ఈ నష్టం ఎలా పూడుస్తారో, దీనికితోడు సామాజిక పింఛన్లు నాలుగు వేలు ఇవ్వటం సాహసమే. దీనికి వనరులు అవసరం. వలంట్రీలందరికి నెల, నెలా పదివేలు వేతనం ఇవ్వటం కూడా అబ్బురపరచింది. ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తేదీనే జీతాలు ఇవ్వటం ఉద్యోగుల శ్రేణులను ఆనందపరచవచ్చు. తెలుగుదేశం హామీలు అయితే ఇచ్చింది. అమలు చేస్తే ఇక తిరుగు ఉండదు. పాఠశాలకు వెళ్లే వాళ్లు ఇంటిలో ఎంత మందిఉంటే అందరకు డబ్బు ఇవ్వటం మంచిదే. దీనివల్ల చదువుకు ప్రాధాన్యత ఏర్పడుతుంది. ఇంకా వెనుకబడిన వాళ్లకు పింఛన్లు, దివ్యాంగులకు పింఛన్లు, ఆడ వాళ్లకు 1,500 ఇవన్నీ ఇవ్వాలి. ఈ డబ్బుఎక్కడ నుంచి తెస్తారో అనే బెంగ ఉంది. ఈ పథకాలకు ఏవైనా కఠిన నిబంధనలు పెడితే మాత్రం ప్రభుత్వం నిలువదు. కూటమిలో కూడా అభిప్రాయ బేధాలు వస్తాయి. అందుకే ఇచ్చిన హామీలు కఠిన నిబంధనలు లేకుండా అమలు జరగాలి. ఇప్పుడు పాలక పక్షానికి సామాజిక పింఛన్లే మంచి పేరు తెచ్చి పెట్టాయి. అదే విధంగా కూటమికూడా తెచ్చుకోవాలి. రాష్ట్రానికి అప్పుల బెడద తప్పదు. డబ్బులు కేంద్రం నుంచి తెచ్చుకోవాల్సిందే. ఇక్కడ కుంటిసాకులు చెప్పరాదు. పోలవరంకాస్త ఆలస్యమైనా ఇబ్బందిలేదు. కాని చెప్పిన సంక్షేమపథకాలు మాత్రం అమలు చేయాల్సిందే. ప్రస్తుత రాష్ట్రపరిస్థితి చూస్తే అగమ్యగోచరంగా ఉంది. దీన్ని కూటమి చక్కదిద్దాలి. రాజధాని నిర్మాణానికే వేలకోట్లు అవసరం అవుతాయి. దీనికి మాత్రం కేంద్రంమీద ఆధారపడవల్సిందే. ఎన్డీయే కేంద్రంలో, రాష్ట్రంలో కూటమి వస్తే పర్వాలేదు. పొరపాటున కేంద్రంలో ఇండియాకూటమి వచ్చి, రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి వస్తే మాత్రం తిప్పలు తప్పవు. ఏ పథకం సక్రమంగా అమలు కాదు. ముఖ్యంగా ఆంధ్రలో తీవ్ర నిరసన ఏర్పడుతుంది. హామీలు ఇవ్వటం కాదుముఖ్యం వాటిని అమలుపరచటమే కష్టం. రైతులకు ఆర్థిక సహాయం చేయడం, ఒకటా రెండా ఎన్నోసంక్షేమ పథకాలు అటు తెలుగుదేశం, ఇటు కూటమి వేర్వేరుగాఅమలు చేస్తాం అని ప్రకటించారు. ఒకవేళ తెలుగుదేశం అధికారంలోకి వస్తే చెప్పిన మాట ప్రకారం సామాజిక పింఛన్లు పంపిణీ చేయాలి. కొంతమంది ఆరు నెలలపైబడి తీసుకోకపోయినట్లయితే అటువంటివారికి ఏ నిబంధన లేకుండా పునరుద్ధరించాలి. లేకపోతే ప్రభుత్వానికి చెడ్డపేరు రావటం ఖాయం. పింఛన్ తీసుకుంటూ ఆగిపోయిన వాళ్లకు తప్పకుండా ఇవ్వాలి. ఇవన్నీ కొత్త ప్రభుత్వానికి సవాలే. ఒకపక్క రాజధాని, మరోపక్క చెప్పినవన్నీ అమలు చేయాలంటే ఎంతో నైపుణ్యం ఉండాలి. కూలిన రాష్ట్ర ఆర్థికస్థితినిమెరుగుపరచాలి. గత ప్రభుత్వతాలూకు అప్పులు ఉంచి వెళ్లింది. వాటిని భర్తీ చేయాలి. కనుక ఎవరికీ చాన్స్ ఇవ్వక కూటమి రాష్ట్రంలో పథకాలు అమలుచేయాలి. అవి ప్రజలకు చేరాలి. రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీ ఎన్నిసీట్స్ గెలుస్తుందో, జన సేన ఎన్ని గెలుస్తుందో దాన్నిబట్టి తెలుగుదేశం అడుగేస్తుంది. వీటికి ఏమాత్రం చెప్పుకోదగ్గ సీట్లు రాకపోతే మాత్రం తెలుగుదేశం వాటితో తెగతెంపులు చేసుకుంటుంది. •

# ప్రజావాక్కు



## ఆహార పదార్థాల కల్తీ

తెలుగు రాష్ట్రాల్లో ఆహార పదార్థాల కల్తీవిపరీతంగా పెరిగిపోతూఉన్నది. ముఖ్యంగా హోటల్స్, బేకరీలు, ఫ్రై సెంటర్స్‌లలో ఎక్కువగా కల్తీ పదార్థాలు విక్రయిస్తున్నారు. ఆహార పదార్థాల్లో రుచికోసం రంగులు కలపడం, మసాలాలు అధికంగా వాడటం వల్ల అవి తిన్న వారికి జీర్ణావస్థలో మార్పులు వచ్చి జీర్ణాశయం దెబ్బతినడం, అల్సర్లు, కాలేయ వ్యాధులు సంభవించి మృత్యువాతపడుతున్నారు. సంబంధిత ఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలు లేకపోవడంవల్ల వారుఇష్టానుసారం పదార్థాలుతయారు చేసి విక్రయిస్తున్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు వీటి బారినపడి అనారోగ్య సమస్యలు తెచ్చుకొని డబ్బులు కూడా విపరీతంగా ఖర్చుపెడుతూ ఉన్నారు. కల్తీ ఆహార పదార్థాల సెంటర్‌ల మీద దాడులు చేసి సీజ్ చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## ఎన్నికల సంఘం కొరడా ఝుళిపించాలి

సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ అధికార పార్టీ అరాచకాలు అధికమవుతున్నాయి. ఓటర్ల బలహీనతలను ఆసరాగా చేసుకుని కులం, ధనం మద్యపానం దానబేధ దండోపాయాలతో కుదిరితే బుజ్జగింతలులేకుంటే హెచ్చరికలతో ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఫిర్యాదు చేసినా స్పందించడంలేదనే మీమాంసలో ఎవరు సాహసించడం లేదు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ఎన్నికల సంఘం చేస్తున్నటువంటి ప్రకటనలకు క్షేత్రస్థాయిలో పరిస్థితులకు పూర్తి భిన్నంగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌పై సంపూర్ణదృష్టి సారించకపోతే గాంధీజీకలలుగన్న స్వరాజ్యం, అంబేద్కర్ రాజ్యాంగ రాష్ట్రంలో అబాసుపాలై ప్రజాసేవ చేయగల అభ్యర్థులు చట్టసభల గడపతొక్కని పరిస్థితి ఎదురుకానుంది.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

## పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి

రాష్ట్రంలో అనేక నీటి ప్రాజెక్టులు పెండింగులో ఉన్నాయి. వాటిని పూర్తి చేసి, రైతులకు సాగునీరు, ప్రజలకు తాగు నీరు అందించగలిగే అనుభవంఉన్న ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి. కొత్త ప్రాజెక్టులు, భారీ పరిశ్రమలు తేవాలి. దీని వల్ల ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. తద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పురోగమిస్తుంది. పేదల సంక్షేమానికి మంచి పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయాలి.

-గొనప అప్పన్న, విశాఖపట్నం

## ప్రత్యక్ష దైవం!

జన్మనిచ్చి జీవితాన్ని పంచిన తొలి దైవం, కళ్లముందు ఉండే మరో బ్రాహ్మ అమ్మ. నవమాసాలు మోసి జన్మనిచ్చి అనురాగ ఆత్మీయాలను పంచే మరుపురాని మరువలేని త్యాగమూర్తి అమ్మ. కన్నబిడ్డలకు ఉగ్గుపాలతో స్పర్శనిచ్చి వాళ్ల భవిష్యత్తుకు పునాదివేసే అమృత వర్షిని. అందుకే అమ్మతో పోల్చడానికి ఈ ప్రపంచంలో ఏదీ సాటి రాదు. ఎన్ని జన్మలెత్తినా అమ్మ రుణం తీర్చుకోలేం. బిడ్డల శ్రేయస్సే తన జీవితాశయంగా భావించే అమ్మ ప్రేమకు ప్రతిరూపం. మమతల మకరందం. దేవుడున్నాడో లేదో తెలియదుకాని మనకు జన్మనిచ్చిన తల్లే ప్రత్యక్ష దైవం. అందుకే ప్రతిఒక్కరూ అమ్మను గౌరవిస్తూ కంటికి రెప్పలా చూసుకోవాలి. అమ్మను దైవ సమానులుగా భావించాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## అనర్హుల గుర్తింపు ఎప్పుడు?

తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న రకరకాల ఆసరా పింఛన్లు పథకాలలో లెక్కకు మంచి అనర్హులు ఉన్నారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారికి అందాల్సిన ఉచితాలను నేడు ఎందరో ధనవంతులు కూడా పొందుతున్నారు. అనర్హులను ఏరివేయడానికి రెవెన్యూ యంత్రాంగానికి పూర్తి అధికార మిచ్చి, అందులో రాజకీయ జోక్యాన్ని నిరోధిస్తే వందల కోట్ల రూపాయల ప్రజాధనం వృధా కాకుండా మిగులుతుంది. ఆ డబ్బుతో ఎన్నో ప్రజోపయోగ పథకాలు ప్రవేశపెట్టొచ్చు. ఈ దిశగా దేశంలోని అన్ని పార్టీలు ఆలోచించాలి. అప్పుడే నిజమైన అభివృద్ధి జరుగుతుంది.

-ముదిగంటి విష్ణువర్ధన్ రెడ్డి, జగిత్యాలజిల్లా

## సంకీర్ణంలోనే అభివృద్ధి

దేశంలో స్థిరమైన, సంకీర్ణ ప్రభుత్వాల గురించి విపరీతమైన చర్చ జరగడం మంచిదే. అయితే స్థిరమైన ప్రభుత్వాల కాలంలో జరిగిన వృద్ధి కంటే సంకీర్ణంలోనే ఎక్కువ వృద్ధి జరిగింది అనేదికాదనలేని వాస్తవం. ఇందిరానే ఇండియాగా ప్రజ్వరిల్లిన కాలంలో కంటే పివికాలంలోనే బహుముఖ మార్పులు సంభవించాయి. అంతమాత్రమే కాదు 2004 నాటి కాంగ్రెస్ పాలనలోనే మహాత్మాగాంధీ ఉపాధి హామీ లాంటి పథకం రూపొందించి చట్టరూపం ధరించి కరోనా కాలంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలకుండా కాపాడింది అని గుర్తు పెట్టుకోవాలి. సంకీర్ణ ప్రభుత్వాలే ఆర్థిక వృద్ధిరేటు 6.5 శాతానికి చేరింది.

-భారత అవినాష్, జనగామ


**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# పురోగామి పథంలో భారత సాంకేతికరంగం

**సుంకవల్లి సత్తిరాజు**

ఒకప్పుడు సాంకేతిక పరిజ్ఞానం అంటే అంతరిక్షానికో, అణురంగానికో, కమ్యూనికేషన్ వ్యవస్థల మెరుగుదల కోసమో వినియోగించేవారు. రానురాను టెక్నాలజీ సరికొత్త రూపు రేఖలను సంతరించుకుని వివిధ రంగాలను శాసిస్తున్నది. సాంకేతిక పరిజ్ఞానమంటే యుద్ధాలకో, విధ్వంసానికో కాదు ఉద్యోగ కల్పన కోసం, మెరుగైన జీవన శైలి కోసమనే భావన ఏర్పడింది. టెక్నాలజీ ఉపాధి అవకాశాలను మెరుగుపరచి దేశాభివృద్ధికి ఉపకరిస్తున్నది. టెక్నాలజీని ప్రజలకు అందుబాటులోకి తేవడంలో అనేక మంది ప్రముఖులు తమ వంతు కృషి చేశారు. నేడు అన్ని వ్యవస్థలు టెక్నాలజీతో ముడిపడి ఉన్నాయి. అవని నుండి అంతరిక్షం వరకు వేదాల నుండి వేదాంతం వరకు, పురాణాల నుండి శాస్త్రవిజ్ఞానం వరకు భూగోళమైనా, ఖగోళమైనా, గణితమైనా, వైద్యరంగమైనా అన్ని రంగాలను శాసించగల శక్తి భారతదేశానికుందని భారతదేశ అణ్వస్త్ర, అంతరిక్ష, శాస్త్ర సాంకేతిక ప్రయోగాలు నిరూపించాయి. ఒకప్పుడు భారత ప్రాచీన నాగరికతను, విజ్ఞానాన్ని అవహేళన చేసిన ప్రపంచం నేడు భారత దేశ ప్రతిభను చూసి ఈర్ష్యపడుతున్నది. భారతదేశంతో సత్సంబంధాల కోసం ఉవ్విళ్లూరుతున్నది. శాస్త్ర సాంకేతిక అంతరిక్ష రంగాల్లో భారత్‌తో కలిసి పనిచేయడానికి ప్రపంచ దేశాలు తహతహలాడుతున్నాయి. భారతీయ విజ్ఞానాన్ని భారత ప్రాచీన శాస్త్రవేత్తల ప్రతిభా సామర్థ్యాలను ప్రపంచం సరిగా గుర్తించలేనప్పటికీ, వారి కృషి తర్వాత కాలంలో అనేక పరిశోధనలకు దోహదం చేసిన మాట వాస్తవం. భారతీయ మేధాశక్తి కేవలం ఒక రంగానికే పరిమితం కాలేదు. ఒకప్పుడు అంతరిక్షంలో పరిశోధనలు కేవలం అమెరికా, రష్యా, చైనా వంటి అగ్రరాజ్యాలకే పరిమితమై ఉండేవి. ఆర్థిక వనరులలేమితో ప్రతిభ ఉన్న పరిశోధనలకు దూరంగా ఉండే దేశాల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. భారతదేశం సుదీర్ఘకాలం ఆంగ్లేయుల పీడనలో మగ్గిపోయి, స్వాతంత్ర్యం తర్వాత కూడా చాలా కాలం అభివృద్ధికి నోచుకోకపోవడంతో ప్రపంచ దేశాలతో పలు అంశాల్లో పోటీకి చాలా దూరంగా ఉంది. అయితే భారతదేశంలో చేపట్టిన ఆర్థిక సంస్కరణల వలన దేశం అనేక రంగాల్లో అభివృద్ధి వైపు పయనించి అగ్రరాజ్యాలతో సమానంగా అనేకరంగాల్లో తన సత్తా నిరూపించుకుంటున్నది. ఒకప్పుడు సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేకపోవడం వలన కేవలంఒకటి, రెండు అగ్రరాజ్యాలు చెప్పే మాటలకు విలువ నివ్వడం జరిగింది. నేడు అలాంటి పరిస్థితులు లేవు. భారతదేశం అనేక రంగాల్లో ముందుకు దూసుకుపోతున్నది. ముఖ్యంగా అంతరిక్షంలో తన సత్తా చాటాలనే భారత దేశ చిరకాల వాంఛ చంద్రయాన్-3 విజయంతో సాకారమైంది. సాంకేతిక పరిజ్ఞానం ప్రజాజీవితాల్లో పెను విప్లవం తీసుకొచ్చిన మాట వాస్తవం. వర్తమాన ప్రపంచంలో టెక్నాలజీ మానవ జీవితాలను శాసిస్తున్నది. పైన ఉదహరించిన ప్రయోజనాలతోపాటు అనేక విపరీత పరిణామాలకు కూడా విజ్ఞాన,




సాంకేతిక పరిజ్ఞానం దోహదం చేయడం బాధాకరం. ఇది కేవలం మానవ తప్పిదం. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంలో మంచి చెడుల విచక్షణ అవసరం. ఇప్పటికే విస్తరించిన సాంకేతిక పరిజ్ఞానం వలన సాంఘిక మాధ్యమాలు హోరెత్తిపోతున్నాయి. విద్యార్థులు, యువతతోపాటు విద్యాధికులు, పెద్దలు సైతం సోషల్ మీడియా కబంధ హస్తాల్లో చిక్కుకుని, వాటికి దాసోహమై మానవ సంబంధాలకు తిలోదకాలిస్తున్నారు. వేగవంతమైన ఇంటర్నెట్ వలన అనేక యూట్యూబ్ ఛానళ్లను ప్రజలు యధేచ్ఛగా చూడగలుగుతున్నారు. మెయిన్ స్ట్రీమ్ ఛానళ్ల కంటే యూట్యూబ్ ఛానళ్ల ప్రభావమే అధికంగా కనిపిస్తుంది. అసభ్యకరమైన కంటెంట్ యువత జీవితాలను నాశనం చేస్తున్నది. ప్రజలకు ఉపయోగపడే మాధ్యమాలను స్వాగతించడంలో తప్పులేదు. కాని ధనార్జనే ధ్యేయంగా భావించి విలువలకు తిలోదకాలిస్తూ, బ్లాక్ మెయిలింగ్ పద్ధతులకు పాల్పడే సాంకేతిక పరిజ్ఞానం వలన సమాజంలో ఆటవిక ప్రవర్తన పెరిగిపోయే అవకాశాలు ఏర్పడ్డాయి. మహిళలను, బాలికలను బెదిరిస్తూ, బాధిస్తూ, మానసిక, లైంగిక హింసలకు గురిచేస్తున్న వారిని శిక్షించడం కష్టసాధ్యంగా మారింది. అంతర్జాతీయ స్థాయిలో సాగుతున్న సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయకపోతే మోసాలే మానవ నైజంగా మారి, హింసా ప్రవృత్తి పెరిగిపోయే అవకాశముంది. ఆన్‌లైన్‌గేమింగ్ ప్రక్రియలు వ్యసనంగా మారిపోతున్నాయి. కల్పితాలతో కూడిన కంటెంట్‌తో మానవ జీవితాలు అల్లకల్లోలమయ్యే పరిస్థితులకు టెక్నాలజీ కారణం కారాదు. ఎన్ని విజయాలు సాధించినా, ప్రపంచం వైజ్ఞానికంగా ఎంతగా ముందుకు దూసుకుపోతున్నా, శాస్త్రవేత్తల పరిశోధనలు ఆగలేదు. అనేక విషయాలపై నేటికీ విస్తృతంగా పరిశోధనలు ప్రయోగాలు జరుగుతున్నాయి. భవిష్యత్తులో మనిషి మృత్యువును కూడా జయించగలడేమో అనే నమ్మకం కలుగుతున్నది. ప్రస్తుతం శాస్త్ర సాంకేతిక రంగాల్లో జరుగుతున్న పరిశోధనలు ఈ వాదనకు బలం చేకూర్చుతున్నాయి. భారతదేశం సాంకేతిక రంగంలో ముందుకు దూసుకుపోతున్నది. భారతదేశం ప్రతియేటా 11వ తేదీన జాతీయ సాంకేతిక దినోత్సవం జరుపుకోవడం జరుగుతున్నది. భారతదేశం 1974వ సంవత్సరంలో మొదటిసారిగా అణ్వస్త్ర పరీక్షలు నిర్వహించడం జరిగింది. 1998వ సంవత్సరం మే 11 వ తేదీన భారతదేశం ఐదు అణ్వస్త్ర పరీక్షల శ్రేణిలో మొదటిది రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో నిర్వహించడం జరిగింది. అప్పటి ప్రధాని అటల్ బీహారీ వాజ్ పేయి చొరవతో, క్షిపణి పితామహుడు ఎపిజె అబ్దుల్‌కలాం సారథ్యంలో ఈ అదు అణుపరీక్షలుజరిగాయి. ఆపరేషన్ శక్తి లేదా పోఖ్రాన్-2గా పిలవబడే ఈ అణుపరీక్షలు జరిగిన మే 11వ తేదీని భారత ప్రభుత్వం జాతీయ సాంకేతిక దినోత్సవంగా ప్రకటించింది. క్షిపణి పితామహుడు అబ్దుల్ కలాం ఆధ్వర్యంలో రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో రెండవదశ అణుపరీక్షలు జరగడం, ఐదున్యూక్లియర్ శ్రేణుల ప్రయోగం విజయవంతంగా నిర్వహించడంతో భారతదేశం అణ్వస్త్ర దేశాల సరసనచేరింది. పొరుగుదేశాల వలేకయ్యానికి కాలుదువ్వే సాహసం భారతదేశం ఏనాడూచేయలేదు. విశాల ప్రజాప్రయోజనాల కోసమే సాంకేతికరంగం, అణ్వస్త్ర పాటవం వినియోగపడాలి. టెక్నాలజీ అభివృద్ధికి దోహదం చేయాలి. టెక్నాలజీ సాయంతో విద్య, వైద్యం, ఆరోగ్యరంగాల్లో నాణ్యతా ప్రమాణాలు పెంచాలి. ప్రజల విస్తృత అవసరాలు తీర్చడానికి సాంకేతికవ్యవస్థ వినియోగపడాలి. టెక్నాలజీకున్న ప్రాధాన్యత అన్నిరంగాలకు విస్తరించిన నేపథ్యంలో కేవలం అణ్వస్త్ర పాటవాన్నిబట్టి సాంకేతిక దినోత్సవం జరపడం సబబుకాదు. భారతదేశం యేటాజరుపుకునే జాతీయ సాంకేతికదినోత్సవాన్ని అణుసాంకేతిక దినోత్సవంగామార్చాలి. •

# యుపిలో ఇండియా కూటమి తుఫాన్

## రాసిపెట్టుకోండి.. ప్రధానిగా మోడీ ఇక కాలేరు

### కన్నౌజ్ ర్యాలీలో రాహుల్ గాంధీ



**కన్నౌజ్(యుపి),మే 10:** ఉత్తరప్రదేశ్‌లో ఇండియా కూటమి తుపాను వచ్చేస్తోందని నరేంద్రమోడీ ఈసారి ప్రధానమంత్రి కాలేరని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. కావాలంటే లిఖితపూర్వ కమైన గ్యారంటీ తీసుకోండి నరేంద్రమోడీ ఇకపై భారత్‌కు ప్రధాని కాలేరని ఇది క్లియర్ అని ఆయన పేర్కొన్నారు. కన్నౌజ్‌లో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో సమాజ్‌వాదీపార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. అఖిలేష్,రాహుల్‌లతోపాటు ఆమ్ ఆద్మీపార్టీ నాయకుడు సంజయ్‌సింగ్‌కూడా ఉమ్మడి ఇండియా కూటమి ర్యాలీనుద్దేశించి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ఇక్కడ 80 స్థానాలుంటే 17 స్థానాల్లోపోటీచేస్తోంది. గత ఎన్నికల్లో బిజెపి 62 స్థానాలు గెలుచుకుంది. అప్నాదళ్ మిత్ర పక్షానికి రెండుస్థానాలు దక్కాయి. భారత్‌జోడో యాత్ర, భారత్ న్యాయ్‌యాత్రలు వంటివి నిర్వహించడం ద్వారా యూపీలో కేడర్‌ను రాహుల్ ఎన్నికలకు సిద్ధంచేసారు. విద్వేషం ఉన్న చోట ప్రేమదుకాణాలు తెరుచు కున్నా యంటూ కాంగ్రెస్‌నేతలు ప్రకటించారు. అదాని, అంబానీ పేర్లను ప్రస్తావించిన మోడీకి కౌంటర్ ఇస్తూ గడచిన పదేళ్లలో వీరిద్దరిపేర్లు ప్రస్తా వించలేదని, ఇపుడు వారిద్దరే ఆయన్ని రక్షిం చగలరన్న నమ్మకం ఆయనలో పెరిగిపోయిందని ఎద్దేవా చేసారు. ఇండియా కూటమి నన్ను చుట్టుముట్టిందని, నేను నష్టపోతున్నానని, కాపాడండి ఆదానీ, అంబానీజీ అని మొరపెటు కుంటున్నారని, ఈ ఇద్దరు మోడీ స్నేహితులేనని అన్నారు. అందువల్లనే మోడీకి ఏ టెంపోలలో ఆదానీజీ డబ్బులు పంపిస్తారన్నది తెలుసునని, ప్రధానికి వ్యక్తిగతంగా టెంపో అనుభవం ఉందని రాహుల్ ఎద్దేవా చేసారు. ముందురోజే ప్రధాని తన ఎన్నికలప్రసంగంలో కాంగ్రెస్ పార్టీ అదాని, అంబానీలనుంచి టెంపోలలో లోడు బ్లాక్‌మనీ స్వీక రించిందని, రాహుల్ వారిద్దరిని దూషించడం నిలిపివేసేందుకే ఈ సొమ్ములిచ్చారని అన్నారు. ఎన్నికల ర్యాలీలో రాహుల్ మోడీకి కౌంటర్ ఇస్తూ ఈ టెంపోల అనుభవం మోడీజీకే ఎక్కువ అని ప్రతి విమర్శలు చేసారు. ఎన్నికల ర్యాలీల్లో తమ కాన్వాయ్‌ను నిలిపివేయడంపై ఇలాంటి చర్యలు కన్నౌజ్ నుంచి అఖిలేష్ గెలుపును అడ్డు కోలేవని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లో ఇండియా కూటమి తుపాను వచ్చేస్తోందని, మీరు కావా లంటే రాతపూర్వకంగా తీసుకోండి అని ప్రక టించిన రాహుల్ యుపి నుంచే బిజెపి అతిపెద్ద ఓటమిని ఎదుర్కొనబోతోందన్నారు. యుపి ప్రజలు మార్పుకోరుకుంటున్నారని ప్రజల ఆలో చనల్లో భారీ మార్పులు వచ్చాయని గాంధీ అన్నారు. ఇప్పటివరకూ జరిగిన సార్వత్రిక ఎన్నికల దశల్లో బిజెపికి తక్కువ ఓట్ల శాతం మాత్రమే వచ్చిందన్నారు. యుపీలో గత ఎస్‌పి ప్రభుత్వ హయాంలోనే కన్నౌజ్ అభివృద్ధిలో పతాకస్థాయికి చేరిందని అన్నారు. ఆనాటి ప్రభు త్వంలో సమాజ్‌వాదీలే హైవేలను నిర్మించా న్నారు. ఈప్రాంతంలోని అత్తరు, ఇతర పరి మళాల వ్యాపార వృద్ధికి తాము ఎంతో మద్దతు తెలిపామన్నారు. ఆప్‌నేత సంజయ్‌సింగ్ మాట్లా డుతూ బిజెపి రాజ్యాంగాన్ని రద్దుచేయాలని, రిజర్వేషన్లను నిలిపివేయాలనిచూస్తోందని, బిజెపి జనం అఖిలేష్ నివసించిన ఇంటితోపాటు ఆయన సందర్శించిన దేవాలయాన్ని కూడా నీటితో కడిగారని, వారికి ఉన్న విద్వేష భావనలకు ఇదే ప్రత్యక్ష నిదర్శనమని పేర్కొ న్నారు. కన్నౌజ్ ఈనెల 13వ తేదీ పోలింగ్‌కు వస్తోంది.



## నరేంద్ర దభోల్కర్ హత్యకేసులో ఇద్దరికి జీవిత ఖైదు

**న్యూఢిల్లీ, మే 10:** ప్రముఖ హేతువాది నరేంద్ర దబోల్కర్ హత్యకేసులో 11 ఏళ్ల తర్వాత దోషు లకు శిక్షపడింది. ఈ కేసులో వీరిని దోషులుగా తేల్చిన పుణెకోర్టు శుక్రవారం శిక్షఖరారు చేసింది. మరో ముగ్గురిని నిర్దోషులుగా ప్రకటిస్తూ తీర్పు వెలువరించింది. మూఢ విశ్వాసాలకు వ్యతిరేకం గా తన గళం వినిపించిన దభోల్కర్.. మహా రాష్ట్ర ఆంధశ్రద్ధ నిర్మూలన సమితి' స్థాపించిన ప్రజల్లో అవగాహన కల్పించేవారు. ఆ క్రమం లోనే ఆయనకు ఎన్నో బెదిరింపులు వచ్చాయి. 2013, ఆగస్టు 20న ఉదయం నగకకు వెళ్లిన ఆయనపై గుర్తు తెలియని దుండగులు కాల్పులు జరిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మొదట పుణె పోలీ సులు ఈ కేసును దర్యాప్తు చేయగా తర్వాత దానిని సీబీఐకి బదిలీ చేశారు. 11ఏళ్ల తర్వాత ఈ కేసు దోషులకు శిక్షపడింది.

## పోలింగ్ శాతం వెంటనే విడుదల చేయాలని సుప్రీంలో పిటిషన్

**న్యూఢిల్లీ, మే 10:** ఏడువిడతలుగా జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి విడత ఓటింగ్ శాతాన్ని జాప్యం లేకుండా విడుదలచేసేటట్లు ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలయింది. తుది విడత పోలింగ్‌శాతం వెల్లడించేందుకు అనూ హ్యంగా ఐదుశాతానికిపైగా రివిజన్ జరుగు తోందని గతనెల 30వ తేదీ ఎన్నికల సంఘం విడుదలచేసిన నివేదికలే స్పష్టంచేస్తున్నాయని పిటిషన్‌లోపేర్కొన్నారు. కొన్ని నియోజక వర్గాల్లోని పోలింగ్ డేటాను కూడా తీసుకోలేదని, కొన్ని పోలింగ్‌కేంద్రాల్లోని ఓటింగ్‌శాతం కూడా తీసుకోకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం అవుతున్నదని, అందువల్ల ప్రజల్లో అనుమా నాలను నివృత్తిచేయాలంటే ఎన్నికల సంఘం



ఎలాంటి జాప్యం లేకుండా పోలింగ్ గణాంకాలు విడుదలచేయాలని పిటిషనరు కోరారు. ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక దాఖలుచేసిన ఈ పిటిషన్‌ను న్యాయవాదులు ప్రశాంత్ భూషణ్, నేహా రాథి, చెరిల్ డి సౌజాలు దాఖలుచేసారు. ప్రాథమిక ఓటింగ్ శాతంనుంచి ఒక్కసారిగా పోలింగ్‌శాతంపెరగడం వల్ల కూడా ప్రజల్లో అనుమానాలు పెరిగాయని, ఎన్నికల సంఘం పోలింగ్‌ముగిసేనాటికి ఉన్న గణాం కాలను సత్వరమే విడుదలచేస్తే ఇలాంటి అను మానాలకు తావుండదని, ఆవిధంగా ఆదేశాలు జారీచేయాలని పిటిషనరు కోరారు. ఇప్పటికే ప్రతిపక్ష పార్టీలు పోలింగ్‌గణాంకాలను విడుదల చేయడంలో ఉన్న జాప్యం పట్ల అనుమానాలు, ఆందోళన వ్యక్తంచేస్తున్న సంగతి తెలిసిందే. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీవంటి వారు కూడా తుదివిడత గణాంకాలను విడుదలచేయడంలో ఎన్నికల సంఘం విపరీత జాప్యానికి కారణాలు ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ఉందన్నారు.

## పోలింగ్ శాతంపై మల్లికార్జున్ ఖర్గే కీలకవ్యాఖ్యలు..ఎన్నికల సంఘం మండిపాటు

**న్యూఢిల్లీ, మే 10:** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పోలింగ్ శాతంపై ఇటీవల కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సంఘం (ఇసి) విడుదల చేసిన ఓటింగ్ డేటాలో వ్యత్యాసాలు ఉన్నాయని ఆరో పించారు. ఎన్నికల కమిషన్ విశ్వసనీయత అత్య ల్పంగా ఉందని విమర్శించారు. 'ఇండియా' బ్లాక్ నేతలకు ఆయన రాసిన లేఖను ఎక్స్‌లో పోస్టు చేశారు. కాగా, మల్లికార్జున్ ఖర్గే ఆరోపణలు, విమర్శలపై ఎన్నికల సంఘం (ఇసి) మండి పడింది. ఓటర్లలో గందరగోళం సృష్టించేలా, స్వేచ్ఛంగా, నిష్పక్షపాతంగా జరిగే ఎన్నికలకు ఆటంకం కలిగించేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని విమర్శించింది. స్వేచ్ఛగా మాట్లాడే హక్కును ఇసి గౌరవిస్తుందని పేర్కొంది. అయితే ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల నిర్వహణ, ఆదేశాలపై ప్రభావాన్ని చూపే పరిణామాలకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కూడా తమకు ఉందని గుర్తు చేసింది. మరోవైపు మల్లికార్జున్ ఖర్గే ఆరోపణలను తోసిపుచ్చిన పోల్ ప్యానెల్ అలాంటి ప్రకటనలు మానుకోవాలని




సూచించింది. శుక్రవారం ఇసి ఈ మేరకు ఘాటు గా ఆయనకు లేఖ రాసింది.

# ఫ్రెండ్‌షిప్ మ్యారేజ్.. జపాన్‌లో ఇదో కొత్త ట్రెండ్

**టోక్యో, మే 10:** ఆర్థిక, వృత్తిపరమైన సవాళ్ల నేప థ్యంలో జపాన్ యువతకు జీవిత భాగ స్వామిని ఎంచుకోవడం కష్టంగా మారినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. మూడుపదుల వయసు వారిలో 75శాతం మంది వివాహమే తమ జీవిత లక్ష్యం గా పెట్టుకున్నట్లు అక్కడి సర్వేలు చెబుతు న్నాయి. ఈ క్రమంలో జపాన్ యువత కొత్త ట్రెండ్‌ను ఫాలో అవుతోందట. పెళ్లి కల తీరేం దుకు ఫ్రెండ్‌షిప్ మ్యారేజ్ ధోరణి వైపు అడుగులు వేస్తోందని వెల్లడైంది. ప్రేమ లేదా లైంగిక సంబంధానికి తావు లేకుండా ఉండేదే ఫ్రెండ్‌షిప్ మ్యారేజ్. భాగస్వామి పరస్పర ఆసక్తులు, విలువల ఆధారంగా వారితో కలిసి జీవించడం అన్నమాట. వీళ్ల చట్టపరంగా దంపతులే అయినప్పటికీ ప్రేమ, శృంగారానికి దూరంటా ఉంటారట. కొందరు కలిసి జీవిస్తే మరికొందరు వేర్వేరుగా ఉంటారు. పిల్లలు కావాలనుకుంటే కృత్రిమ గర్భధారణ విధానాల ద్వారా ప్రయత్నిస్తారు. పరస్పర అంగీకారం ఉన్నంతకాలం తమకు నచ్చిన వారితో ఇరువురూ స్వేచ్ఛగా ఉండవచ్చు. సంప్రదాయ వివాహ బంధంపై ఆసక్తి లేనివారు ఈ తరహా బం



ధంవైపు అడుగులు వేస్తున్నారని కొలొరస్ అనే జపాన్ సంస్థ నివేదించింది. 2015లో ఏర్పాటైన ఈ సంస్థ తమ వద్ద ఉన్న సమాచారం ప్రకారం 500 మంది ఇటువంటి బంధంతో ఒక్కట య్యారని, వారిలో కొందరు పిల్లల్ని కూడా పెంచుకున్నారని తెలిపింది. మొత్తం 12 కోట్లకు పైగా జనాభా ఉన్న జపాన్‌లో ఇలాంటి వారు దాదాపు ఒకశాతం మంది ఉండవచ్చని లెక్క కట్టింది. అంటే ఇలాంటి వారు దేశవ్యాప్తంగా సుమారు 12 లక్షల మంది ఉన్నట్లు అంచనా. ఈ స్నేహ వివాహం పట్ల ఆసక్తి చూపుతున్నవారి సరాసరి వయసు 32 ఏళ్లుగా ఉందని కొలొరస్ ఏజెన్సీ పేర్కొంది. వీరిలో 85 శాతం మంది డిగ్రీ, ఉన్నత విద్య అభ్యసించినవారే ఉంటు న్నారని తెలిపింది. సంప్రదాయవైవాహిక బంధాలు, ప్రేమపై ఆసక్తి లేనివారు ఇటువంటి సాంగత్యాన్ని కోరుకుంటున్నారని తెలుస్తోంది. ముఖ్యంగా పెళ్లి విషయంలో సామాజిక ఒత్తిడిని ఎదుర్కొంటున్న యువత ఈ తరహా బంధాన్ని ఎంచుకుంటున్నారనే వాదన ఉంది. పెళ్లి చేసు కుంటే ప్రభుత్వం నుంచి వచ్చే ప్రయో జనాలను కూడా వీరు పొందుతున్నారు. పెళ్లికి ముందే ఒకరినొకరు పరిచయం పెంచుకుంటారు. ఆహా రపు అలవాట్లు, ఇల్లు, దుస్తుల శుభ్రత, ఇతర ఖర్చులను ఎలా పంచుకోవాలనే విష యాలపైనా ఏకాభిప్రాయానికి వస్తారు. ఎటు వంటి శృంగార సంబంధ అంశాలు లేనప్పటికీ దీన్ని ఎంచుకునే వారిలో 80 శాతం జంటలు సంతోషంగా ఉన్నట్లు కొలొరస్ పేర్కొంది. ఎవరో ఒకరికి గర్ల్‌ఫ్రెండ్‌గా ఉండటం నాకు నచ్చదు. కానీ ఓ మంచి మిత్రురాలిగా ఉండగలను. నా లాంటి అభిరుచులు కలిగిన వ్యక్తితో జీవితాన్ని సరదాగా గడపాలని కోరుకుంటున్నా అని ఓ అమ్మాయి వివరించింది. ఒకే అభిరుచులు కలి గిన ఓ రూమ్‌మేట్‌తో ఉన్నట్లే ఉంటుంది. మేం మూడేళ్ల అంగీకారం కుదుర్చుకున్నాం అని ఓవ్యక్తి చెప్పారు. ఇదిలాఉంటే ఈ తరహా ట్రెండ్‌పై జపాన్ యువత ఆసక్తిచూపిస్తున్నప్పటికీ వీటివల్ల విడాకుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని సామాజికవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

# వరదలకు బ్రెజిల్ అతలాకుతలం

## 107కు చేరిన మృతులు

## పెద్దసంఖ్యలో నిరాశ్రయులు


**బ్రెజిల్, మే10:** గత కొన్ని రోజులుగా బ్రెజిల్‌ను భారీ వర్షాలు, వరదలు ముంచెత్తుతున్నాయి. దీంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. చాలా ప్రాంతాలు పూర్తిగా నీటిలోమునగడంతో ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఈ వరదలకు అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. స్థానిక మీడియా వెల్లడించిన వివరాల ప్రకారం.. వరదల ధాటికి ఆ దేశవ్యాప్తంగా మరణించిన వారి సంఖ్య 107కు చేరింది. సుమారు 136 మంది గల్లం తయ్యారు. వందల సంఖ్యలో ప్రజలు గాయాల పాలయ్యారు. సుమారుగా 165,000 మందికి పైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు సహాయక చర్యలు చేపడతున్నారు. వరదల్లో చిక్కుకున్న వారిని పడవలు,హెలికాప్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ వరదలకు రియోగ్రాండ్ డొసుల్ రాష్ట్రంలో తీవ్రం నష్టం వాటిల్లింది. కుండపోత వర్షాల కారణంగా ఈ ప్రాంతంలో 80 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా వరదలు సంభవించాయి. అక్కడ వరదలకు మౌలిక సదుపాయాలు, వంతెనలను పూర్తిగా ధ్వంసమయ్యాయి. చాలా ప్రాంతాల్లో తాగు నీరు, విద్యుత్, సమాచార వ్యవస్థలు స్తంభించిపోయాయి. ఈ నష్టాన్ని పూడ్చేందుకు 19 బిలియన్ రియాస్ అవసరమవుతుందని గవర్నర్ ఎడ్వర్డో లైట్ తెలిపారు. మరోవైపు రానున్న రోజుల్లో మరింతగా వర్షాలు కురిసే అవకాశం ఉందనిస్థానిక వాతావరణ కేంద్రం తెలిపింది. నీటి మట్టాలు మరింత పెరిగి నగరాలను వరదలు ముంచెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించింది. దీంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. మరోవైపు



వరదల కారణంగా పూర్తిగా దెబ్బ తిన్న రియో గ్రాండ్ డొసుల్ రాష్ట్రానికి బిలియనీర్‌ఎలాన్‌మస్క్ తన వంతుసాయం చేసేందుకు ముందుకొచ్చారు. అత్యవసర ప్రతిస్పందన దారులకు 1000 శాటిలైట్ టర్మినల్స్ కల్పిస్తున్నట్టు ప్రకటిం చారు. బ్రెజిల్ ప్రజలకు సాయం ఎంతగానో ఉప యోగపడుతుందని ఆశిస్తున్నట్లు మస్క్ తెలి పారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

## న్యాయంకోసం రాష్ట్రపతిని ఆశ్రయిస్తా: గవర్నర్ వేధింపుల బాధితురాలు వెల్లడి

**కోల్‌కత్తా, మే 10:** బెంగాల్‌గవర్నర్ ఆనందబోస్ తనపై వేధింపులకు పాల్పడ్డారని ఆరోపించిన మహిళ తనకు కోల్‌కత్తా పోలీసులవల్ల న్యాయం జరగదని, రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నం దున గవర్నర్‌పై తాను చేసిన ఫిర్యాదుపై కేసు నమోదుచేయలేరని బాధితురాలు వెల్లడించింది. అందువల్లనే తనకు న్యాయంచేయాలని రాష్ట్ర పతిద్రౌపది ముర్ముకు ఫిర్యాదుచేయాలని నిర్ణ యించుకున్నట్లు తెలిపింది. రాజ్‌భవన్‌లో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగిని తనపట్ల గవర్నర్



వేధింపులకు పాల్ప డ్డారని ఆరోపిం చింది. అందుకు సం బంధిం చిన సాక్ష్యా లు తనకు తానుగా సృష్టించుకుంటు న్నా రని, తన సమ్మతి లేకుండానే బాధితు రాలిగా తాను ఉన్న సిసిటివి ఫుటేజిలను బహి రంగ పరచడం ఎంతవరకూ సబబని ఆమె ప్రశ్నిం చింది. కనీసం తన ముఖాన్ని బ్లర్‌చేయ కుండానే ఫుటేజిలు బయట పెట్టడంలో గవర్నర్ ఆంతర్యం ఏమిటని ఆమె ప్రశ్నించారు. తన గోప్యతకు సైతం గవర్నర్ భం గం కలిగించారని ఆమె విమర్శించింది. దర్యాప్తు చేపట్టినా గవ ర్నర్‌నుంచి ఎలాంటి సహకారం ఉండదన్నారు. గతనెల 24వతేదీ, ఈనెల 2వ తేదీ రెండుపర్యా యాలు తనను వేధించారన్నారు. తనకు న్యాయం జరగాలంటే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వెంటనే జోక్యంచేసుకోవాలని అందుకే తాను న్యాయం కోసం ఆమెనే ఆశ్రయిస్తానని చెప్పారు.

## నాన్‌గ్రాంగ్‌నే డిజిపిగా నియమించండి

### మేఘాలయ ప్రభుత్వానికి విపిపి విజ్ఞప్తి

**షిల్లాంగ్, మే 10:** మేఘాలయలోని వాయిస్ ఆఫ్‌ది పీపుల్ పార్టీ తదుపరి డిజిపిని స్థానికంగా ఎక్కువ పరిచయాలున్న ఐపిఎస్ అధికారిణి ఇదాషిషా నాన్‌గ్రాంగ్‌నే నియమించాలని ఎన్‌పిపి ఆధ్వర్యంలోని ఎండిఎ ప్రభుత్వానికి లేఖ రాసింది. స్వదేశీజాతులకు చెందినవారినే నియ మించడంవల్ల పోలీసులు, ప్రజలమధ్య మంచి అవగాహనతోపాటు సత్సంబంధాలు పెరుగుతా యన్నారు. నాన్‌గ్రాంగ్ వృత్తి నైపుణ్యం, అంకిత భావం, సమర్థత కలిగిన అధికారిణి అని విపిపి ప్రతినిధి బాట్స్ ఖెమ్ మైర్బోహ్ అన్నారు. తదు పరి డిజిపిగా ఆమె ను



నియమించనిపక్షంలో రాష్ట్రంలో శాంతి భద్ర తలకు సైతం సరైన న్యాయం జరగదని వెల్లడిం చారు. అంతేకాకుండా ప్రభుత్వానికి ఇప్పటికే లేఖరాసామని, యుపిపిఎస్‌కూడా 1992 బ్యాచ్ అధికారిణి నాన్‌గ్రాంగ్; 1993 బ్యాచ్‌కు చెందిన రామ్ ప్రసాద్‌మీనా, 1994 బ్యాచ్‌కు చెందిన దీపక్‌కుమార్‌లను డిజిపి పోస్టుకు ప్రతిపాదనలు అందించింది. ప్రస్తుత డిజిపి లజ్జారామ్ బిష్ణోయి ఈనెల 19వ తేదీ పదవినుంచి దిగి పోతున్నారు. అంతేకాకుండా ఆయనపై ఆరోప ణలు కూడా ఉన్నాయి. తన అధికారిక వాహ నానికి నకిలీ రిజిస్ట్రేషన్ నంబరును వినియో గించారన్న ఆరోపణలు ఆయపై ఉన్నాయి.

# 'పోల్' పదనిసలు



మహారాష్ట్ర బిడ్ జిల్లాలో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ

## నామినేషన్ దాఖలు కోసం రోడ్డుపై పరుగెత్తిన బిజెపి అభ్యర్థి!

**లక్నో,మే 10:**నామినేషన్ దాఖలు కోసం బీజేపీ అభ్యర్థి రోడ్డుపై పరుగెత్తారు. సమయం మించి పోవడంతో మిగతా నేతలతో కలిసి నామి నేషన్ కేంద్రానికి పరుగులు తీసారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని డియోరియా లోక్‌సభ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థి శంశాంక్ మణిత్రిపాఠి పోటీ చేస్తున్నారు. ఆయన నామినేషన్‌కు ముందు డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్య కార్యక్రమానికి హాజరయ్యారు. అయితే మధ్యాహ్నం 3గం. లకే నామినేషన్ గడువు ముగియనుండడంతో బీజేపీ జిల్లా అధ్యక్షుడు భూపేంద్ర సింగ్, ఇతర నేతలతో కలిసి శశాంక్ మణి త్రిపాఠి పరుగున నామినేషన్ కేంద్రానికి చేరుకు న్నారు. చివరి నిమిషంలో నామినేషన్ దాఖలు చేశారు. కాగా,నామినేషన్ దాఖలు చేసిన తర్వాత శశాంక్ మణిత్రిపాఠి మీడియా ప్రశ్నిం చించింది. నామినేషన్‌కు పరుగులు తీయాల్సి



నంత ఆలస్యం ఎందుకైందని ఆయనను అడిగింది. నామినేషన్ కేంద్రానికి చేరుకునే ముందు ఒక కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు పలువురిని కలివాల్సి వచ్చిందని ఆయన తెలిపారు. కాలేజీ రోజుల్లో తాను రన్నర్ అని ఇప్పుడు అది ఉపయోగపడిందని చెప్పారు. మరోవైపు నామినేషన్ కేంద్రం వద్దకు ఆయన, ఇతర బీజేపీ నేతలు పరు గులు తీసిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## హ్యాట్రిక్‌కోసం అభిషేక్ బెనర్జీ డైమండ్ హార్బర్ నుంచే పోటీ

**కోలకత్తా,మే 8:**దేశంలో ఇప్పటికే మూడు దశల్లో లోక్‌సభ ఎన్నికలు పూర్తయ్యాయి. ఇంకా నాలుగు దశల్లో వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు జరగాల్సి ఉంది. ఈ తరుణంలో తృణమూల్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి'అభిషేక్ బెనర్జీ' పశ్చిమ బెంగాల్‌లోని సౌత్ 24 పరగణాస్‌లోని డైమండ్ హార్బర్ లోక్‌సభ నియోజక వర్గం నుంచి పోటీ చేయడానికి తన నామిషేషన్ పత్రాలు దాఖలు చేశారు. అభిషేక్ బెనర్జీడైమండ్ హార్బర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేయ డం ఇది వరుసగా మూడోసారి. నామినేషన్ దాఖలు చేయడానికి ఈయన కాళీఘాట్ నుంచి నడిచి ..అలీపూర్ జిల్లా కలెక్టర్ ఆఫీ సులో తన నామినేషన్ పత్రాలను సమర్పిం చారు. నామినేషన్ దాఖలు చేసిన తరువాత



తృణమూల్ కాంగ్రెసక్ష్ అఖిల భారత ప్రధాన కార్యదర్శి'అభిషేక్ బెనర్జీ' మాట్లాడుతూ డైమండ్ హార్బర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి హ్యాట్రిక్ సాధించడంపై పేర్కొన్నారు. రాష్ట్రంలోఈ నియోజకవర్గాన్ని నెంబర్ 1 స్థానానికి తీసుకురావడమే తన లక్ష్యమని అన్నారు.

## చెత్తకుప్పలో ఓటరు గుర్తింపుకార్డులు

### మహారాష్ట్రలోని జల్నాలో సంచలనం


**ముంబయి, మే 10:** ఏడువిడతలుగా దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న తరుణంలో మహారాష్ట్రలోని జల్నాలో ఓటరు గుర్తింపు కార్డులు చెత్తకుప్పలో పడి ఉండటం సం చలనం కలిగించింది. కుప్పలుకుప్పలుగా చెత్తకుప్పలో ఉన్న ఓటర్ ఐడి కార్డులను స్థాని కులు గుర్తించి వెంటనే జిల్లా అధికారులకు సమాచారం ఇచ్చారు. మహారాష్ట్రలోని జల్నా లో శుక్రవారం ఈ సంఘటన వెలుగు చూ సింది. చెత్తకుప్పలో ఓటర్ ఐడిలపై విచా రణకు ఆదేశించామని జిల్లాఎన్నికల అదికారి కలెక్టర్ కృష్ణకాంత్ పంచాల్ వెల్లడించారు. అయితే ఈ ఓటరు గుర్తింపు కార్డులన్నీ పాత వని,గడువు ముగిసిన ఓటరు ఐడి కార్డులుగా గుర్తించామన్నారు. దర్యాప్తుకొనసాగుతు న్నదని, ఎవరు ఇక్కడ పడేసారు? అన్న అం శంపై దర్యాప్తు సాగిస్తున్నట్లు తెలిపారు. ఈ ఓటర్ ఐడి అడ్రస్ ఉన్న చిరునామా ఆధా రంగా దర్యాప్తుచేస్తామని, ఈ ఓటర్లకు కొత్త ఓటరు కార్డులను ఎన్నికల సంఘం జారీ చేసిందన్నారు. ఈ ఓటర్ ఐడిలు ఇక్కడ పడ వేయడం వెనుక ఏదైనా ఉద్దేశ్యం ఉందా



వీటిని ఎక్కడినుంచి తీసుకువచ్చారన్న కోణంలోకూడా దర్యాప్తుచేస్తున్నామన్నారు. సంబంధిత వ్యక్తులను విచారించి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం తమ సబ్‌డివిజనల్ అధికారి ఈ కార్డులన్నింటినీ స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. మహారాష్ట్ర లోని పలు లోక్‌సభ స్థానాలకు నాలుగో విడతలో అంటే 13వ తేదీ పోలింగ్ జరుగ నున్నది. అలాంటి వేళ ఈ ఓటరు గుర్తింపు కార్డులు ఇలా చెత్తకుప్పలో స్థానికులు గుర్తిం చడం పట్ల సర్వత్రా భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

## ఫతేఘర్‌సాహిబ్ అభ్యర్థిని ప్రకటించిన బిజెపి

**చండీఘర్, మే 10:** దేశంలో మూడు విడతల ఎన్నికలు ముగి సాయి. ఇంకా నాలుగు విడ తల్లో పోలింగ్ జరగాల్సి ఉంది. ఈ తరు ణంలో బిజెపి పంజాబ్‌లోని ఫతేఘర్‌సాహిబ్ రిజర్వు పార్లమెం టరీ నియోజకవర్గం అభ్యర్థిని




ప్రకటించింది. పంజాబ్‌రాష్ట్ర సఫాయి కర్మ చారి కమిషన్‌ఛైర్మన్ అయిన గెజ్జారామ్ వాల్మీ కిని బిజెపి పంజాబ్‌లోని ఫతేఘర్‌సాహిబ్ రిజర్వుడు నియోజకవర్గం అభ్యర్థిగా ప్రకటిం చింది. దీనితో పంజాబ్‌లోని మొత్తం 13 లోక్ సభ స్థానాలకు ఆ పార్టీ ఇపుడు తన అభ్య ర్థులను ఎంపికచేసి పోటీకి దింపింది. గెజ్జా రామ్ వాల్మీకి పోటీ చేస్తున్న ఈ నియోజకవ ర్గంలో ఆప్‌కి చెందిన గురు ప్రీత్‌సింగ్ జీపీ, కాంగ్రెస్ పార్టీకిచెందిన అమర్‌సింగ్; శిరోమణి అకాలి దళ్ అభ్యర్థి విక్రమ్‌జీత్‌సింగ్ ఖల్సాలు పోటీ చేస్తున్నారు. ప్రస్తుతం ఫతేఘర్ సాహిబ్ స్థా నానికి కాంగ్రెస్ ఎంపి అమర్‌సింగ్ ప్రాతి నిధ్యం వహిస్తున్నారు.

## హర్యానాలో రాష్ట్రపతిపాలన తప్పదు..

### కాంగ్రెస్ కార్యదర్శి జైరామ్ రమేష్

**చండీఘర్, మే 10:** దేశంలో లోక్‌సభ ఎన్ని కలు జరుగుతున్న వేళ హర్యానాలో రాజకీయ సంక్షోభం నివారణకు రాష్ట్రపతి పాలన ఒక్కటేమార్గమని కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ అన్నారు. ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు మద్దతును ఉపసంహరించుకున్న తర్వాత హర్యానా ప్రభుత్వం మైనార్టీలో పడి పోయిందని, అందువల్ల తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాల్సిన అవసరం ఉందని, ఇదే అందుకు అనువైన సమయమని జైరామ్ రమేష్ అన్నారు. ఈనెల 7వ తేదీ ఎమ్మె ల్యేలు సోంబీర్ సంగ్వాన్, రణదీర్ గొల్లెన్, ధరంపాల్ గొండర్‌లు ఎన్నికల వేళ కాంగ్రెస్‌కు మద్దతివ్వాలనినిర్ణయించుకోవడంతో బిజెపి సర్కారు మెజార్టీ కోల్పోయింది. దీనితో తక్షణమే విశ్వాసపరీక్ష ఏర్పాటుచేయాలని లేదా రాష్ట్రపతి పాలన విధించాలని కాంగ్రెస్, ఇతర జెజెపి పార్టీలు డిమాండ్‌చేస్తున్నాయి.



ఈలోగానే దుష్యంత్ చౌతాలాకు చెందిన పార్టీ నుంచి నలుగురు ఎమ్మెల్యేలు బిజెపి తోటచ్‌ లోకి వెళ్లారన్న సమాచారం ఇపుడు నాయి బ్‌సింగ్ సైనీ మైనార్టీ ప్రభుత్వాన్ని గట్టెక్కిం చేందుకు బిజెపి నడుంబిగించిందని తెలు స్తోంది. ఏది ఎలా ఉన్నా ప్రస్తుతపరిస్థితుల్లో హర్యానాలో రాష్ట్రపతి పాలన విధించాల్సిన సమయం వచ్చిందని జైరామ్‌రమేష్ చేసిన వ్యాఖ్యలు ఇపుడు రాష్ట్రంలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.

## రెండోరోజు ఎప్‌సెట్..

# ఇంజినీరింగ్ పరీక్షలకు 94శాతం హాజరు

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:**రాష్ట్రంలోని ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఈఏపీ సెట్-2024కి సంబంధించిన పరీక్షల్లో భాగంగా ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న పరీక్షలు రెండో రోజు కొనసాగాయి. రెండోరోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్టు ఎప్ సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్, కో కన్వీనర్ ప్రొఫెసర్ విజయ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేటి(శనివారం)తో ఎప్ సెట్ పరీక్షలు ముగియనున్నాయి. తెలంగాణతోపాటు ఏపీలో కూడా ఈఏపీ సెట్-2024 పరీక్షలు కొనసాగుతున్నాయి. శుక్రవారం జరిగిన పరీక్షలకి 94 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈఏపీ సెట్-2024కి ఇంజనీరింగ్‌కి సంబంధించి 2,55,158 దరఖాస్తులు రాగా.. అగ్రికల్చర్, ఫార్మసీకి 99,890 దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 3,55,393 దరఖాస్తులు వచ్చాయి. ఇంజనీరింగ్‌ను 166 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. గత ఏడాది కంటే 50 వేలకి పైగా దరఖాస్తులు పెరగడంతో గతం కంటే 20 కేంద్రాలను అధికంగా ఏర్పాటు చేశారు. ఇంజనీరింగ్‌కి తెలంగాణ నుంచి 2,06,472 మంది ఏపీ నుంచి 49,071 మంది దరఖాస్తు చేసుకున్నారు. శుక్రవారం ప్రారంభమైన ఇంజనీరింగ్ పరీక్షకి ఉదయం సెషన్‌లో తెలంగాణ నుంచి 41,138 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 39,081 మంది హాజరు కాగా.. ఏపీలో 9852 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 9016 మంది హాజరయ్యారు. రెండో సెషన్‌లో తెలంగాణ నుంచి 41,138 మందికి గానూ 39,251 మంది హాజరు కాగా.. ఏపీలో 9849 మందికి గానూ 9067 మంది హాజరయ్యారు. మొత్తంగా రెండో సెషన్‌లో 50,987 మందికి గానూ 48,318 మంది హాజరయ్యారు. రెండో సెషన్‌కి 94.8 శాతం మంది హాజరయ్యారు.

## 20 నుంచి టూరిజం సదస్సు

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త :** సినిమా, వెడ్డింగ్, హాస్పిటాలిటీ రంగాలకు సంబంధించి ఇన్నోవేటివ్ కన్వర్జెన్స్‌తో కూడిన ఎక్స్ పీరియంటల్ టూరిజం కాంక్లేవ్ 2024 హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో జరుగనుంది. ఈనెల 20 నుంచి మూడు రోజుల పాటు జరుగనున్న ఈ సదస్సులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతినిధులు హాజరవుతారు. ఈ కాంక్లేవ్‌ను రాష్ట్రంలో టూరిజం అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర పర్యాటక శాఖ, తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ సంయుక్తంగా నిర్వ హిస్తున్నాయి.

## మోడల్ స్కూళ్లలో ఇంటర్ అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానం

### 25వరకు ఆన్‌లైన్‌లో అవకాశం

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:**రాష్ట్రంలోని మోడల్ స్కూల్స్‌లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకు దరఖా స్తులను ఆహ్వానించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఈ నెల 25 వరకు స్వీకరించనున్నట్టు మోడల్ స్కూల్స్ అడిషనల్ డైరక్టర్ ఎస్ శ్రీనివాసచారి శుక్రవారం తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో 2024-25 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంగ్లీష్ మీడియంలో ఇంటర్ విద్యను కొనసాగించనున్నట్టు స్పష్టం చేశారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ నెల 25లోపుగా మొదటి విడత అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంటర్‌లో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూపుల్లో అడ్మిషన్లు ఇవ్వనున్నట్టు ప్రకటించారు.

# సెక్రటేరియట్‌లో గుండెపోటుతో ఉద్యోగి మృతి

### స్పెషల్ సిఎస్ ఆఫీస్ ముందు ఉద్యోగుల బైఠాయింపు

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** తెలంగాణ సచివాలయంలో పని చేస్తున్న ఉద్యోగి ఒకరు గుండె పోటుతో ప్రాణాలు కోల్పోయారు. అయితే వేధింపులు భరించ లేక సదరు ఉద్యోగి గుండె పోటుకు గురయ్యారని తోటి ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఉద్యోగుల కథనం ప్రకారం సెక్రటేరియట్‌లోని కార్మిక, ఉపాధి కల్పన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఐ.రాణికుముదిని వద్ద పీఏగా రాహుల్ అనే ఉద్యోగి పనిచేస్తున్నారు. గత కొన్ని రోజులుగా పని ప్రదేశంలో రాహుల్‌ను ఇబ్బందులకు గురి అవుతున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఒత్తిడి, ఇబ్బందులు తట్టుకోలేక గుండె పోటుకు గురయ్యారని ఉద్యోగులు అంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక సీఎస్ కార్యాలయం ముందు సచివాలయ ఉద్యోగులు పలువురు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. మృతి చెందిన రాహుల్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సెక్రటేరియట్‌లో మీరు చాలా సీనియర్ ఆఫీసర్ అని... ఆ వయసులో మేము మీకు చెప్పాల్సిన అవసరం రాకూడదని... మా తల్లి వయసు మీకు ఉంటుంది. ఇకైనా మారాలని లేకుంటే పర్యవసానాలు మరో రకంగా ఉంటాయని సదరు ఆఫీసర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పురానాపూల్‌కు చెందిన 33 ఏళ్ల రాహుల్... కార్మిక,ఉపాధి కల్పన శాఖ పేషీలో ఔట్ సోర్స్ కింద 11 ఏళ్లుగా పనిచేస్తున్నారు. ఈ నెల 7వ తేదీన మధ్యాహ్నం రాహుల్ అకస్మాత్తుగా కిందపడిపోవడంతో అతడిని హుటాహుటీన నిమ్స్‌కు తరలించారు. అక్కడి వైద్యులు హార్ట్ సర్జరీతో పాటు డయాలసిస్ చేశారు. అబ్జర్వేషన్‌లో ఉంచగా 9న రాత్రి 9 గంటలకు రాహుల్ మరణించారు.

# ప్రాణాలు తీసిన అక్రమ సంబంధం

### భార్యను చంపి ఆత్మహత్య చేసుకున్న భర్త

**బిజినేపల్లి, మే 10, ప్రభాతవార్త :** భార్య ప్రవర్తన ఆ కుటుంబం పట్ల శాపంగా మారింది. వివాహేతర సంబంధం భార్యను చంపి భర్త ఆత్మహత్య చేసుకునే దాకా తీసుకెళ్లిన ఘటన మంగనూరులో శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగనూరుకు చెందిన సంఘనమోని వెంకటయ్య (45), తారకమ్మ (34) రెండో భార్యగా వివాహం కాగా, వీరికి ఇద్దరు పిల్లలున్నారు. తారకమ్మ అదే గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకోవడంతో పద్ధతి మార్చుకోవాలని భర్త పలుమార్లు హెచ్చరించినట్లు వివరించారు. పెద్దల సమక్షంలో సైతం పంచాయితీ పెట్టినా ప్రవర్తనలో ఆమె మార్పు రాలేదని ఫిర్యాదులో మృతుడు వెంకటయ్య సోదరుడు రామాంజనేయులు తెలిపారు. శుక్రవారం తెల్లవారు జామున సొంతింటిలో గాఢ నిద్రలో ఉన్న తారకమ్మను.. వెంకటయ్య బండకేసి మోదడంతో తలపగిలి అక్కడి కక్కడే మృతి చెందినట్లు తెలిపారు. అయితే భార్య మృతి చెందడంతో ఆందోళనకు గురై గ్రామ సమీపంలోని కరణం తోటవద్ద చెట్టుకు ఉరేసుకుని వెంకటయ్య ఆత్మహత్య చేసుకున్నట్లు వివరించారు. ఈ సంఘటనపై స్థానికులు, కుటుంబీకులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు విచారణ జరిపి మృతదేహాలను నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలిం చారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై నాగశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ సంఘటనతో మరో భార్య, నలుగురు పిల్లలు అనాథలుగా మారారు.

# భైంసాలో కెటిఆర్‌పై టమాటాలు విసిరిన ఘటన 23 మంది అరెస్ట్ : నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 10:** నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో గురువారం రాత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కెటిఆర్ రోడ్‌షోలో ఉద్రిక్త చోటు చేసుకున్న ఘటనలో 23 మందిని అరెస్ట్ చేసినట్లు నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల పేర్కొన్నారు. కెటిఆర్ ఘటనపై భైంసా పట్టణంలోని ఏఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గురువారం రాత్రి కెటిఆర్ ఎన్నికల ప్రచార సమయంలో ఉద్రిక్తతకు దారి తీసిన ఘటనలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయని ఎస్పీ తెలిపారు. కారకులైన వ్యక్తులను సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించి, అరెస్ట్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. పట్టణంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. నిందితులందరినీ నిర్మల్ న్యాయస్థానానికి పంపించి, అక్కడి నుంచి ఆదిలాబాద్ కారాగారానికి తరలించినట్లు తెలిపారు. అసలు జరిగింది ఏమిటంటే.. కెటిఆర్ గురువారం సాయంత్రం నిర్మల్ జిల్లా భైంసాలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. పట్టణంలోని పాత చెక్‌పోస్ట్ కార్యాలయం కూడలి వద్ద కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఆ సమయంలో కొందరు కెటిఆర్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఆయన వాహనంపై వెళ్లే ప్రయత్నం చేశారు. పోలీసులు వారిని నిలువరించడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కెటిఆర్ ప్రసంగిస్తుండగా.. కొందరు విసిరిన ఉల్లిగడ్డలు, టమాటాలు.. ప్రచారవాహనం సమీపంలో కిందపడ్డాయి.పోలీసుల తీరుపై కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీటింగ్ పూర్తయిన తర్వాత ఆందోళనకారులను పోలీసులు చెదరగొట్టారు.

# టాస్క్‌ఫోర్స్‌కు పట్టుబడిన డ్రగ్స్‌స్మగ్లర్లు

### కొకైన్, ఎండిఎంఎ జప్తు

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** జల్సా జీవితాలకు అలవాటు పడ్డ ముగ్గురు యువకులు డ్రగ్స్ స్మగ్లర్లుగా మారి జైలు పాలైన ఉదంతమిది. ముగ్గురు స్మగ్లర్లలో ఇద్దరు సొంత అన్నదమ్ములు కాగా మరో యువకుడు స్నేహితుడు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి కొకైన్‌తో పాటు ఎండిఎంఎ మాత్రలను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రష్మీ పెరుమాళ్ శుక్రవారం మీడియాకు వెల్లడించారు. నిజామాబాద్‌కు చెందిన అబ్బుల సాయి శరత్ (25), ఇతని తమ్ముడు అబ్బుల శ్రవణ్ (23) కొన్నేళ్ల క్రితం హైదరాబాద్‌కు వలసవచ్చి బేగంపేట్‌లో వుంటూ బంజారాహిల్స్‌లో లిటిల్ ఇడ్లి పేరిట ఒక రెస్టారెంట్‌ను ఏర్పాటు చేశారు. దీనిని సాయి కిరణ్ అనే వ్యక్తి నిర్వహిస్తున్నాడు. కాగా శరత్ ప్రేమలో విఫలమై మద్యానికి, డ్రగ్స్‌కు బానిసగా మారి, చివరకు మాదకద్రవ్యాల స్మగ్లర్‌గా అవతారం ఎత్తాడు.
ఈ క్రమంలో ఇతని సోదరుడు శ్రవణ్‌తో పాటు యూసుఫ్‌గూడకు చెందిన శ్రీనివాస్ రిషబ్ (27) అనే యువకుడి సహాయం కూడా తీసుకున్నాడు. కాగా శరత్ ము ంబాయిలో తనకు తెలిసిన మరో స్మగ్లర్ నుంచి కొకైన్‌తో పాటు ఎంఎండిఎ సహా ఇంకొన్ని రకాల మాదకద్రవ్యాలను కొరియర్ ద్వారా తెప్పించి వాటిని హైదరాబాద్ కు తరలించి ఇక్కడ డ్రగ్స్ బానిసలకు ఎక్కువ ధరకు అమ్ముతు దండిగా సంపాదించసాగాడు. కొరియర్‌లో వచ్చే డ్రగ్స్ ఎవరికి అనుమానం రాకుండా శరత్ జాగ్రత్త పడేవాడు. శరత్‌కు అతని సోదరుడు శ్రవణ్‌తో పాటు రిషబ్ సహకరించసాగారు. ఈ ముగ్గురు మాదకద్రవ్యాలను జలవిహార్ వద్ద అమ్ముతున్నారు. కాగా వీరి గోల్‌మాల్ పై పక్కా సమాచారం అందుకున్న తూర్పు మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం రాత్రి జల విహార్ వద్ద నిఘా వుంచగా ముగ్గురు స్మగ్లర్లు 11.34 గ్రాముల కొకైన్, 3.66 గ్రాముల ఎండిఎం ఎతో రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయారు. పట్టుబడ్డ నిందితులను, డ్రగ్స్‌తో పాటు తదుపరి విచారణ నిమిత్తం లేక్ పోలీసులకు అప్పగించారు. కాగా ఈ కేసులో నిందితుడుగా వున్న రిషబ్ గతంలో ఒకసారి ఎస్ఆర్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో డ్రగ్స్ కేసులో అరెస్టయ్యాడు.


भारत सरकार
कारपोरेट कार्य मंत्रालय
त्वरित कॉर्पोरेट समापन प्रसंस्करण केंद्र (सी-पेस),
आई.आई.सी.ए. बिल्डिंग, 7वी मंज़िल,
प्लाट P-6,7,8, से.-5, आई.एम.टी. मानेसर, गुडगाँव,
हरियाणा - 122050.
Email: roc.cpace@mca.gov.in

सत्यमेव जयते

భారత ప్రభుత్వం
కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ యాక్సిలరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్ (C-PACE)
IICA బిల్డింగ్, 7వ అంతస్తు, ప్లాట్ 6,7,8, సెక్టార్-5 , IMT మనేసార్
గుర్‌గావ్, హర్యానా- 122050
ఇ మెయిల్: roc.cpace@mca.gov.in

ఫారం నం. STK-6
బహిరంగ ప్రకటన

(2013, కంపెనీల చట్టం యొక్క సెక్షన్ 248 యొక్క ఉప సెక్షన్(4) మరియు ఉప-సెక్షన్ (2) కు అనుసరించి మరియు కంపెనీల యొక్క నిబంధన7 (కంపెనీల యొక్క రిజిస్టర్ నుండి కంపెనీల యొక్క పేర్ల తొలగింపు) నిబంధనలు, 2016)

బహిరంగ ప్రకటన: ROC/C-PACE/STK-2/248(2)/2024-25/30 — తేది: 29.04.2024

రిఫరెన్స్:

1) కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 248 క్రింద తెలంగాణ రాష్ట్రంలోని కంపెనీలు (209) యొక్క పేర్ల తొలగింపు లేదా కొట్టివేయడం విషయంలో. వాటికి సంబంధించి

| | SRN | CIN | కంపెనీ పేరు |
|---|---|---|---|
| 1 | AA7240174 | U72900TG2022PTC161094 | CTRLDOT సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 2 | AA7316128 | U79110TS2023PTC173771 | కోరల్ స్పేస్ టూర్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 3 | AA7232476 | U62099TS2023PTC170891 | రుద్రాక్ష డిజిటల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 4 | AA7224668 | U74910TG2021OPC154984 | HIREUR ఎక్స్‌పెర్ట్ మ్యేన్‌పవర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 5 | AA7261521 | U29100TG2021PTC153578 | బెన్లీ ఇంజినీరింగ్ అండ్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 6 | AA7245751 | U72900TG2021PTC152228 | స్మార్ట్ క్లౌడ్4U ప్రైవేట్ లిమిటెడ్ |
| 7 | AA7261265 | U72900TG2021PTC152187 | బెడ్‌రాక్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 8 | AA7010915 | U74910TG2019OPC135696 | డ్రీమ్ సాకార్ కన్సల్టింగ్ (OPC) ప్రైవేట్ లిమిటెడ్ |
| 9 | AA7053418 | U01100TG2019PTC133603 | ల్యాండ్ విర్ట్స్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 10 | AA7189233 | U74900TG2015PTC097378 | గల్లీహంట్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 11 | AA7211173 | U72200TG2012PTC083980 | SRK గ్రీన్ ఐపోర్టల్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 12 | AA7244535 | U27109TG1999PTC031355 | అంబికా స్టీల్ ఉద్యోగ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 13 | AA7182770 | U72900TG2021PTC155546 | థింక్ డీప్ ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 14 | AA7023542 | U74999TG2020PTC143177 | CKM విజిల్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 15 | AA6976669 | U85300TG2019PTC130536 | సనాతన హెల్త్‌కేర్ అండ్ ఎడ్యూకేషనల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 16 | AA6975900 | U74999TG2019PTC130600 | AIC-V క్యూబ్ ఇన్‌క్యూబేటర్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 17 | AA7218339 | U15400TG2020PTC144570 | అలోస్తాన్ డైరీ & ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 18 | AA7143433 | U72501TG2019PTC133967 | సింటిలియో ఇన్నొవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 19 | AA7109977 | U74999TG2019PTC130882 | కటిక్లైన్ అడ్వైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 20 | AA7164695 | U72900TG2019PTC131811 | సెంట్రోపి ఎనలిటిక్స్ అండ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 21 | AA7126800 | U74999TG2018PTC125698 | అకాడ్రి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 22 | AA7048335 | U72900TG2018PTC125965 | న్యూలో సాఫ్ట్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ |
| 23 | AA7154713 | U45309TG2016PTC109963 | ద్వారకా శ్రీనివాస కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 24 | AA7119921 | U52190TG2015PTC097160 | GB షాపింగ్ సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 25 | AA7235067 | U28133TG2012PTC082796 | ఎక్లిప్టిక్ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 26 | AA7035808 | U29219TG1995PTC021092 | VIF ఎయిర్‌వే స్పేర్ పార్ట్స్ అండ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 27 | AA7150304 | U80904TG2002PTC038971 | డెక్కన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ జెమ్ అండ్ జ్యూయల్లరీ ప్రైవేట్ లిమిటెడ్ |
| 28 | AA7003523 | U86909TS2023OPC176037 | స్వస్తిర్భవతు (OPC) ప్రైవేట్ లిమిటెడ్ |
| 29 | AA6975794 | U62099TS2023PTC176502 | ప్రొస్విఫ్ట్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 30 | AA7171008 | U70102TG1999PTC030901 | భాంధవి రియల్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 31 | AA7111560 | U45200TG2005PTC048422 | గ్రోవెల్ షెల్టర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ |
| 32 | AA7114674 | U01222TG2005PTC047818 | ఇథమ్స్ అడ్వర్టైజింగ్ |
| 33 | AA7039664 | U72900TG2022PTC167911 | EBTESAM ఐటి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 34 | AA6996587 | U63030TG2022PTC167334 | MSH లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 35 | AA7021703 | U74999TG2022PTC162560 | శ్రీనిధి బిజినెస్ సెల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 36 | AA7035499 | U72900TG2021PTC148538 | ప్రొటోనుల్ల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 37 | AA7025289 | U72900TG2021PTC152911 | దేవస్థాన్ ఇన్నొవేటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 38 | AA6869178 | U15100TG2020PTC141812 | మీట్ జాయ్ అగ్రో ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 39 | AA6997170 | U25209TG2019PTC136349 | విష్ రాజ్ పేకేజింగ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 40 | AA7033782 | U85499TG2007PTC136893 | కుసుమ ప్రైవేట్ లిమిటెడ్ |
| 41 | AA6927375 | U24110TG2018PTC128785 | BJ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 42 | AA6993534 | U74999TG2018PTC126530 | ఎక్స్‌పెర్షియా ఎగ్జిమ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 43 | AA6977301 | U45309TG2018PTC122167 | SCI ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ |
| 44 | AA6924377 | U74999TG2018PTC122269 | ట్రెంచ్ రూమ్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 45 | AA7044599 | U50500TG2017PTC118954 | జకాన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 46 | AA6772095 | U24290TG2016PTC111525 | VMR ల్యాబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 47 | AA7038185 | U80904TG2017PTC114382 | ఫ్యాబులినస్ లెర్నింగ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 48 | AA6965770 | U51909TG2012PTC083089 | ఇంపెక్కబుల్ ఎంటర్ ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 49 | AA6868068 | U05004TG2011PTC073649 | మినర్వా అక్వా ప్రైవేట్ లిమిటెడ్ |
| 50 | AA6901970 | U01119TG2011PTC072346 | మోహన్ యాగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 51 | AA7032384 | U45200TG2008PTC059928 | ఆమని కనస్ట్రక్షన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ |
| 52 | AA6921481 | U74999TG2007PTC055052 | మీనార్ హీట్ ట్రాన్స్‌ఫర్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 53 | AA6868622 | U80220TG2005PTC046906 | మినర్వా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రొఫెషనల్ స్టడీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 54 | AA7032555 | U64203TG2004PTC043559 | KRG టెలికాం ప్రైవేట్ లిమిటెడ్ |
| 55 | AA6792738 | U22120TG1993PTC016099 | ESSKAYSON పబ్లిషర్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 56 | AA7056538 | U59121TS2023PTC178182 | JD ఆర్ట్స్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 57 | AA6878994 | U51909TG2022PTC166023 | రుబీస్ N ఎమెరాల్డ్స్ ఎంటర్ ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 58 | AA7034632 | U72900TG2022PTC162630 | TYME పేమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 59 | AA6992782 | U72900TG2022PTC165436 | MORTL గేమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 60 | AA7021647 | U45309TG2021PTC149953 | ఆర్కియవటి డెవలపెర్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 61 | AA6828436 | U51909TG2021PTC151932 | GDL ఇ-కామర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ |
| 62 | AA7081146 | U45201TG2021PTC147892 | GNYAATA ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ |
| 63 | AA6955094 | U85300TG2020PTC143533 | జెన్సిక్స్ ఎలక్ట్రిక్ & IOT సొల్యూషన్స్ |
| 64 | AA6991815 | U72900TG2020PTC144330 | యులుకా ఇన్నొవేటివ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 65 | AA6982835 | U85100TG2020PTC141528 | ప్రజ్వేథా లైఫ్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 66 | AA6929368 | U14299TG2019PTC132699 | రవికాంత్ మైనింగ్ అండ్ ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 67 | AA6921372 | U40300TG2018PTC122598 | ARSIKERE సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 68 | AA6998154 | U72900TG2017PTC118138 | సహస్ర సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 69 | AA7079127 | U74999TG2016PTC111123 | లయా కార్పొసాల్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 70 | AA7178161 | U74909TS2023PTC175401 | QLPPI రివ్యూ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 71 | AA7183454 | U74209TS2023PTC175107 | హనీ టొట్ స్టూడియోస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 72 | AA7209970 | U85110TG2022PTC167832 | MJR మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 73 | AA7144819 | U01122TG2022PTC167629 | OFT ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ |
| 74 | AA7059620 | U52392TG2022PTC161709 | వైజ్ ఇన్ఫో సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 75 | AA7180369 | U72901TG2022PTC161560 | V స్టోర్ హబ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 76 | AA7216353 | U37200TG2022PTC159181 | రీ సైక్లోమేనియా ప్రైవేట్ లిమిటెడ్ |
| 77 | AA7162444 | U19110TG2021PTC155667 | యాంటిలోప్ లెదర్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 78 | AA7211912 | U24299TG2021PTC150342 | అశ్విత డ్రగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 79 | AA7090882 | U73200TG2021OPC151248 | పెర్మా ఫ్రైడ్ (OPC) ప్రైవేట్ లిమిటెడ్ |
| 80 | AA7091090 | U51909TG2021PTC147709 | GP ఫార్మాకెమ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 81 | AA7204674 | U52609TG2020PTC143336 | ఆల్ ఎబౌట్ స్కిన్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 82 | AA7067162 | U52399TG2020PTC146735 | రౌవిన్ హుడ్ ఇ-కామర్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 83 | AA6875481 | U17117TG2020PTC144315 | శ్రేష్ఠ ఫ్యాషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 84 | AA7210446 | U33100TG2019PTC137918 | విర్ చౌ డివైజస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 85 | AA7011684 | U72900TG2020PTC138733 | ఫ్యూచర్ డికోడ్ టెక్నో ఇంజనీరింగ్ & కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 86 | AA7113696 | U74999TG2020PTC140365 | ప్యాట్రన్ HR సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 87 | AA7213698 | U72900TG2020PTC139931 | మీట్ డిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 88 | AA7077971 | U74999TG2018PTC128091 | ఎల్యూర్ డెంటల్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 89 | AA7052822 | U74999TG2018PTC125421 | మార్కో మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 90 | AA7207065 | U66000TG2016PTC112306 | ఉత్తమ ఇన్సూరెన్స్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 91 | AA7110710 | U72900TG2017FTC116897 | సోల్ ఫైస్ రీసర్చి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ |
| 92 | AA7109355 | U72200TG2012PTC079115 | రామ్ ACESYNERGI సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 93 | AA7092289 | U72200TG2015PTC101355 | మీట్ ఇన్‌ట్రో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 94 | AA7081139 | U45209TG2015PTC097333 | హోమ్ ఫిక్స్ టెక్నాలజీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ |
| 95 | AA7182953 | U74999TG2012PTC081905 | మాణిక్యా విన్‌బోల్డ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 96 | AA7186505 | U15400TG2012PTC080771 | శాస్తా మెగా ఫుడ్ పార్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 97 | AA7198277 | U80301TG2011PTC073272 | ఇ-ప్లస్ లెర్నింగ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 98 | AA7186907 | U45209TG2010PTC070436 | సౌత్ ఇండియా ఇంజినీర్స్ ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 99 | AA7161439 | U74999TG2009PTC062865 | HAH IMPEX ప్రైవేట్ లిమిటెడ్ |
| 100 | AA7181145 | U72901TG2006PTC050955 | HFC అండ్ బ్రాడ్‌బ్యాండ్ టెక్నాలజీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ |
| 101 | AA7211339 | U74300TG2007PTC052670 | KVR కమర్షియల్స్ అండ్ స్పేసెస్ ప్రైవేట్ లిమిటెడ్ |

# మిర్యాలగూడలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కొత్తషోరూమ్ ప్రారంభం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 10:** అంతర్జాతీయ అభరణాల వ్యాపారంలో ప్రముఖ వ్యాపార సంస్థగా ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తమ సరికొత్త షోరూమును మిర్యాలగూడలో ప్రారంభించింది. 2500 చదరపు అడుగుల విస్తీర్ణంలో అద్భుతంగా తీర్చిదిద్దిన ఈ షోరూమ్, నగరంలోని ఆభరణాల ప్రియులకు ప్రపంచ స్థాయి జ్యువెలరీ షాపింగ్ అనుభూతిని అందిస్తుంది. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి రిబ్బన్ కటింగ్ వేడుకను 2024 మే 9న తేదిన నిర్వహించగా, ఈ కార్యక్రమానికి నగర ప్రముఖులు, విలువైన మా వినియోగదారులు, మలబార్ మేనేజ్‌మెంట్ టీమ్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణలో ఇది 21వ షోరూమ్. మలబార్ గ్రూప్ ఛైర్మన్ ఎంపి అహమ్మద్ తమ ఆనందాన్ని పంచుకుంటూ మిర్యాలగూడ ప్రజలకు మా అత్యద్భుతమైన ఆభరణాల సేకరణలు, ప్రపంచ స్థాయి షాపింగ్ అనుభూతిని అందించడం పట్ల మేమెంతో సంతోషిస్తున్నామన్నారు. అత్యుత్తమ డిజైన్లు, హస్తకళా ప్రావీణ్యంతో మలిచిన విభిన్నమైన మలబార్ బ్రాండ్స్ విస్తృత శ్రేణి ఆభరణాలు మా సరికొత్త షోరూములో కష్టమర్లకు అందుబాటులో ఉంటాయని హామీ ఇస్తున్నామన్నారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వినియోగదారులకు బంగారు ఆభరణాల తరుగు చార్జీలపై 25శాతం వరకు తగ్గింపు, వజ్రాభరణాల వజ్రాల విలువపై 25శాతం వరకు తగ్గింపు పొందవచ్చునని తెలిపారు. మే 12 వరకు మాత్రమే ఆ ఆఫర్లు ఉంటాయని వెల్లడించారు.

# మారుతి సుజికీ వారి ఎపిక్ న్యూ స్విఫ్ట్‌కార్ లాంచ్




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 10:**మారుతి సుజుకీ కార్ వారి డీలరైన వరున్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎపిక్ న్యూ స్విఫ్ట్ కార్‌ను శుక్రవారం సాయంత్రం కొంపల్లి షోరూమ్‌లో లాంచ్ చేశారు. ప్రముఖ సినీ నటి హెబా పటేల్ ఈ ఎపిక్ న్యూ స్విఫ్ట్ కార్‌ను ఆవిష్కరించారు. ఈ ఎపిక్ న్యూ స్విఫ్ట్ కారు కొత్త జె సిరీస్ ఇంజన్‌తో కూడి ఉంది. ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల ఎంఎస్ఐఎల్ రీజినల్ మేనేజర్ బిక్రమ్ సతపతి, జనరల్ మేనేజర్ కృష్ణకుమార్, ఏజీఎం శ్రీకాంత్, వరుణ్ మోటార్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిలు

## 21 రోజులు మంజూరు చేసిన సుప్రీంకోర్టు

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయి నెలన్నరకుపైగా తీహార్‌జైల్లో వున్న ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు పార్లమెంట్ ఎన్నికలవేళ భారీ ఊరట లభించింది. కేజ్రీవాల్‌కు 21 రోజుల మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ శుక్రవారం సుప్రీంకోర్టు కీలక ఆ దేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా ఇడి అధికారులు అభ్యంతరం తెలపగా సుప్రీం ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది.
పార్లమెంట్ ఎన్నికల సమయం లో గత మార్చి నెల 21న అరెస్టయిన ఆప్ అధినేత, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ తమ పార్టీ తరపున ఎన్నికల్లో ప్రచారం చేసేందుకు ఎట్టకేలకు అవకాశం దక్కింది. లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్ ప్రధాన నిందితుడని, ఈ కేసు విచారణ కీలక దశలో వున్నందున ఆయనకు ఎలాంటి బెయిల్ ఇవ్వరాదని ఇడి అధికారులు కోర్టును కోరారు. అయితే కేజ్రీవాల్ తరపు న్యాయవాది అ భిషేక్ సింఘ్వీ దీనిని వ్యతిరేకించడంతో పాటు ఇడి అధికారులు అనవసర ఊహాగానాలు చేస్తు న్నారని మండిపడ్డారు. శుక్రవారం మధ్యాహ్నం కేజ్రీవాల్‌కు 21 రోజుల మధ్యంతర బెయిల్ ఇస్తూ సుప్రీం కోర్టు తన నిర్ణయాన్ని ప్రకటించింది. అయితే సుప్రీం కోర్టు తీర్పుపై ఈడీ అధికారులు మరోసారి అభ్యంతరం తెలిపారు. అయితే ఈడీ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేయడంపై సుప్రీం కోర్టు అసహనం వ్యక్తంచేసింది. కాగా శుక్రవారం రాత్రి ఏడు గంటల సమ యంలో ఆయన తీహార్ జైలు నుంచి విడుదల య్యారు. ఈ సందర్భంగా ఆప్ నేతలు కేజ్రీవాల్‌కు ఘన స్వాగతం పలికి ఊరేగింపుగా ఆప్ కార్యాలయానికి తీసుకువెళ్లారు.

# టిఎస్ఆర్‌జెసి సెట్-2024 మార్కులు విడుదల

## వెబ్‌సైట్‌లో మార్కుల వివరాలు

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:**రాష్ట్రంలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన టీఎస్ఆర్‌జేసీ సెట్-2024 పరీక్షకి సంబంధించి విద్యార్థుల మార్కులను శుక్రవారం వెల్లడించినట్టు గురుకుల సొసైటీ కార్యదర్శి రమణ కుమార్ తెలిపారు. ఏప్రిల్ 21న ప్రవేశ పరీక్షను నిర్వహించగా.. పరీక్షకి 84 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. 2024-25 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం టీఎస్ఆర్‌జేసీ సెట్-2024ని ఏప్రిల్ 21న రాష్ట్రంలోని 12 కేంద్రాల్లో నిర్వహించారు. పరీక్షకి హాజరైన విద్యార్థుల మార్కులను టీఎస్ఆర్‌జేసీడీసీ.సీజీజీ.జీవోవి.ఇన్ వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. హాల్‌టికెట్ నంబర్, నమోదు చేసి మార్కులు తెలుసుకోవచ్చని కార్యదర్శి తెలిపారు. మెరిట్, రిజర్వేషన్ ప్రకారం ఎంపికైన విద్యార్థులకు రెండు, మూడు రోజుల్లో తెలియజేయబడుతుందని గురుకుల సొసైటీ కార్యదర్శి రమణ కుమార్ తెలిపారు.

# బతుకమ్మ చీరెల బకాయిలు

## రూ.100 కోట్లు విడుదలకు గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న బతుకమ్మ చీరల బకాయిలు నిమిత్తం మరో 100 కోట్ల రూపాయలను విడుదల చేస్తున్నట్లు రాష్ట్ర సర్కార్ ప్రకటించింది. గత ప్రభుత్వ హయంలో సిరిసిల్ల నేత కార్మికులకు బతుకమ్మ చీరల బకాయిలు కింద 270 కోట్ల రూపాయలకు పైగా పెండింగ్‌లో ఉంచింది. నేత కార్మికుల విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 50 కోట్ల రూపాయలను విడుదల చేసింది. ఇప్పుడు మరో 100 కోట్ల రూపాయల మేర పెండింగ్ బిల్లులను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది.

# రాష్ట్ర, దేశ భవిష్యత్ కోసం ఆలోచించి ఓటు వేయాలి

## బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్



సిద్దిపేట కార్నర్ సమావేశంలో గద పట్టుకున్న బీఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర, దేశ భవిష్యత్ కోసం అలోచించి ఓటు వేయాలని..అగమాగమై ఓటు వేయొద్దని బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్ పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పాత బస్టాండు అంబేద్కర్ సర్కిల్ వద్ద శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. మూడు పార్టీలు బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా మీ ముందు ఉన్నాయన్నారు. బిజెపి ఏనాడు పేదల కష్టాలను పట్టించుకోలేదని..పెట్టుబడి దారుల, కార్పోరేటర్ల కొమ్ము కాసిందన్నారు. మోడీ ప్రకటించిన ఏ పథకం రాలేదు..అంతా గ్యాస్ ట్రాస్ అన్నారు. బిజెపి పేదల పార్టీ కానే కాదన్నారు. బిజెపి అధికారంలోకి రాగానే నల్ల ధనాన్ని తీసుకవచ్చి ప్రతి పేదల ఖాతాలలో రూ.15 లక్షలు వేస్తామన్నా మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత వేశారని ప్రశ్నించారు. బిజెపి విద్వేషాన్ని నింపి దేశాన్ని విచ్ఛన్నం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. బిజెపి అధికారంలో ఉన్న 10 యేండ్ల కాలంలో ఒక్క మంచి పని కూడా చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ చేత గానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేస్తుందన్నారు. మూర్ఖత్వపు ముఖ్యమ ం త్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హామీలు, అభివృద్ధి కొనసాగాలంటే బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు ముస్తాబాద్ చౌరస్తా నుంచి పాత బస్టాండు అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ రోడ్ షో నిర్వహించారు.

# సిఎస్కేపై గుజరాత్ టైటాన్స్ అనూహ్య విజయం

## 35 పరుగుల తేడాతో సిఎస్కే ఓటమి

**అహ్మదాబాద్, మే 10:** ఐపిఎల్ 17వ సీజన్‌లో జరుగుతున్న మ్యాచ్‌లు హోరాహోరీగా సాగుతున్నాయి. 59వ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్‌కింగ్స్ జట్లమధ్య జరిగినపోటీ ఆసక్తిని రేకెత్తించింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 231 పరుగులుచేసింది. లక్ష్యసాధనలో చెన్నై తడబడింది. చివరి ఓవర్‌వరకూ విజయంకోసం పోరాడినా ఫలితం లేకపోయింది. 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 196 పరుగులుచేసిన చెన్నైజట్టు అనుకున్న లక్ష్యం సాధించలేకపోయింది. చివరకు గుజరాత్ టైటాన్స్ 35 పరుగుల తేడాతో చెన్నైపై విజయం సాధించింది. సొంతమైదానంలో గుజరాత్ బ్యాటర్లు కీలకపోరులో గర్జించారు. సాయిసుదర్శన్ 103, కెప్టెన్‌శుభ్‌మన్‌గిల్ 104 పరుగులుచేసిసెంచరీలతో చెలరేగిపోయారు. చెన్నై సూపర్‌కింగ్స్‌పై భారీ స్కోరు సాధించింది. నిర్ణీత ఓవర్లలో మూడు వికెట్లనష్టానికి 231 పరుగులుచేసి ఆల్‌రౌండ్‌ప్రతిభను చూపించింది. తొలి ఓ వర్‌నుంచే గిల్, సాయిలు బంతిపై పగపెంచుకున్నట్లే బౌండరీలతో హోరెత్తించారు. వీళ్లిద్దరి ఊచకోతకు సీఎస్కే బౌలర్లు కళ్లు తేలేసారు. సన్‌రైజర్స్ ఓపెనర్లనుచూసి స్ఫూర్తి పొందారా అన్నట్లుగా సాయిసుదర్శన్ 51 బంతుల్లో ఐఊదుఫోర్లు ఏడు సిక్సర్లతో 103 పరుగులుచేస్తే కెప్టెన్‌గిల్ 55 బంతుల్లో తొమ్మిది ఫోర్లు, ఆరు సిక్సులతో 104 పరుగులుచేసాడు. బౌలర్ మారినా బంతి టార్గెట్ బౌండరీయే అన్నట్లుగా సాగింది. 16 ఓవర్లకే జట్టు స్కోరు 200 పరుగులు దాటింది. సిమర్జిత్‌సింగ్ ఓవర్‌లో బౌండరీతో గిల్ సెంచరీ సాధించాడు. ఐపిఎల్‌లో ఆతడికి ఇది నాలుగోశతకం.

6వ పేజీ తరువాయి

| | | | |
|---|---|---|---|
| 102 | AA7149666 | U29195TG2004PTC042774 | ఆప్టో PAC ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ |
| 103 | AA7200462 | U28120TG1998PTC029543 | సిమ్‌టెక్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 104 | AA7036029 | U74210TG1995PTC021091 | VIF ఎయిర్‌వేస్ మెయిన్‌టెనర్స్ అండ్ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 105 | AA7036509 | U67190TG1995PTC021090 | VIF టూర్స్ అండ్ ట్రావెల్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 106 | AA7036167 | U55101TG1995PTC022189 | VIF హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 107 | AA7199646 | U22300TG2021PTC149528 | ARTSEE మీడియా ప్రైవేట్ లిమిటెడ్ |
| 108 | AA7182023 | U31909TG1993PTC015508 | ఈస్టన్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 109 | AA7126969 | U47222TS2023PTC177815 | ఇన్ఫిని లైఫ్ ఎంటర్ ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 110 | AA6996504 | U73100TS2023OPC178327 | ఎవేకెన్ డిజైన్స్ ఇంటర్నేషనల్ (OPC) ప్రైవేట్ లిమిటెడ్ |
| 111 | AA7159519 | U72900TG2022OPC169265 | టెక్లీఫంట్ సొల్యూషన్స్ (OPC) ప్రైవేట్ లిమిటెడ్ |
| 112 | AA7063208 | U72900TG2022PTC168582 | సెర్రీ సెర్వ్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 113 | AA7044427 | U51909TG2022PTC168568 | GNR న్యూట్రాస్యుటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 114 | AA7176771 | U63033TG2023PTC169945 | మెర్రెండ్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 115 | AA6896075 | U45309TG2022PTC168847 | వైజయంతి మాల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 116 | AA7055458 | U72200TG2022PTC162228 | PRIANDCHAY సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 117 | AA7163965 | U74999TG2022PTC160694 | కోచ్ ఫన్నల్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 118 | AA7167374 | U73100TG2022PTC161519 | పాయింట్స్‌పే టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 119 | AA7128193 | U45309TG2022PTC158554 | నెట్‌జీరో మొబిలిటీ ప్రైవేట్ లిమిటెడ్ |
| 120 | AA7002452 | U52190TG2022PTC159328 | రిపీట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 121 | AA7118398 | U15400TG2021PTC154943 | నర్చర్ ఫ్లెక్స్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 122 | AA6943710 | U45400TG2021OPC155166 | బెస్ట్ ఫిన్‌టాస్ కన్‌స్ట్రక్షన్ (OPC) ప్రైవేట్ లిమిటెడ్ |
| 123 | AA6997274 | U25209TG2021PTC158241 | శ్రీ మాతాజీ పోలిమెర్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 124 | AA7119462 | U01110TG2021PTC158311 | మంచుకొండ భావన అగ్రోనిక్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 125 | AA7021102 | U52100TG2021PTC153243 | SSBK ఎంటర్ ప్రైజెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ |
| 126 | AA7094279 | U60231TG2021PTC152976 | విజిల్ ఎలక్ట్రిక్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 127 | AA7116154 | U70109TG2021PTC150878 | మెడా ప్రోపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 128 | AA7165347 | U74999TG2021PTC150476 | బ్రవోస్ ట్రేడ్ అండ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 129 | AA6995664 | U74999TG2021PTC150489 | అస్‌బిజ్ కన్సల్టంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 130 | AA7031497 | U74999TG2021PTC150613 | SSK ఫ్యూచర్ ఫిజీషియన్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ |
| 131 | AA7127695 | U93000TG2021PTC151344 | క్లౌడ్ శ్లోకా సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 132 | AA6940599 | U45400TG2021OPC149036 | సాయి కీర్తి ఇన్‌ఫ్రా డెవలపర్స్ (OPC) ప్రైవేట్ లిమిటెడ |
| 133 | AA7092091 | U72900TG2020PTC145008 | WHISTLEFM సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 134 | AA7094892 | U72900TG2020PTC145060 | COLOSSEUM సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 135 | AA7142935 | U52609TG2020PTC146762 | మెడిస్కేల్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 136 | AA6997926 | U67190TG2020PTC147115 | ర్యాన్ ఫిన్సర్వ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 137 | AA7115102 | U15549TG2020PTC144071 | బ్యాడ్ క్యేట్ బ్రూటెక్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 138 | AA7085869 | U52100TG2020PTC142126 | INDUSAERO ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 139 | AA7169248 | U80900TG2020PTC142036 | కౌచుకస్ట్రీ కార్పొరేట్ ట్రైనర్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 140 | AA6975152 | U72900TG2020PTC140497 | షెన్‌గెల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 141 | AA6700499 | U74110TG2018PTC127904 | గోకారామ్ మోటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 142 | AA7010908 | U72900TG2020PTC140468 | వెబ్ కోన్ఫ్ మీటింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 143 | AA7097012 | U72900TG2019PTC135890 | మెడిన్ కార్నేషన్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 144 | AA6804503 | U72900TG2019PTC133319 | జాప్ ల్యాబ్స్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 145 | AA7067174 | U33100TG2019PTC132726 | SR ఫ్రెగ్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 146 | AA7050468 | U72900TG2018PTC126038 | HJ వెబ్ అండ్ డిజిటల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 147 | AA7150173 | U70100TG2018PTC127662 | ప్రోషేర్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 148 | AA6972349 | U74999TG2018PTC127589 | శ్రీ రుద్రా యానిమల్ హెల్త్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 149 | AA7123898 | U74999TG2019PTC131413 | చిల్లార్ గేమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 150 | AA7177197 | U72900TG2017PTC118010 | పోర్ట్‌మాంట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 151 | AA6926833 | U74999TG2016PTC110453 | KALEIGEN ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 152 | AA7101672 | U74999TG2016PTC110624 | రట్నిస్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 153 | AA7038663 | U85100TG2014PTC092397 | మల్లమ్మధుకర్ ఇంటర్నేషనల్ హెల్త్ క్లినిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 154 | AA7070549 | U45200TG2006PTC051743 | SLABHS ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 155 | AA7167667 | U36103TG2011PTC077893 | సాయి విశ్వాస్ PLAS-TEK ప్రైవేట్ లిమిటెడ్ |
| 156 | AA7153312 | U45200TG2009PTC064754 | సోమా హైవే (టోల్) ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 157 | AA7020547 | U20299TG2009PTC064804 | KAMP బిజినెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 158 | AA7036360 | U01119TG2009PTC064000 | VIF స్టడ్ & లైవ్ స్టాక్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 159 | AA6930398 | U72200TG2010PTC070850 | వెలోసిటీ నెట్‌వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 160 | AA7032761 | U93000TG2009PTC062481 | భాస్కర్ లా సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 161 | AA6954059 | U72900TG2008PTC060281 | స్కిల్స్ క్రియేటర్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 162 | AA7166213 | U45400TG2008PTC059452 | PNR ప్రాపర్టీ మేనేజిమెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 163 | AA7106042 | U74930TG2008PTC059433 | ARITHMOS ఎంటర్ ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 164 | AA6837223 | U29248TG2007PTC053408 | అవలాంచి ఇంజనీరింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 165 | AA7362048 | U72900TG2021PTC158052 | ఇన్ఫోసెక్ నిన్‌జా ప్రైవేట్ లిమిటెడ్ |
| 166 | AA7263352 | U15400TG2021PTC153586 | బృందావన్ పౌల్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 167 | AA7193567 | U45400TG2021PTC155932 | SOAR ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 168 | AA7435947 | U28999TG2021PTC156698 | ట్రయోజెన్ ఎయిరో ఫాస్ట్నర్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 169 | AA7219913 | U74999TG2021PTC148124 | CAMVAS ఐటి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 170 | AA7246827 | U72900TG2021PTC148326 | LELEBEST టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 171 | AA7437792 | U74999TG2019PTC131740 | స్టెప్ యూనిక్ ఇ-కామర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ |
| 172 | AA7414576 | U51909TG2019PTC133143 | ప్లాటినొపస్ ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 173 | AA7384570 | U74999TG2018PTC124579 | అఖిల్ హోలిస్టిక్ హెల్త్ అండ్ వెల్‌నెస్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 174 | AA7453768 | U72200TG2019PTC137232 | X డిజైన్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 175 | AA7218777 | U72900TG2017PTC114318 | డైబోల్డ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 176 | AA7219241 | U85100TG2015PTC102115 | ధన్వి శ్రీ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 177 | AA7446309 | U24232TG2011PTC076206 | లైఫ్ సైన్స్ మెకానిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ |
| 178 | AA7318762 | U27201TG2011PTC076808 | AKONI టెక్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 179 | AA7188004 | U52339TG1994PTC017014 | బోంబే మహలక్ష్మి ట్రేడర్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 180 | AA7202589 | U22110TG2011PTC076105 | సెర్వెల్ కృష్ణా పబ్లిషర్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 181 | AA6866508 | U92132TG2004PTC042536 | అప్లాజ్ ఎంటర్‌టైన్‌మెంట్ AP ప్రైవేట్ లిమిటెడ్ |
| 182 | AA7190527 | U72200TG2002PTC039861 | సెందూరా సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 183 | AA7217464 | U63011TG1997PTC027770 | శ్రీ సాయి కస్తూరి ఎంటర్ ప్రైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 184 | AA7421476 | U74999TG2012PTC081248 | మార్క్ ప్రొఫెషనల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 185 | AA7222277 | U52100TG2008PTC060932 | నిష్వేద్ రిటైల్ మార్కెట్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 186 | AA7252251 | U80904TG2022PTC168448 | IONER ఇన్నొవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 187 | AA7346946 | U72900TG2022PTC163348 | ఎక్స్‌పర్ట్ ఎర్రే కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 188 | AA7327317 | U72501TG2022PTC160980 | లమైన్ టెక్ SOL ప్రైవేట్ లిమిటెడ్ |
| 189 | AA7265090 | U65999TG2021PTC155116 | GSC వెంచర్స్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 190 | AA7186450 | U92490TG2021PTC151028 | ఇషా సుందరమ్ హమ్‌సా ఆర్ట్స్ అండ్ ఫిలిమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 191 | AA7066039 | U74999TG2021PTC147702 | GNSV ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 192 | AA7323681 | U92490TG2020PTC144464 | బిజీ ఫిట్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 193 | AA7176570 | U93090TG2019OPC131659 | పర్పిల్ పీచ్ డిజైన్ ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 194 | AA7390756 | U74999TG2018PTC126340 | మనుగ్న ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 195 | AA7214815 | U80210TG2017PTC118182 | బ్లాక్ బర్డ్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 196 | AA7183541 | U72900TG2017PTC113977 | లోయర్ కేస్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 197 | AA7187700 | U74900TG2016PTC102723 | స్వర్ణ కార్డ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ |
| 198 | AA7109889 | U80904TG2015PTC097906 | సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ల్యాంగ్వేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 199 | AA7259014 | U85191TG2012PTC079451 | సన్‌రైజ్ మల్టీ స్పెషాలిటీ & క్రిటికల్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 200 | AA7218153 | U72300TG2015PTC102253 | నిట్టీ- గ్రిట్టీ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 201 | AA7289498 | U93000TG2007PTC055201 | సమాజీ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 202 | AA7207179 | U72900TG2013PTC088449 | సిమ్ఫోనీ మెడ్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 203 | AA7232836 | U72200TG2013PTC087389 | MAKDIF సెక్యూరిటీ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 204 | AA7188014 | U74900TG2009PTC066149 | లోటస్ పెట్‌కేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ |
| 205 | AA7161135 | U17200TG2010PLC071042 | సూర్యవంశీ ఇంటిగ్రేటెడ్ అప్పారెల్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 206 | AA7343210 | U93000TG2010PTC069642 | GSS ప్రొడక్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ |
| 207 | AA7344289 | U72200TG2007PTC052428 | SRS ఇన్నోవిజన్ టెక్నాటజీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 208 | AA6924671 | U72200TG2006PTC051970 | ITPC టెక్నాలజీ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ |
| 209 | AA7188033 | U74999TG1998PTC054535 | కర్నాగ వినాయకర్ ఎంటర్ ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ |

2) పైన పేర్కొనబడిన కంపెనీల నుండి కంపెనీల యొక్క రిజిస్ట్రార్‌కు కంపెనీల చట్టం 2013 యొక్క 248(2) సెక్షన్ క్రింద కంపెనీల యొక్క రిజిస్టర్ నుండి వారి పేరు(లు) తొలగించడానికి దరఖాస్తులు అందాయని ఇందుమూలముగా ప్రకటన ఇవ్వడమైనది. వారి కంపెనీ ఇన్‌కార్పొరేషన్ తర్వాత ఒక సంవత్సరంలోపుగా వ్యాపారం ప్రారంభించడంలో విఫలమైన కారణం కానీ లేదా ముందు వెనువెంట వచ్చే రెండు ఆర్థిక సంవత్సరాల కాలానికి ఎటువంటి వ్యాపారం లేదా నిర్వహణ నిర్వర్తించకపోవడం కారణంగా కానీ, మరియు అటువంటి కాలంలో నిద్రాణమైన కంపెనీ స్థితి పొందడానికి కారణంగా కానీ కంపెనీల చట్టం 2013 యొక్క 455 సెక్షన్ క్రింద ఎటువంటి దరఖాస్తు(లు) పెట్టకపోవడం కారణంగా కానీ లేదా కంపెనీ(లు) నిద్రాణ కంపెనీ/ చందాదారులుగా నిద్రాణ స్థితి పొంది మెమొరాండంకు కంపెనీ ఇన్ కార్పొరేషన్ సమయంలో చెల్లించవలసిన చందా చెల్లించకపోవడం వలన కారణంగా కానీ మరియు దాని ప్రభావం కలిగించే డిక్లరేషన్ ఇన్‌కార్పొరేషన్ నుండి ఒక వంద మరియు ఎనభై రోజులలోపుగా ఫైల్ చేయకపోవడం వలన కానీ సెక్షన్ 10(A)/యొక్క సబ్ సెక్షన్(1) క్రింద ఎటువంటి వ్యాపారం లేదా నిర్వహణ నిర్వర్తించకపోవడం వలన గానీ, సెక్షన్ 12 యొక్క సబ్ సెక్షన్(9) క్రింద భౌతికంగా తనిఖీ తెలిపిన ప్రకారం ఎటువంటి వ్యాపారం లేదా నిర్వహణ చేయకపోవడం వలన కానీ, వారికి దాని/ వారి కంపెనీలుగా రిజిస్ట్రేషన్ కొనసాగింపునకు ఇక కోర్కెలేదని మరియు తొలగింపు/కొట్టివేయడానికి అర్థించారని ఇందుమూలముగా ప్రకటించడమైనది.
3) ఆ ప్రకారం, కంపెనీల యొక్క రిజిస్ట్రార్ పైన పేర్కొన్న కంపెనీల పేర్లు, కంపెనీల రిజిస్టర్ నుండి తొలగించుట/ కొట్టివేయుట ప్రతిపాదిస్తున్నారు.
4) కంపెనీల రిజిస్టర్ నుండి కంపెనీల పేర్లు తొలగింపు లేదా కొట్టివేయడం ప్రతిపాదనపై ఏ వ్యక్తికైనా అభ్యంతరం వుంటే అతడు లేదా ఆమె అభ్యంతరాన్ని ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 30 రోజులలోగా పైన పేర్కొనబడిన కార్యాలయం చిరునామాకు పంపవచ్చును.

హరిహర సాహూ
రిజిస్ట్రార్
సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ యాక్సిలరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్

CBC 07123/11/0038/2425

# పోలింగ్ బూత్‌లో మహిళలు..



ఎప్పుడైనా ఓటేశారా? పోలింగ్ బూత్‌లో ఓటర్ వివరాలు రూఢీ చేసుకోవడం, ధ్రువపత్రాల పరిశీలన వంటి ప్రక్రియలన్నీ నిర్వహించడానికి అధికారులు ఉంటారు కదా! ఊహించుకోగానే ఎవరు కనిపించారు? ఎక్కువగా మగవారే గుర్తొస్తారు అవునా? మహిళలూ ఉన్నా అధిపత్యం మాత్రం వారిదే మరి. అయితే పుదుచ్చేరిలోని 'మాహ ఏ'లో మాత్రం ఈసారి పరిస్థితి వేరు. తాజా లోక్‌సభ ఎన్నికల్లో ఆ జిల్లాలోని 31 పోలింగ్ స్టేషన్లలో పూర్తి మహిళలే బాధ్యతలు నిర్వహించి చరిత్ర సృష్టించారు. 138 మంది అధికారిణులు ఈ క్రతువును నిర్విఘ్నంగా పూర్తి చేశారు. నాలుగు మహిళా బృందాలు పోలింగ్ బూత్ వరకూ రాలేని వారికోసం హోమ్ ఓటింగ్‌నీ నిర్వహించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఈసిఐ) ఈ అవకాశం ఇవ్వడం వెనక కారణం లేకపోలేదు. అదేమిటంటే.. మాహేలో లింగ సమానత్వం కనిపిస్తుంది. అక్కడ మొత్తం 31 వేలకుపైగా ఓటర్లు ఉంటే వారిలో 16,675 మంది మహిళలే. ప్రభుత్వ విభాగాల్లోనూ వీరి శాతం ఎక్కువే. అలాంటప్పుడు నిర్వహణ బాధ్యతనీ ఎందుకు ఇవ్వకూడదని ఈ అవకాశమిచ్చారు. వాటిల్లో గొడవలకు ఆస్కారముండే సున్నిత ప్రాంతాలూ ఉన్నాయి. అయినా నిర్భయంగా, సమర్థంగా బాధ్యతలు నిర్వహించి.. చరిత్ర సృష్టించారీ అధికారిణులు. □

# ఐక్యరాజ్యసమితి ఆహ్వానం అందుకునేలా..



**ఆమెకు 50 ఏళ్లుంటాయి. పనిపై బయటకు వెళ్లినప్పుడు గుండెలో నొప్పిగా అనిపించింది. ఇంటికెళ్లి కాసేపు విశ్రాంతి తీసుకుంటే తగ్గుతుందనుకున్నారామె. అంతలోనే నొప్పి ఎక్కువై స్పృహతప్పి పడిపోయారు. ఆమెను చూసినవారు అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. తీరా ఆసుపత్రికి చేర్చేలోపే ఆమె కన్ను మూశారు. ఆ గుంపులో ఒకరికైనా ప్రథమ చికిత్స చేయడం తెలిసి ఉంటే ఆవిడ బతికి ఉండేదంటుంది వెరుష్క పాండే. అప్పటికి వెరుష్క హైస్కూల్ విద్యార్థిని. 'ఫస్ట్ ఎయిడ్' గురించి తెలుసుకుని, విద్యార్థి దశలోనే దానిపై అందరిలో అవగాహన కలిగించేలా ప్రాజెక్టు ప్రారంభించింది. అదే ఆమెను ఐక్యరాజ్యసమితి ఆహ్వానాన్ని అందుకునేలా చేసింది.**

వెరుష్కకు ఇంట్లో అందరికన్నా నానమ్మ అంటే ప్రాణం. ఎక్కువ సమయం ఆమె దగ్గరే ఉండేది. ఆవిడ ఇక లేదనే నిజం జీర్ణించుకోలేకపోయింది. హార్ట్ ఎటాక్ వచ్చినప్పుడు నానమ్మకు ఎవరైనా సిపిఆర్ చేసి ఉంటే బతికి ఉండేదేమో అనే ఆలోచన ఆమెను తీవ్రంగా వేదనకు గురి చేసేది. కొవిడ్‌లో చాలా మంది హృద్రోగంతో చనిపోతున్నారని తెలిసినప్పుడల్లా చలించిపోయేదాన్ని. గుండెనొప్పి వచ్చినవారికి సిపిఆర్ నిర్వహిస్తే వారిలో కొందరినైనా బతికించే అవకాశం ఉంటుంది. అలా జరగాలంటే దీని గురించి అందరికీ తెలిసుండాలి. ఆ అవగాహన నేనే ఎందుకు తీసుకురాకూడదనిపించింది. దాంతో 2022లో సూర్య నాయక్ పేరుతో ప్రాజెక్టు ప్రారంభించా. బెంగళూరులో ఆశా వర్కర్లు, బస్సు డ్రైవర్లు ఫ్యాక్టరీ వర్కర్లు, సెక్యూరిటీ వర్సనల్స్‌కు ఈ ప్రాజెక్టు ద్వారా సిపిఆర్ వంటి ప్రాథమిక చికిత్సలపై శిక్షణ అందేలా కృషి చేస్తున్నా'నంటోంది వెరుష్క.

**ప్రపంచ వేదికపై...**

కర్ణాటకలో 'సూర్య నాయక్' ప్రాజెక్టు ద్వారా వందల మందికి ఫస్ట్ ఎయిడ్‌లో శిక్షణ నిచ్చింది. ప్రజల ప్రాణాలను కాపాడటానికి వెరుష్క చేస్తున్న ఈ కృషి ఆమెను అంతర్జాతీయ స్థాయికి చేర్చింది. న్యూయార్క్‌లో గతేడాది ఐక్యరాజ్యసమితి వేదికపై 1 మిలియన్ 1 బాలియన్' యూత్ సమ్మిట్‌కు ఆహ్వానాన్ని అందుకుంది. సిపిఆర్ శిక్షణ ప్రారంభించేనాటికి నా వయసు 14 ఏళ్లు. ఫస్ట్ ఎయిడ్ నేర్పించే పరికరాలను వెంట పెట్టుకొని మరీ వెళ్లేదాన్ని. అందరూ నన్ను చూసి ఆశ్చర్యపోయేవారు. 5 గంటల కోర్సుగా మొదట కోలార్‌లో శిక్షణ ప్రారంభించా. ఒక బృందం శిక్షణ పూర్తయితే, అది మరొక బృందానికి నేర్పించేలా చేస్తున్నా. ప్రాణాపాయంలో ఉన్న వ్యక్తిని బతికించడానికి ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలి. ఇది అందరి బాధ్యత కూడా. సిపిఆర్‌తో హృద్రోగం మాత్రమే కాదు, మరెన్నో మరణాలనూ తగ్గించొచ్చు. త్వరలో దీన్ని దేశవ్యాప్తం చేయాలని ఉందని చెబుతున్న వెరుష్కపై ప్రపంచగుర్తింపు పొందిన ఫిల్మ్‌మేకర్ అమిత్ మధేసియా 'హార్ట్ ఈజ్ ఏ వెస్సెల్' లఘుచిత్రాన్ని తీశారు. దీన్ని ఐక్యరాజ్యసమితి వేదికపై ప్రదర్శించారు. □



# వేసవిలో సౌకర్యంగా ..





అసలే బయట ఎండలు పెరుగుతున్నాయి. ఆఫీసు నుంచి ఇంటికొచ్చి , పనంతా చేసేస్తాం. ఆపై స్నానం చేసి రిలాక్స్ అవుతాం. అందుకు మనం ఎంచుకునేది సాధారనంగా నైటీయే అవుతుంది కదా! కేవలం నిద్రపోయే ముందే కాదు, కొందరు తల్లులు కూడా సౌకర్యంగా ఉంటాయని రోజంతా అవే వేసుకోవాలనుకుంటారు. అలాంటప్పుడు అనుకోకుండా బయటకు వెళ్లాలన్నా, పిల్లల్ని అలా బస్‌దాకా వెళ్లి ఎక్కించి వద్దామన్నా లేదా ఇంటి ముందు మార్కెట్‌కి వెళ్లి అత్యవసరమైన వస్తువుల ఏదైనా తీసుకొద్దామన్నా ఈ నైటీతో బయటకి వెళ్లడానికి సంకోచం. అలా అని ప్రతిసారీ అవసరం వచ్చినప్పుడు డ్రెస్ మార్చుకోవాలంటే సమయం వృథానే కదా. పైగా సాధారణ నైటీలతో వచ్చే చిక్కేంటంటే పైనుంచి కిందకి ఒకేలా ఉండి చూడడానికి కొంచెం ఎబ్బెట్టుగా ఉంటాయి. ఇలాంటి ఇబ్బందులేమీ లేకుండా త్రీ ఫోర్త్, అంతకంటే తక్కువ లెంత్‌లో కూడా చూడడానికి గౌనులా ఉండే నైట్‌వేర్‌లు ప్రస్తుతం మార్కెట్లోకి వచ్చేశాయి. బయటకు వెళ్లాల్సి వచ్చినప్పుడు ఓ లెగ్గింగ్ వేసుకోవచ్చు. క్రేప్, కాటన్, శాటిన్, సిల్క్, రేయాన్. లాంటి ఎన్నో రకాల్లో అందుబాటులో ఉంటున్నాయి. తక్కువ బరువుతో, అచ్చం డ్రెస్సుల్లానే ఉండే ఈ నైట్‌వేర్‌లు ఇప్పుడు ట్రెండ్ అవుతున్నాయి. సౌకర్యంగా ఉండడంతోపాటు మంచి లుక్‌నీ ఇస్తాయివి. నాచ్చయా ఆన్‌లైన్లో వెతికేయండి.










# ఆరోగ్యానికి మేలు చేసే మల్బరీ

మల్బరీ పండ్లు.. వీటినే బొంతపండ్లు అనికూడా అంటారు. ఇవి నలుపు, ఎరుపు, తెలుపు రంగుల్లో ఉంటాయి. ఈ పండ్లలో ఆరోగ్యానికి మేలు చేసే ఫైటోన్యూట్రియంట్లు ఎక్కువ. అలానే, విటమిన్లు బి 1,2,3, సి,ఇ,కెతో పాటు పొటాషియం, జింక్ దీన్నుంచి తగినంతగా శరీరానికి అందుతాయి.



- వీటిలో జీర్ణక్రియను మెరుగుపరిచే పీచు సమృద్ధిగా ఉంటుంది. ఇది పేగు కదలికను సులభతరం చేస్తుంది. జీర్ణసంబంధిత వ్యాధులతో బాధపడే వారు రోజువారీ ఆహారంలో నీటిని చేర్చుకుంటే ఉపశమనం ఉంటుంది.
- మల్బరీల్లో ఉండే పీచు బరువుని తగ్గిస్తుంది. క్యాన్సర్ కణాలను నిర్మూలించే ఆంతోసైనిన్‌లు ఇందులో పుష్కలంగా ఉండి పెద్దపేగు, చర్మ, పొస్టేట్ క్యాన్సర్లను దరిచేరనివ్వవు.
- . ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్తనాళాల పనితీరుని మెరుగుపరుస్తాయి. దీంతో గుండె, ఇతర శరీర భాగాలకి రక్తప్రసరణ సరిగ్గా జరిగి రక్తపోటు అదుపులో ఉంటుంది. ఐరన్ శాతం ఎక్కువగా ఉండటం వల్ల ఎర్రరక్తకణాలూ వృద్ధి చెందుతాయి.
- రోగనిరోధకశక్తిని మెరుగు పరచడంలోనూ మల్బరీలు ప్రధానపాత్ర పోషిస్తాయి. వీటిలో ఉండే విటమిన్-సి ఇన్‌ఫెక్షన్లను దరిచేరనీయదు.
- విటమిన్-కె, కాల్షియం, ఐరన్ పోషకాలు ఎముకలు గుల్లబారకుండా కాపాడతాయి. □

**చెలి చిట్కా**

బఠానీలను ఎనిమిది గంటల పాటు నానబెడితే రెండు రెట్లు విట మిన్లు పెరుగుతాయి. □

# ఆకలి లేకపోవడం

**ఆరోగ్య భాగ్యం**



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

ఆహారం పట్ల ఆసక్తి లేక పోవడం, తినడానికి వికారంగా ఉండడం, తినాలనిపించక పోవడాన్ని ఆకలి మాంద్యం లేదా అనోరెక్సియా అంటారు. ఇది తాత్కాలికంగా లేదా దీర్ఘకాలికంగా ఉండవచ్చు.

**కారణాలు :** వైరల్, బాక్టీరియల్ ఇన్ఫెక్షన్స్, హార్మోన్ల అసమానత, సరైన మానవ సంబంధాలు లేకపోవడం, బలహీన పరిచే అనారోగ్యాలు చెడుగా తినే రుగ్మతలు, మందులు,జింక్, మెగ్నీషియం, విటమిన్ల లోపం, చిలగడ దుంపలు, బాదం ఎక్కువ తిన్నా, కాఫీ, టీ, అలవాట్లు, కేన్సర్స్, థైరాయిడ్, షుగర్, గుండె, శ్వాసకోశ వ్యాధులు, క్షయ, హెపటైటిస్, మెనింజైటిస్, గ్యాస్ ట్రబుల్ ఆంటిబయాటిక్స్ ఎక్కువగా వాడడం, ఆల్కహాల్, ధూమపానం, మార్ఫిన్, డ్రగ్స్, గంజాయి, గుట్కా, పాన్‌పరాగ్ వంటి చెడు అలవాట్లు, డ్రగ్స్,గంజాయి, అలవాట్లు, కీమ్ థిరపీ మందులు, విష ఆహారం, ఎలర్జీలు, శస్త్ర చికిత్స చేయించుకున్న తర్వాత, న్యూరాల్జియా నొప్పులు, పిఎమ్ఎస్, సిఓపిడి, బహిష్టు లోపాలు, జలుబు, వృద్ధాప్యం, కడుపులో కొంకి, నులి పురుగులుండడం, రక్తహీనత, నాగరికత, బద్ధకంతో ఏ పని చేయకపోవడం, పోషకాహార లోపం, నిరుత్సాహం, ఆత్రుత, విసుగు, స్ట్రెస్, భయం, నిరాశ, కోపం, పగ, ద్వేషం, అసూయ, డిప్రెషన్, నర్వస్‌నెస్ వంటి మానసిక సమస్యలు, లెప్టిన్ హార్మోన్ ఎక్కువైన ఆకలి తగ్గుతుంది.

**లక్షణాలు :** అలసట, ఏ పని చేయాలనిపించక పోవడం, బరువు తగ్గడం, గుండె రేటు ఎక్కువగా ఉండడం, జ్వరం, చిరాకు, విటమిన్ల పోషక లోపం ఉండడం, కడుపునొప్పి, దగ్గు, శ్వాస సరిగ్గా ఆడకపోవడం, నీరసం, వికారం, తరుచు అనారోగ్యం, ఆకలి లేనట్లు భావించడం, ఆహారం పట్ల విరక్తిగా ఉండడం, కళ్ళు తిరగడం, గందరగోళంగా ఉండడం, చలికి వేడికి తట్టుకోలేకపోవడం, కొంచెం తినగానే కడుపు నిండి నట్లుండడం పొట్ట ఉబ్బరం, మలబద్ధకం, శరీరంలో నీరు చేరడం, మూడ్ ఛేంజ్స్ వంటి లక్షణాలుంటాయి.

**నిర్ధారణ పరీక్షలు :** రక్త, మల, మూత్ర పరీక్షలు, ఎక్స్‌రే, కిడ్నీ, లివర్, థైరాయిడ్ ఫంక్షన్ టెస్ట్స్, ఇసిజి, సిటి, ఎమ్ఆర్ఐ స్కానింగ్ ద్వారా అవసరమైన వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయవచ్చు.

**కాంప్లికేషన్స్:** పోషకాహారలోపం, అలసట, రోగ నిరోధక వ్యవస్థ తగ్గడం, ఎముకల నొప్పులు, మలబద్ధకం, డీహైడ్రేషన్, బరువు తగ్గడం, నిద్రలో మార్పులు, రక్తహీనత, కండరాల నిస్సత్తువ గాయాలు త్వరగా మానకపోవడం వంటి అనేక కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.



**జాగ్రత్తలు - హోమియోచికిత్స :.....**

సహజంగా ఆకలిని పెంచే విధంగా ఆహారంలో మార్పులు చేసుకోవాలి. తరచుగా కొద్ది కొద్దిగా 6–8 సార్లు ప్రోటీన్లు ఎక్కువగా ఉండే ఆహారాన్ని టైమ్ ప్రకారం తీసుకోవాలి. సోంపు మెంతుల టీ, అల్లం టీ, తులసి టీ, పిప్పరమెంట్ టీ తీసుకోవచ్చు. దాల్చిన చెక్క, నల్ల మిరియాలు, ధనియాలు, పుదీనా వాడడం వల్ల పొట్ట ఉబ్బరం తగ్గ ఆకలి పెరుగతుంది. కొత్తిమీర రసం గ్యాస్ట్రిక్ ఎంజైమ్‌ని ప్రేరేపించి ఆకలిని పెంచుతుంది. □

# డిప్రెషన్ తగ్గించే పాదాంగుష్ఠాసనం

**ప్రస్తుత కాలంలో వయసుతో సంబంధం లేకుండా డిప్రెషన్ అందరినీ ఇబ్బంది పెడుతోంది. దీనికి కారణాలు అనేకం అయినప్పటికీ యుక్తవయసు, వయసు పైబడిన వారిలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. ఇది కొన్నిసార్లు దీర్ఘకాలిక అనారోగ్యా లకూ దారితీస్తుంది. దీని బారిన పడకుండా ఉండాలంటే పాదాంగుష్ఠాసనం ప్రయత్నించండి.**

పాద అంటే పాదం. అంగుష్ఠ అంటే బొటనవేలు. ముందుగా నిటారుగా నిలబడి రెండు చేతులను శరీరానికి పైకి దాచి ఉంచాలి. తరవాత దీర్ఘ శ్వాస తీసుకుని బయటికి వదులుతూ ముందుకి వంగి, రెండు చేతులతో రెండు కాలిబొటన వేళ్లను అందుకోవాలి. తల పైకి ఎత్తి ఉంచాలి. ఈ ఆసనంవేసినప్పుడు, వెన్ను భాగాన్ని సాధ్యమైనంత వరకూ స్ట్రెచ్ చేయాలి. ఇలా చేయడంవల్ల ఛాతి కండరాలు వీలైనంత సాగుతాయి. మోకాళ్లను సాధ్య మైనంత వరకూ నిటారుగా ఉండేలా చూసుకోవాలి. 20 సెకన్ల పాటూ ఈ ఆసనంలో ఉండి, తిరిగి యథా స్థితికి రావాలి.



రోజుకి మూడు సార్లు చేస్తే ఫలితం ఉంటుంది. పరగడుపున ఈ ఆసనం వేయడం వల్ల శరీరం, వెన్ను, పిరుదులు, తొడ కండరాలు దృఢంగా మారతాయి. డిప్రెషన్ సహా మానసిక ఆందోళ నలు దూరం అవుతాయి. హెర్నియాలకు మంచి ఉపశమనం. మోకాళ్లు, సర్జరీలు అయినవారు ఈ అసనానికి దూరంగా ఉండాలి. □

# అరటి పరిపూర్ణఫలం

ఓ సాయంసంధ్య వేళ దుర్వాసుడు ఆదమరచి నిద్రపోతున్నాడు. సంధ్యావందన సమయం మించిపోతోందని భార్య కదళి నిద్రలేపింది. ఉలిక్కిపడి లేవడంతో దుర్వాసుడి కళ్లలోంచి కోపాగ్ని వెలువడి ఆమె భస్మమైంది. కొన్నాళ్లకు మామగారు ఇంటికొచ్చారు. ఆయనకు కోపం రాకుండా తన భార్య కదళిని శుభకార్యాల్లో వినియోగించేలా వరమిచ్చాడు. అప్పటి నుంచి కదళీఫలం శుభసూచకమైంది. మరో కథ ప్రకారం సావిత్రి అనే శక్తిదేవత తన అందానికి గర్వించడం చూసి విరాట్ స్వరూపుడు ఆమెను భూలోకంలో బీజం లేని చెట్టుగా జన్మించమని శపించాడు. తన తప్పు తెలుసుకున్న సావిత్రి శాపవిముక్తి కోసం తపస్సు చేయగా కదళీ ఫలంగా మాధవ సేవలో తరించమని వరమిచ్చాడు. అలా ఆశీర్వదించిన సర్వదినమే మాఘకృష్ణ చతుర్దశి లేదా అరటి చతుర్ధశి. అరటిపండు పూర్ణఫలం. అరటి ఎంగిలి విత్తనాలతో కాకుండా పిలకలతో విస్తృత మవుతుంది. అలా దేవుడికి నివేదించే శ్రేష్ఠత పొందింది. అరటాకులో తినడం ఆరోగ్యదాయకం. భోజనంలో విషం ఉంటే ఆకు నల్లబడుతుంది. రామాయణంలో అరటి ప్రాముఖ్యతను, పూజా విధానాన్ని భరద్వాజుడు సీతారాములకు వివరించాడు. ఆ మహర్షి ఇంట భోజనానికి ఉపక్రమించినప్పుడు మారుతికి అరటాకు తక్కువైంది. రాముడు ఆంజనేయుణ్ణి తనకు కుడివైపున కూర్చోమన్నాడు. భరద్వాజుడు కాదనలేక ఒకే ఆకులో ఇద్దరికీ వడ్డించాడు. ఆనాడు రాముడు అరటాకులో అరటిపండ్లను నివేదించిన వారికి మా ఆశీస్సులు పరిపూర్ణంగా లభిస్తాయి అన్నాడు. అరటిచెట్టును దేవగురువు, బృహస్పతిగా భావిస్తారు. అరటి విష్ణువుకు అత్యంత ప్రీతికరం. గురువారం అరటిచెట్టును పూజించేవారికి విష్ణుమూర్తి అనుగ్రహం లభిస్తుంది. మాంగళ్యదోష నివారణకు శ్రేష్ఠం. ఆధ్యాత్మికంగానే కాదు ఆహారానికి, ఔషధానికి పనికొచ్చే పెరటి సిరి అరటి. □

ఆధ్యాత్మికం

# పని సులువు చేసే గ్లిజరిన్ !

**గ్లిజరిన్‌నే గ్లిజరాల్ అని కూడా పిలుస్తారు. కూరగాయల నూనెలు, జంతువుల కొవ్వుల నుంచి తీసే నేచురల్ కాంపౌండ్ ఇది. పారదర్శకంగా ఉండే ఈ ద్రవానికి రంగూ, వాసనా ఉండదు. రుచిలో మాత్రం తియ్యగా ఉంటుంది. మరి దీంతో చాలా రకాల ప్రయోజనాలే ఉన్నాయట. అవేంటో తెలుసుకుందామా !**

- . మేకప్‌ని తొలగించడానికి కఠిన రసాయనాలున్న రిమూవర్లకు బదులుగా గ్లిజరిన్ వాడొచ్చు. ఇది సులువుగా తొలగించడమే కాదు. చర్మాన్నీ పొడిబారన్వివదు.
- పనిచేశాక తరచూ చేతుల్ని శుభ్రపరచుకోవడం తప్పనిసరి. అయితే, డబ్బులు, పెట్టి హ్యాండ్‌వాష్ కొనేబదులు మీరే దాన్ని గ్లిజరిన్ సాయంతో తయారు చేయండి. మనం స్నానం చేయడానికి వాడే సబ్బు అరిగిపోయి చివర్లో చిన్న చిన్న ముక్కలుగా మిగిలిపోతుంది. వాటిని పారేయకుండా సేకరించి ఓ డబ్బాలో వేయండి. అందులో కాసిన్ని నీళ్ల ఐదారు చుక్కల గ్లిజరిన్, రెండు చుక్కల లావెండర్ నూనె జతచేస్తే సరి హ్యాండ్ వాష్ సిద్ధమైపోయినట్లే.
- గ్లిజరిన్‌ని ఎక్కువగా బేబీ ప్రొడక్ట్స్‌లో వాడతారు. ఇది చర్మాన్నీ, జుట్టునీ మృదువుగా మారుస్తుంది. అంతేకాదు ఫేషియల్ క్లీనర్‌గానూ, తేమనందించే టోనర్‌గానూ ఉపయోగపడుతుంది.
- . తాళంచెవి సరిగా పనిచేయపోయినా, డబ్బాల మూతలు ఓ పట్టాన రాకపోయినా, చేతులకు గాజులు ఎక్కకపోయినా నూనె రాయడం సహజమే. దానికి బదులుగా ఈ సారి కాస్త గ్లిజరిన్ ప్రయత్నించండి. ఏ మాత్రం జిడ్డు లేకుండానే మీ పని ఎంత సులువుగా అయిపోతుందో చూడండి.
- పూల పరిమళాలు ఆహ్లాదాన్నిపంచుతాయి. అలంకరణలో కనువిందు చేస్తాయి. మరి ఇవి ఎక్కువ సేపు తాజాగా ఉండాలంటే మాత్రం వాటిని ఉంచే నీళ్లల్లో రెండు చుక్కల గ్లిజరిన్ కలిపి చూడండి. □



# సెలవుల్లో సరదాగా..

వేసవి సెలవులు మొదలైన నాటి నుంచి జరిగే ప్రతి విషయమూ పిల్లలకెంతో నచ్చుతుంది. ఎన్నో మధుర అనుభూతుల్ని అందిస్తుంది. వాటిని పదిలంగా భద్రపర్చుకునే అవకాశం ఇవ్వండి. వారికి నచ్చేవన్నీ పొందుపరుస్తూ ఓ చక్కని స్క్రాప్ బుక్ తయారు చేసుకోనివ్వండి. కెమెరాలో నచ్చిన ప్రదేశాలూ, వస్తువులూ, వ్యక్తులను బంధించి.. వాటి కాపీలను అందులో జత చేస్తూ మనసు చెప్పినట్లు రాయనివ్వండి. ఎంత ఉత్సాహంగా చేస్తారో మీరే చూడొచ్చు. ఈ పని వారి సమయాన్ని చక్కగా సద్వినియోగం చేస్తుంది. చిన్నారుల ఊహలకూ, ఆలోచనలకూ ఊతం ఇస్తుంది. బంధాలనూ, చక్కగా వ్యక్తపరిచేందుకు తోడ్పడుతుంది. □






# 13 లోక్‌సభ నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లే అధికం

**పురుషుల కన్నా మహిళా ఓటర్లు 1,72,826 ఎక్కువ**
**అత్యధికంగా మల్కాజ్‌గిరిలో 37,80,453 మంది ఓటర్లు,**
**అతి తక్కువగా మహబూబాబాద్‌లో 15,33,858 మంది ఓటర్లు**

(ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్) రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల్లో మహిళా ఓటర్లదే అధిక్యం. మొత్తం 17 లోక్‌సభ నియోజక వర్గాకుగాను 13 చోట్ల మహిళా ఓటర్ల సంఖ్య అధికంగా ఉండటం విశేషం. రాష్ట్రంలో వచ్చే నెల 13న పోలింగ్ జరగనున్న సంగతి తెలిసిందే. ఆ రోజు మహి ళా ఓటర్లు అధికంగా పాల్గొనే అవకాశం ఉంది. యేటా జనవరిలో తుది ఓటర్ల జాబితాను కేంద్రం ఎన్ని కల సంఘం ప్రకటిస్తుంది. ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను చేపట్టింది. తాజా గణాంకాల ప్రకారం రాష్ట్రంలో 3,32,32,318 ఓటర్లు నమోదయ్యారు. వారిలో పురుషులు 1,65,28,366, మహిళలు 1,67,01,192 మంది ఉన్నారు. ట్రాన్స్‌జెండర్ ఓటర్లు 2,760 మంది నమోదయ్యారు. అలాగే 15,970 మంది సర్వీసు ఓటర్లు ఉండగా, వారిలో 15,352 మంది పురుషులు, 618 మంది మహిళలు ఉన్నారు. మొత్తంగా ఓటర్లలో పరుషుల కన్నా మహిళలు 1,72,826 మంది ఎక్కువగా ఉన్నారు. 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే తాజా ఎన్నికల్లో రాష్ట్రంలో 35,35,039 మంది ఓటర్లు పెరిగారు. రాష్ట్రంలో అత్యధికంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గ పరిధిలో 37,80,453 మంది ఓటర్లు ఉన్నారు. అతి తక్కువగా మహబూబాబాద్‌లో 15,33,858 మంది నమోదయ్యారు. నిష్పత్తి పరంగా 1000 మంది పురుష ఓటర్లుంటే 1010 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నియోజకవర్గాలలో (హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, చేవెళ్ల) మాత్రమే మహిళల కంటే పురుష ఓట్లు ఎక్కువగా ఉన్నారు. మిగిలిన అన్ని స్థానాల్లోనూ మహిళా ఓటర్లదే అధిక్యం. నిజామాబాద్ నియోజకవర్గంలో మహిళ ఓటర్ల అధిక్యం అత్యధికంగా ఉంది. ఇక్కడ పురుష ఓటర్లకంటే మహిళా ఓటర్లు 92,517 మంది ఎక్కువగా ఉన్నారు. అతి తక్కువ ఆదిక్యంఉన్న నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో పురుష ఓటర్ల కంటే మహిళలు 8,465 మంది మాత్రమే ఎక్కువ.

| నియోజకవర్గం | పురుషులు | మహిళలు | ట్రాన్స్‌జెండర్ | సర్వీసు | మొత్తం |
|---|---|---|---|---|---|
| ఆదిలాబాద్ | 8,04,875 | 8,45,213 | 87 | 2,219 | 16,52,394 |
| పెద్దపల్లి | 7,87,705 | 8,08,622 | 103 | 1,462 | 15,97,892 |
| కరీంనగర్ | 8,77,483 | 9,19,565 | 102 | 1,018 | 17,98,168 |
| నిజామాబాద్ | 8,06,130 | 8,98,647 | 90 | 724 | 17,05,591 |
| జహీరాబాద్ | 8,01,862 | 8,39,489 | 59 | 1,015 | 16,42,425 |
| మెదక్ | 9,02,110 | 9,25,891 | 209 | 507 | 18,29,717 |
| మల్కాజ్‌గిరి | 19,45,624 | 18.33.430 | 542 | 857 | 37,80,453 |
| సికింద్రాబాద్ | 10,86,875 | 10,33,396 | 130 | 149 | 21,20,550 |
| హైదరాబాద్ | 11,25,283 | 10,91,615 | 196 | 211 | 22,17,305 |
| చేవెళ్ల | 15,04,260 | 14,33,830 | 280 | 687 | 29,39,057 |
| మహబూబ్‌నగర్ | 8,32,256 | 8,50,172 | 42 | 1,239 | 16,83,709 |
| నాగర్‌కర్నూల్ | 8,64,875 | 8,73,340 | 39 | 1,056 | 17,39,310 |
| నల్లగొండ | 8,44,843 | 8,80,453 | 169 | 739 | 17,26,204 |
| భువనగిరి | 8,98,416 | 9,10,090 | 79 | 656 | 18,09,241 |
| వరంగల్ | 8,95,421 | 9,28,648 | 397 | 1,026 | 18,25,492 |
| మహబూబాబాద్ | 7,47,836 | 7,84,424 | 106 | 1,492 | 15,33,858 |
| ఖమ్మం | 7,87,160 | 8,43,749 | 130 | 913 | 16,31,952 |
| మొత్తం | 1,65,13,014 | 1,67,00,574 | 2,760 | 15,970 | 3,32,32,318 |

# పుట్టపర్తిలో గెలుపుపై ఎవరి ధీమా వారిదే..

(ప్రభాతవార్త ప్రతినిధి / శ్రీసత్యసాయిజిల్లా)

శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి నియోజక వర్గంలో టిడిపి, వైఎస్ఆర్‌సిపి పార్టీల మధ్య పోటీ హోరాహోరీగా ఉంది. టిడిపి అభ్యర్థిగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కోడలు పల్లె సింధూర రెడ్డి, వైఎస్ఆర్‌సిపి తరఫున సిట్టింగ్ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి బరిలో నిలిచారు. నియోజకవర్గంలో అభ్యర్థుల యొక్క కుటుంబీకులు సైతం మండలాల వారీగా ప్రచారంలో పాల్గొంటూ, విజయానికి వారి వంతు ప్రయత్నాలు సాగిస్తున్నారు. నియోజకవర్గంలో ఆయా పార్టీలలో అసంతృప్తులుగా ఉన్నవారు టిడిపి నుండి వైసిపిలోకి, వైసిపి నుండి టిడిపిలోకి వలసబాట పట్టారు. ఆయా పార్టీల అభ్యర్థులు సైతం ప్రతిపక్ష పార్టీలపై దృష్టిసారించి నాయకులు, కార్యకర్తలను తమవైపు తిప్పుకునేందుకు వివిధ రకాల వ్యూహ ప్రతివ్యూహాలతో పావులు కదుపుతూ విజయావకాశాల కోసం ఎత్తుకు పైఎత్తులు కొనసాగిస్తున్నారు. గెలుపుపైఎవరిధీమా వారిదే అన్నట్టుగా ఇరు పార్టీల అభ్యర్థులు తమ కుటుంబ సభ్యులను రంగంలోకి దింపి మరీ ఎన్నికల ప్రచారంలో తలమునకలయ్యారు. వైసిపి అభ్యర్థి అయినటువంటి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే తమకు శ్రీరామ రక్ష అని చెబుతూ, అవే తమను విజయతీరానికి చేరుస్తాయన్న ధీమాతోఉన్నారు. తాము నూతన శ్రీసత్యసాయి జిల్లా సాధించడంతో పాటు పుట్టపర్తిని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేశామని, పలు జాతీయ రహదారులు రావడానికి క్రియాశీలకంగా వ్యవహరించామని, 193 చెరువులకు కృష్ణాజలాలు అందించే లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ప్రారంభించామని, వీటికి తోడు పలు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ఇవన్నీ తనను విజయతీరానికి చేరుస్తాయని ఘంటాపథంగా చెబుతున్నారు. అదే తరహాలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కోడలైన టిడిపి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి విజయానికి పల్లె రఘునాథ్ రెడ్డి తనదైన శైలిలో ప్రచారంలో దూసుకుపోతున్నారు. రెండు పర్యాయాలు ఈ నియోజకవర్గం



ఎమ్మెల్యేగా, మంత్రిగా కొనసాగి నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశానని, నియోజకవర్గంలోని ప్రజలందరినీ తమకుటుంబీకులుగా ఆదరించి అండగా నిలిచానని, ఆ ఆదరాభిమానాలే నేడు నా కోడలు విజయానికి దోహదపడతాయన్న ధీమాతో ముందుకు సాగుతున్నారు. సింధూర రెడ్డి విజయంకోసం ఆమె భర్త పల్లె క్రిష్ణకిషోర్ రెడ్డి, తండ్రి కేరళ మాజీ డిజిపి శంకర్ రెడ్డిలు కూడా ముమ్మర ప్రచారం సాగిస్తూ విజయబావుట ఎగురవేసేందుకు విశ్వప్రయత్నాలు సాగిస్తున్నారు. వైసిపిలో నెలకొన్న అసంతృప్తి, ప్రస్తుత ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిపై ఉన్న వ్యతిరేకత తమకు అనుకూలంగా మారుతుందని రఘునాథ్ రెడ్డి కోడలు టిడిపి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దుద్దుకుంట శ్రీధర్ రెడ్డినియోజకవర్గానికి చేసిన అభివృద్ధి శూన్యమని, ఈయన హయాంలో నియోజకవర్గంలో ఎంతో మంది పలు ఇబ్బందులకు గురయ్యారని, ఇవన్నీ కూడా తనకు అనుకూలమౌతాయంటున్నారు. 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా కడపల మోహన్ రెడ్డిపై టిడిపి అభ్యర్థిగా పల్లె రఘునాథ్ రెడ్డి 1021 ఓట్ల మెజారిటీతో గెలుపొందగా, 2014లో రెండవ పర్యాయం పల్లె రఘునాథ్ రెడ్డి వైసిపి అభ్యర్థి అయినటువంటి సోమశేఖర్‌రెడ్డిపై



6,964 ఓట్ల మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొంది, జిల్లా పర్యాటక, మైనారిటీ, సాంఘిక సంఘిక సంక్షేమ, ఐటిరంగం మంత్రిగా, ప్రభుత్వచీఫ్ విప్‌గా కొనసాగారు. నియోజకవర్గంలో ఈయనకు సౌమ్యుడు, సహనశీలి అన్న ముద్రఉంది. నిరుపేదలకు, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే విధంగా ఉమ్మడి కూటమి మ్యానిఫెస్టో ఉండడం, ప్రస్తుత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు తమను ఖచ్చితంగా గెలుపుకు దోహదపడతాయని అభ్యర్థి సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. పల్లెకు వ్యతిరేకంగా పార్టీలో మొన్నటి వరకు కొనసాగిన పలువురు నేతలు సైతం ప్రస్తుతం పార్టీ విజయం కోసం ప్రచారంలో పాల్గొంటున్నారు. వైసిపిలో ఉన్నటువంటి మాజీ మార్కెట్ ఛైర్మన్ లోచర్ల విజయభాస్కర్ రెడ్డి ఎమ్మెల్యేపై తీవ్రంగా విరుచుకు పడుతూ పార్టీకి రాజీనామా చేశారు. 2019లో జగన్మోహన్ రెడ్డి హవా కొనసాగిన సందర్భంలో టిడిపి అభ్యర్థి పల్లె రఘునాథ్ రెడ్డికి 65,979 ఓట్లు రాగా, వైసిపి అభ్యర్థి అయిన దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి 97,234ఓట్లు రాగా, 31,255 ఓట్ల భారీ మెజారిటీతో విజయ బావుట ఎగురవేశారు. అంతకు మునుపు 2014లో ఈయన వైసిపి తరఫున హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీచేసి ఓటమిపాలయ్యారు. కాగా, కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న దాదిరెడ్డి మధుసూధన్‌రెడ్డి ఒక రకంగా ప్రచారం కొనసాగిస్తున్నప్పటికీ చెప్పుకోదగ్గ స్థాయిలో ఓటర్లను ఆకర్షించే పరిస్థితి కనిపించడం లేదు. గతంలో 2019లో సైతం కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన కోటా శ్వేత 1515 ఓట్లు మాత్రమే రాబట్టగా, దానికి దరిదాపుగా ఓట్లు రావచ్చనే అంచనాలు ఉన్నాయి.

## తెలంగాణ లోక్‌సభ అభ్యర్థుల చదువు అంతంతే!

**33శాతం మంది ఇంటర్ లోపే..**

(ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్)

తెలంగాణరాష్ట్రం నుంచి లోక్‌సభ ఎన్నికల బరిలో నిలిచిన మూడు ప్రధాన పార్టీల అభ్యర్థుల (51)లో మూడో వంతు మంది(17) ఇంటర్, ఆలోపే చదువుకున్నారు. ఐదుగురు వైద్యులు కాగా, మజ్లీస్ అభ్యర్థితో కలిపి ఐదుగురు విదేశాల్లో ఉన్నత విద్యతను అభ్యసించారు. ఒక మాజీ ఐపిఎస్ అధికారి, ఒక మాజీ ఐఎఎస్ అధికారి ఎన్నికల బరిలో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.

**అభ్యర్థుల అఫిడవిట్ల మేరకు వారి విద్యా వివరాలి:**

**పిహెచ్‌డీ, పీజీ..**

మహబూబాబాద్ బిజెపి అభ్యర్థి ప్రొఫెసర్ ఆజ్మీరా సీతారాం నాయక్ పిహెచ్‌డీ చేశారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి వెంకట్రామిరెడ్డి సహా 11మంది పోస్టుగ్రాడ్యుయేట్ (పది మంది ఎంఎ, ఒకరు ఎంబిఏ) పూర్తి చేసినవారే. మిగిలిన వారిలో ఒకరు బీటెక్ చేయగా, మరో 10 మంది వివిధ డిగ్రీలు చదివారు. బీబీ పాటిల్(బిజెపి), సురేశ్ షెట్కార్ (కాంగ్రెస్)లు మహారాష్ట్రలో అగ్రికల్చర్ బీఎస్సీ చదివారు. ఇద్దరూ జహీరాబాద్‌లో తలపడుతున్నారు. టి.జీవన్‌రెడ్డి (కాంగ్రెస్), బి.వినోద్‌కుమార్ (బిఆర్ఎస్) రఘునందన్ రావు (బిజెపి)లు న్యాయవిద్య (ఎల్‌ఎల్‌బి) అభ్యసించారు. మరో ఇద్దరు డిప్లొమా పూర్తి చేశారు.

**అఖిల భారత స్థాయి అధికారులు**

రిటైర్డ్ ఐఎఎస్ అధికారి వెంకట్రామిరెడ్డి మెదక్ నుంచి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తుండగా, రిటైర్డ్ ఐపిఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నాగర్‌కర్నూల్ నుంచి బిఆర్ఎస్ తరఫున బరిలో ఉన్నారు. మరో రిటైర్డ్ ఐఎఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ నల్లగొండ లోక్‌సభ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

**విదేశాల్లో చదువుకున్నవారు ఐదుగురు..**

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హార్వర్డ్ యూనివర్సిటీలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో మాస్టర్స్ చేశారు. హైదరాబాద్ ఎంఐఎం అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ లండన్‌లో బారిష్టర్(లా) పూర్తి చేశారు. చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అమెరికాలో ఎంఎస్ చదివారు. పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ అమెరికాలో గ్రాడ్యుయేషన్ చేశారు. భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సైప్రస్‌లో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు చదివారు.

**వైద్యులు వీరే..**

మల్లు రవి(కాంగ్రెస్), కడియం కావ్య(కాంగ్రెస్), బూర నర్సయ్యగౌడ్ (బిజెపి), సుధీర్‌కుమార్ (బిఆర్ఎస్)లు ఎంబిబిఎస్, ఆపై చదువులతో వైద్యులుగా సేవలందించారు. చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి వెటర్నరీ సైన్స్‌లో మాస్టర్స్(ఎంవీఎస్సీ) చేశారు.

**ఆరుగురు పది, ఆలోపే..**

ప్రధాన పార్టీల తరఫున బరిలో ఉన్నవారిలో పదో తరగతి అంతకంటే తక్కువ చదివినవారు అరుగురు కాగా, ఇంటర్ చదివినవారు 11మంది ఉన్నారు.


# చిత్తూరు ఎంపీ సీటుపై 'దేశం' గురి

(ప్రభాతవార్త-చిత్తూరు )

తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం అసెంబ్లీ స్థానం కలిసివున్న వున్న చిత్తూరు పార్లమెంటు నియోజక వర్గం (ఎస్సీ) తెలుగుదేశంకు 1996 నుండి 2014 వరకు 19 సంవత్సరాల పాటు కంచుకోటగా వుండేది. 2019 పార్లమెంటు ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తెలుగుదేశంకు కంచుకోటను బద్దలుకొట్టి తన ఖాతాలో వేసుకొంది. ప్రస్తుత ఎన్నికల్లో ఎలాగైనా తమకంచుకోటను తిరిగి సొంతం చేసుకోవాలన్న కృత నిశ్చయంతో వున్న తెలుగుదేశం పార్టీ, 2019 ఎన్నికల ఫలితాలను పునరావృతం చేసి చిత్తూరు పార్లమెంటు స్థానంను మరోసారి దక్కించుకొని రికార్డు సృష్టించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ మేరకు నారా చంద్రబాబునాయుడు వ్యూహాత్మకంగా చిత్తూరు ఎంపి అభ్యర్థిగా రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి దగ్గుమళ్ళ ప్రసాదరావును ఖరారు చేశారు. చంద్రబాబునాయుడు ఆశలను ఏ మాత్రం తక్కువ చేయకుండా చిత్తూరు తెలుగుదేశం అభ్యర్థి దగ్గు మళ్ళ ప్రసాదరావు అభ్యర్థిగా ఖరారయినప్పటి నుండి తన విజయం కోసం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ ముందుకు వెళ్తున్నారు. మరోవైపు చిత్తూరు సిట్టింగ్ ఎంపీ ఎన్.రెడ్డప్పను వైకాపా అధిష్టానం అభ్యర్థిగా ఖరారు చేసింది. 2019 ఎన్నికల్లో వైకాపా గాలిబలంగా వీయడంతో చిత్తూరు పార్లమెంటు స్థానం పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో వైకాపాకు భారీ మెజార్టీలు రావడంతో ఇక్కడి నుండి వైకాపా ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన ఎన్.రెడ్డప్ప 1.37 లక్షల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. చిత్తూరు పార్లమెంటు స్థానం పరిధిలో ప్రస్తుతం తిరుపతి జిల్లాలోని చంద్రగిరి అసెంబ్లీ స్థానం, చిత్తూరు జిల్లాలోని చిత్తూరు, పూతలపట్టు(ఎస్సీ), గంగాధరనెల్లూరు (ఎస్సీ), పలమనేరు, కుప్పం, నగరి అసెంబ్లీ స్థానాలు వున్నాయి. చిత్తూరు పార్లమెంటు స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో గతంలో జరిగిన ఎన్నికల్లో మెజార్టీ నియోజక వర్గాల్లో కాంగ్రెస్, వైకాపాలు కైవసం చేసుకున్నప్పటికీ కుప్పం అసెంబ్లీ స్థానం నుండి తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు పోటీ చేస్తుండటంతో ఇక్కడి నుండి తెలుగుదేశంకు భారీ మెజార్టీ రావడంతో మిగిలిన అసెంబ్లీ స్థానాల్లో తెలుగుదేశంకు మెజార్టీ రాకపోయినా కుప్పం అసెంబ్లీ స్థానం నుండి తెలుగుదేశం పార్టీకి వచ్చే భారీ మెజార్టీతో చిత్తూరు పార్లమెంటు స్థానం తెలుగుదేశం పరమయ్యేది. అయితే 2019 ఎన్నికల్లో కుప్పం అసెంబ్లీ స్థానం నుండి పోటీ చేసిన తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడుకు మెజార్టీ తగ్గడం, చిత్తూరు పార్లమెంటుపరిధిలోని ఇతర అసెంబ్లీస్థానాల్లో వైకాపా ఎంపీ అభ్యర్థి ఎన్.రెడ్డప్పకు భారీ మెజార్టీలు రావడంతో అప్పటి వరకు తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా వున్న చిత్తూరు పార్లమెంటు స్థానంను ఆ పార్టీ వదులు కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో 2019 ఎన్నికల తరహాలో వైకాపాకు చిత్తూరు పార్లమెంటు పరిధిలోని అసెంబ్లీ స్థానాల్లో మెజార్టీ రాదని, కుప్పం అసెంబ్లీ స్థానం నుండి గతంలో తరహాలోనే ఈ సారి తెలుగుదేశంకు భారీ మెజార్టీ వస్తుందని ఈ ఎన్నికల్లో చిత్తూరు పార్లమెంటు స్థానంలో మళ్లీ పాగావేస్తామని తెలుగుదేశం నాయకులు సిద్ధపడ్డారు. మరోవైపు వైకాపా సైతం ఈ ఎన్నికల్లో సైతం చిత్తూరు తమ ఖాతాలో పడుతుందని అంచనా వేస్తోంది.



చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో మొత్తం 14,51,851 ఓట్లున్నాయి. 2019 పార్లమెంటు ఎన్నికల్లో చిత్తూరు పార్లమెంటు స్థానం నుండి వైకాపా అభ్యర్థిగా ఎన్.రెడ్డప్ప, తెలుగుదేశం అభ్యర్థిగా ఎన్.శివప్రసాద్ పోటీచేశారు. ఈ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థి ఎన్.రెడ్డప్పకు 6.86,792 ఓట్లు లభించగా తెలుగుదేశం అభ్యర్థి నారమల్లి శివప్రసాద్‌కు 5,49,521 ఓట్లు లభించాయి. రెడ్డప్ప 1,37,271 ఓట్ల మెజార్టీతో తెలుగుదేశం అభ్యర్థి నారమల్లి శివప్రసాద్‌పై విజయం సాధించారు. 2014 పార్లమెంటు ఎన్నికల్లో చిత్తూరు పార్లమెంటు స్థానం నుండి తెలుగుదేశం అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ నారమల్లి శివప్రసాద్, వైకాపా అభ్యర్థిగా జి.సమాన్యకిరణ్‌లు పోటీ పడ్డారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి నారమల్లి శివప్రసాద్‌కు 5,84,862 ఓట్లు లభించగా వైకాపా అభ్యర్థి జి.సమాన్యకిరణ్‌కు 5,50,724ఓట్లు లభించాయి. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం ఎంపీ అభ్యర్థి నారమల్లి శివప్రసాద్ 44 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2009 ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థిగా నారమల్లి శివప్రసాద్‌కు 4,34,376ఓట్లు సాధించగా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఎం.తిప్పే స్వామి 4,23,717 ఓట్లు సాధించారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నారమల్లి శివప్రసాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఎం.తిప్పేస్వామిపై 10,659 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2004 ఎన్నికల్లో ఇక్కడి నుండి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేసిన డికె ఆదికేశవులు 4,54,128 ఓట్లు సాధించగా కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ రావూరి వెంకటస్వామికు 3,91,990 ఓట్లు లభించాయి. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి డికె ఆదికేశవులు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రావూరి వెంకటస్వామిపై 62,138 ఓట్ల మెజార్టీతో విజయం దక్కించుకున్నారు. తరువాత జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థిగా నూతనకాల్వ రామకృష్ణారెడ్డి 4,19,208 ఓట్లు సాధించగా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఆర్.గోపినాథ్ 4,00,570 ఓట్లు దక్కించుకొన్నారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి నూతనకాల్వ రామకృష్ణారెడ్డి 18,638 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి ఆర్.గోపినాథ్‌పై విజయం సాధించారు.1998 ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థిగా నూతనకాల్వ రామకృష్ణారెడ్డికి 3,49,831 ఓట్లు లభించగా కాంగ్రెస్ అభ్యర్థి ఎం.జ్ఞానేంద్ర రెడ్డికి 2,60,750 ఓట్లు లభించాయి. ఈ ఎన్నికల్లో దేశం అభ్యర్థి నూతనకాల్వ రామకృష్ణారెడ్డి 89,081 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి ఎం.జ్ఞానేంద్రరెడ్డిపై విజయం సాధించారు. 1996 పార్లమెంటు ఎన్నికల్లో చిత్తూరు నుండి తెలుగుదేశం అభ్యర్థిగా నూతనకాల్వ రామకృష్ణారెడ్డి పోటీ చేసి 4,05,062 ఓట్లు దక్కించుకోగా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన డికె ఆదికేశవులు 3,48,702 ఓట్లు సాధించారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి నూతనకాల్వ రామకృష్ణారెడ్డి 61,360 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి డికెఆదికేశవులుపై విజయం సాధించారు. 1991 పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఎం.జ్ఞానేంద్రరెడ్డి పోటీ చేసి 3,73,631 ఓట్లు సాధించగా తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేసిన జివి శ్రీనాధరెడ్డికి 2,63,649 ఓట్లు లభించాయి.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎం.జ్ఞానేంద్రరెడ్డి 1,09,982 ఓట్ల మెజార్టీతో తెలుగుదేశం అభ్యర్థి జివి శ్రీనాధరెడ్డిపై విజయం సాధించారు. 1989ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఎం.జ్ఞానేంద్రరెడ్డికి 3,90, 786 ఓట్లు లభించగా తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేసిన ఎన్.రంగస్వామి నాయుడుకు 3,08,278 ఓట్లు లభించాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎం.జ్ఞానేంద్రరెడ్డి 82,508ఓట్ల మెజార్టీతో తెలుగుదేశం అభ్యర్థి రంగస్వామి నాయుడుపై విజయం సాధించారు. 1984 పార్లమెంటు ఎన్నికల్లో చిత్తూరు నుండి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేసిన ఎన్‌పి ఝాన్సీలక్ష్మి 3,32,543 ఓట్లు సాధించగా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన నల్లారి అమరనాథరెడ్డి 2,71,332 ఓట్లు సాధించారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి ఎన్‌పిఝా న్సీలక్ష్మి 61,211 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి నల్లారి అమరనాథరెడ్డిని ఓడించారు. ప్రస్తుతం జరుగనున్న చిత్తూరు పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వ వ్యతిరేకం వుందని ఫలితంగా చిత్తూరు పార్లమెంటు పరిధిలోని మెజార్టీఅసెంబ్లీ స్థానాల్లో తెలుగుదేశం అభ్యర్థికి మెజార్టీ లభిస్తుందని ఫలి తంగా చిత్తూరు పార్లమెంటు స్థానం ఇది వరకు తరహాలో తెలుగుదేశం ఖాతాలో పడుతుందని తెలుగుదేశం నాయకులు పేర్కొంటున్నారు. మరోవైపు వైకాపా ఈసారి కూడా వైకాపాజెండా ఎగురుతుందని ఆశగా వున్నారు. ఈపరిస్థితుల్లో చిత్తూరుపార్లమెంటు స్థానంను ఓటర్లు ఎవరికి కట్టబెడతారనే విషయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.



# నేతలకు సవాలుగా మారిన కోడుమూరు

(ప్రభాతవార్త / కోడుమూరు)

సార్వత్రికఎన్నికల సమయం దగ్గరపడుతున్న కొద్దీ అన్ని రాజకీయపార్టీలన్నీ గెలుపుకోసం ఎవరివారు వారిదైన రీతిలో ఎన్నికల ప్రచారాలను సాగిస్తున్నారు. కర్నూలుపార్లమెంటు, కోడుమూరు అసెంబ్లీ స్థానాలకు పోటీలో దిగన అభ్యర్థులు ఎన్నికల్లో తానే గెలుస్తాననే ధీమాలో ఎవరివారు పోరుబాట సాగిస్తున్నారు. ఈ పోరులో ప్రధానంగా కోడుమూరు అసెంబ్లీ స్థానం కోసం ఈ సారీ కూడా ప్రధాన పార్టీలైన వైకాపా, టీడీపీ పార్టీలు తలపడుతున్నాయి. ఈ పోటీల్లో వైకాపా నుంచి ఆదిమూలపు సతీష్, టీడీపీ నుంచి బొగ్గుల సతీష్‌లు పోటీలో తలపడుతున్నారు. అదే విధంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీక్రిష్ణ, బిఎస్‌పి నుంచి జయరాజ్‌లతోపాటు మరికొంత మంది రంగంలోఉన్నారు. కోడుమూరు అసెంబ్లీ గడ్డపై తానంటే తానే జెండాను ఎగురవేస్తాననే ధీమాలో ప్రధాన రాజకీయ పార్టీల ఇంచార్జీల నేతలు ఢీఅంటేఢీ అనే తీరులో సమరం సాగిస్తున్నారు. ఈ హోరాహోరీ పోటీల్లో ఆపార్టీలకు పరువు, ప్రతిష్టలను కాపాడుకునేందుకు రాజకీయ పోరును సాగిస్తున్నారు. ఇలా ఎవరి సవాలు ఎలా ఉన్నా, మే 13వ తేది జరిగే సార్వత్రికఎన్నికల పోలింగ్ సమయంలో కోడుమూరు నియోజకవర్గ ఓటర్లు ఏ పార్టీకి తీర్పును ఇస్తారో అనే విషయంపై ప్రధాన రాజకీయ పార్టీల నేతలకు కునుకు తీయడం లేదనే చెప్పాలి. ఎన్నికల సమయం దగ్గరపడుతున్న కొద్దీ బరిలో దిగిన అభ్యర్థులు ఎన్నికల్లో గెలుపు కోసం కోడుమూరు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారాలను హోరెత్తిస్తున్నారు. ఈ ఎన్నికల ప్రచారాలల్లో వైకాపానేతలు ముఖ్యమం త్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అమలుపర్చిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తుండగా, కూటమి పార్టీలైన తెలుగుదేశం,బిజెపి,జనసేన పార్టీలు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ఆపార్టీశ్రేణులు ప్రజలకు వివరిస్తూజనంలోకి వెళ్తున్నారు.





**కోడుమూరు ముఖచిత్రం:** కోడుమూరు అసెంబ్లీగా 1962లో ఏర్పాటుఅయిన రోజు నుంచి నాటి వరకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 8 సార్లు కాంగ్రెస్ పార్టీ విజయం సాధించగా 1983లో స్వతంత్ర అభ్యర్థి, 1985లో ఒక సారి మాత్రమే తెలుగు దేశం పార్టీ అభ్యర్థి గెలిచిన దాఖలాలు ఉన్నాయి. ఆ తరువాత కొత్తగా రాష్ట్రంలో వైకాపా పార్టీ ఏర్పాటు అయిన తరువాత రెండు సార్లు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన విషయం తెలిసిందే. కోడుమూరు రాజకీయ చిత్రంలో తెలుగుదేశం పార్టీ ఏర్పాటు అయిన నాటి నుంచి నాటి వరకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల వరకు ఇప్పటి వరకు ఒక సారి మాత్రమే కోడుమూరు అసెంబ్లీ గడ్డపై కాలుమోపింది. ఆ తరువాత నుంచి నాటి 

ఎన్నికల వరకు దాదాపు నాలుగు దశాబ్ద కాలం నుంచి ఇక్కడ జరిగే ఎన్నికల్లో టీడీపీ గెలవలేక పోతుంది. వరుస పరాజయాలను మూటకట్టుకునే టీడీపీ గత 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయలేకపోయింది. అందుకే ఆ రోజున ఇక్కడ కూటమి పార్టీ అయిన బిజెపి పార్టీ పోటీ చేసిన సందర్భాలు ఉన్నాయి. అందుకే ఈ ఎన్నికల్లోనైనా పరువు దక్కించుకునేందుకు నేడు జరిగే ఎన్నికలకు సర్వశక్తులను ఒడ్డేసింది. అందుకే ఈసారి కోడుమూరు అసెంబ్లీ స్థానంపై పసుపు జెండాను ఎగురవేయాలనే లక్ష్యంతో ఆ పార్టీలోని కీలక నేతలు, కోట్ల వర్గీయులు అంతా శక్తివంచన లేకుండా శ్రమిస్తున్నారు. ఇందులో భాగమే ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఇక్కడ టీడీపీలో ఉన్న సినియర్ రాజకీయ నేత డి.విష్ణువర్ధన్‌రెడ్డికి ప్రత్యేక బాధ్యతలను అప్పగించిన విషయం తెలిసిందే. ఆ నేత సారధ్యంలో నియోజకవర్గంలోని కోడుమూరు, గూడూరు, సి.బెళగల్, కర్నూలు రూరల్ మండలాల్లోని టీడీపీ శ్రేణులను కలుపుకొని ఎన్నికల్లో గెలుపు కోసం వ్యూహం పన్నుతున్న విషయం తెలిసిందే.

**ప్రతిష్ట కోసం వైకాపా హోరాహోరీగా ప్రచారాలు:** ఈ సారి జరిగే ఎన్నికల్లో కూడా వైకాపా పార్టీ జెండాను కోడుమూరు అసెంబ్లీ గడ్డపై పాతి ఇక్కడ హ్యాటిక్ సాధిస్తామని ఆ పార్టీ నేతలు, నాయకులు, కార్యకర్తలంతా ఎన్నికల ప్రచారాలను హోరా హోరీగా సాగిస్తున్నారు. హ్యాట్రిక్ సాధించేందుకు కోడుమూరు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి పార్టీని బలోపేతం చేసేందుకు నియోజకవర్గంలోని సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉన్న మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎం.మణిగాంధీలను కలుపుకొని రంగంలో దిగారు. ఆ నేతల శక్తితోనే ఇక్కడ విజయం సాధిస్తామనే ధీమాలో వైకాపా శ్రేణులు ఉన్నారు. ఏది ఎమైన ప్రతిష్టాత్మకంగా జరిగే సార్వత్రిక ఎన్నికలను అన్ని రాజకీయ పార్టీల దిగ్గాజాలు ఎన్నికల్లో తమదంటే తమ పార్టీనే గెలుస్తుందని ధీమాలో ఉన్నారు.

# ఐపిఎల్‌లో బ్యాటర్ల హవా



## అత్యధిక స్కోర్లు బాదుడు
## బౌండరీలు కొట్టడంలో పోటీ
## స్వల్ప వికెట్ల తేడాతో గెలుస్తున్న టీమ్‌లు


**న్యూఢిల్లీ:** అభిమానుల్లో హైటెన్షన్ పెట్టిస్తున్న ఈ ఐపిఎల్ సీజనులో బ్యాటర్ల ఆధిపత్యం స్పష్టమవుతోంది. అత్యధిక స్కోర్లే లక్ష్యంగా బౌండరీలు కొట్టడంలో బ్యాటర్లు పోటీ పడుతున్నారు. దీని ఫలితమే ఈ సీజన్‌లో నమోదవుతున్న అత్యధిక స్కోర్లు, సెంచరీలు, ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీలు నమోదవుతున్నాయి. ప్రస్తుతం బ్యాటర్లు పవర్ ప్లేని తెలివిగా ఉపయోగించుకుంటున్నారు. ఫీల్డింగ్ రెస్ట్రిక్షన్‌లు సద్వినియోగం చేసుకుని భారీగా పరుగులు తీస్తున్నారు. ఛేదనలో అయితే తొలి ఆరు ఓవర్లలోనే భారీగా లక్ష్యాన్ని కరిగించేస్తున్నారు. అనంతరం సాఫీగా టార్గెట్‌ని ఛేదిస్తున్నారు. ఇలా ఐపీఎల్ హిస్టరీలో ఒక్క వికెట్ కూడా కోల్పోకుండా లక్ష్యాన్ని అందుకున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. పోటా పోటీగా బ్యాటర్లు బౌంటరీలు కొడుతూ అత్యధిక స్కోర్లు చేస్తుండటంతో కేవలం 10 పరుగుల స్వల్ప ఆధిక్యతతో పలు జట్లు విజయం సాధిస్తున్నాయి. ఐపీఎల్-2024లో లక్నో సూపర్ జెయింట్స్‌తో పోటీ పడిన సన్ రైజర్స్ హైదరాబాద్ ఇటీవల జరిగిన మ్యాచ్‌లో టీ 20 హిస్టరీలోనే ఎక్కువ బంతులు 62 మిగిలి ఉండగానే టార్గెట్ అందుకున్న టీమ్‌గా రికార్డు సృష్టించింది. మొదట బ్యాటింగ్ చేసిన లక్నో 165 పరుగులు చేసింది. తదుపరి హైదరాబాద్ ఓపెనర్లు ట్రావిస్ హెడ్ 30 బంతుల్లో 89 పరుగులు, అభిషేక్ శర్మ 28 బంతుల్లో 75 పరుగులు చేసి సంచలన హిట్టింగ్‌తో 9.4 ఓవర్లలోనే 167 పరుగులు చేసి లక్ష్యాన్ని అందుకున్నారు. దీనికితోడు ఒక్క వికెట్ కూడా కోల్పోకుండా హైదరాబాద్ గెలిచింది.

కాగా ఐపీఎల్-2012, సీజనులో 72 మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఫస్ట్ బ్యాటింగ్ చేసి 162 పరుగులు చేసింది. తదుపరి ముంబయి ఇండియన్స్ ఓపెనర్లు మాత్రమే 163 లక్ష్యాన్ని ఛేదిం చేశారు. సచిన్ 51 బంతుల్లో 58 పరుగులు, స్మిత్ 58 బంతులోన 87 పరుగులు చేయడంతో ముంబయి 10 వికెట్ల తేడాతో గెలిచింది. ఐపీఎల్-2017లో జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ లయన్స్ 183 పరుగులు చేసింది. కోల్‌కతా నైట్ రైడర్స్ ఓపెనర్లు కేవలం 14.5 ఓవర్లలోనే 184 పరుగులు బాదేశారు. లిన్ 41 బంతుల్లో 93 పరుగులు, గంభీర్ 48 బంతుల్లో 76 పరుగులతో చెలరేగడం వల్ల కోల్‌కతా అద్భుత విజయం అందుకుంది. కాగా వికెట్ నష్టపోకుండా ఛేజింగ్‌లో అత్యధిక భాగస్వామ్యం నెలకొల్పిన మ్యాచ్ కూడా ఇదే కావడం విశేషం. కాగా ఐపీఎల్-2020, 18వ మ్యాచ్‌లో ఫస్ట్ బ్యాటింగ్ చేసిన కింగ్స్ 11 పంజాబ్ (పంజాబ్ కింగ్స్) 178 పరుగులు చేసింది. అనంతరం చెన్నై సూపర్ కింగ్స్ ఓపెనర్లు ఫాఫ్ డు ప్లేసిస్, షేన్ వాట్సన్ పవర్ ప్లేనే 60 పరుగులు చేశారు. 17.4 ఓవర్లలో 181 పరుగులు చేసి చెన్నైకి విజయం అందించారు. ఫాఫ్ 53 బంతుల్లో 87 పరుగులు, వాట్సన్ 53 బంతుల్లో 83 పరుగులు చేశాడు. ఇక ఐపీఎల్-2021లో జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ 178 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఓపెనర్లు విరాట్ కోహ్లి 47 బంతుల్లో 72 పరుగులు, దేవదత్ పడిక్కల్ 52 బంతుల్లో 101 పరుగులు చేసి 16.3 ఓవర్లలోనే 181 పరుగులు చేసి మ్యాచ్ గెలిచారు.



# ముంబై ఇండియన్స్‌కు షాక్
## మరో ఫ్రాంచైజీకి రోహిత్ జంప్!

**న్యూఢిల్లీ:** ముంబై ఇండియన్స్‌కు రోహిత్ శర్మ షాక్ ఇవ్వనున్నాడా? ఈ జట్టును వీడి తదుపరి సీజన్‌లో అతడు మరో ఫ్రాంచైజీకి జంప్ అయ్యే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 టోర్నీ ముగిసిన తర్వాత ముంబై ఫ్రాంచైజీ నుండి తప్పుకోనేందుకు సిద్ధమవుతున్నట్లు చర్చ సాగుతోంది. హార్దిక్ కెప్టెన్సీతో అతడు గరంగంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే మెగా వేలంలో రోహిత్ పాల్గొనే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. కెప్టెన్‌గా ఉన్న సమయంలో ముంబై ఇండియన్స్‌ను ఐదు సార్లు ఛాంపియన్‌గా నిలిపిన తనను కాదని, హార్దిక్ పాండ్యాకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించడంపై రోహిత్ తీవ్ర అసంతృప్తిలో ఉన్నట్లు బలమైన వాదనలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాకుండా అతని కెప్టెన్సీ జట్టులోనూ విభేదాలు సృష్టించిందని, దీనికి తగినట్లుగా ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్, 17వ సీజనులో ముంబై ఇండియన్స్ మ్యాచ్‌లు గెలవకపోవడంతో పరిస్థితి మరింత దిగజార్చింది. డ్రెస్సింగ్ రూమ్‌లోసైతం పరిస్థితి ఏమీ బాగాలేదనే దానిపై రోహిత్, హార్దిక్ మధ్య ఎన్నో వాగ్వాదాలు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈసీజన్ తర్వాత ముంబై ఇండియన్స్‌ను వదలేయడంతో పాటు, వచ్చే మెగా వేలంలోనూ రోహిత్ శర్మ పాల్గొనాలని దాదాపు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది అందుకే అతను జట్టునుండి వైదొలగాలని బావిస్తున్నట్లు సమాచారం.



# పునియాకు మరో దెబ్బ
## కలగామిగిలిన పారిస్ ఒలింపిక్స్

**న్యూఢిల్లీ:** భారత్ స్టార్ రెజ్లర్, టోక్యో ఒలింపిక్ కాంస్య పతక విజేత భజరంగ్ పునియాపై మరో దెబ్బ తగిలింది. తాజాగా అంతర్జాతీయ రెజ్లింగ్ సంస్థ యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ (యూడబ్ల్యూడబ్ల్యూ) కూడా పునియాపై సస్పెన్షన్ వేటు వేసింది. డోప్ పరీక్షకు నిరాకరించినందుకు ఇప్పటికే జాతీయ డ్రగ్స్ నిరోధక సంస్థ (నాడా) తాత్కాలికంగా సస్పెండ్ చేసిన పునియాపై ఇప్పుడు అంతర్జాతీయ రెజ్లింగ్ సంస్థ కూడా చర్యలకు ఉపక్రమించింది. ఈ సస్పెన్షన్ ఈ ఏడాది డిసెంబరు 31 వరకూ అమల్లో ఉంటుందని స్పష్టం చేసింది. 2024 సంవత్సరం చివరి వరకూ అతడు ఎలాంటి పోటీల్లో పాల్గొన కూడదని పేర్కొంది. యూడబ్ల్యూడబ్ల్యూ నిర్ణయంతో పునియా ప్యారిస్ ఒలింపిక్స్‌లో పతకం గెలవాలనుకున్న కల కలగానే మిగిలిపోయే అవకాశాలు ఉన్నాయి. కాగా డోప్ టెస్ట్‌కు అవసరమైన బ్లడ్ శాంపిల్ ఇచ్చేందుకు నిరాకరించడాన్న కారణంగా పునియాను ఏప్రిల్ 23న జాతీయ డ్రగ్స్ నిరోధక సంస్థ సస్పెండ్ చేసింది. ఈ సస్పెన్షన్‌పై అతడు స్పందిస్తూ తాను శాంపిల్ ఇవ్వడానికి నిరాకరించ లేదని, శాంపిల్ తీసుకునేందుకు డ్రగ్స్ నిరోధక సంస్థ అధికారులు గడువు ముగిసిన కిట్‌ను ఉపయోగించడంపై ప్రశ్నించినట్లు తెలిపాడు. దానికి సమాధానం ఇస్తే శాంపిల్ ఇచ్చేందుకు అభ్యంతరం లేదని అన్నాడు. ఇదే సమయంలో తాజాగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (శాయ్) భజరంగ్ పునియాకు విదేశీ శిక్షణ నిమిత్తం 8.82 లక్షల రూపాయలు మంజూరు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం గమనార్హం.

### వరల్డ్ టేబుల్ టెన్నిస్‌లో
# ముగిసిన మనిక పోరు



**న్యూఢిల్లీ:** వరల్డ్ టేబుల్ టెన్నిస్ స్మాష్ గ్రాండ్ (డబ్ల్యూటిటి) టోర్నమెంట్‌లో భారత్ స్టార్ ప్యాడ్లర్ మనిక బత్రా పోరాటం క్వార్టర్స్‌లోనే ముగిసింది. సౌదీ అరేబియాలోని జెడ్డాలో జరిగిన మహిళల సింగిల్స్ టోర్నమెంట్ క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 39వ ర్యాంకు మనిక 11-7, 6-11, 4-11, 11-13, 2-11 తేడాతో జపాన్‌కు చెందిన ప్రపంచ 5వ ర్యాంకర్ హినా హయట చేతిలో మనిక పరాభవం చవి చూసింది. రెండో రౌండ్‌లో వరల్డ్ నంబర్ 2 వాంగ్ మన్యును ఓడించిన మనిక ప్రి కార్వర్టర్స్‌లో మరో కఠిన ప్రత్యర్థి జర్మనీకి చెందిన నీనా మెతెల్ హామ్‌ను చిత్తు చేసి క్వార్టర్స్‌లోకి చేరింది. అయితే హినా హయటతో జరిగిన పోరులో మాత్రం ఓటమి చెందింది. కాగా మనిక బత్రాకు 17,000 డాలర్లు (14 లక్షల 18 వేల రూపాయలు) ప్రైజ్ మనీతో పాటు, 350 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు


**ముంబై, మే 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్ ఉదయం 72,475.45 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 72,366.29-72,946.54 పాయింట్ల మధ్య సూచి కదలాడింది. చివరికి బిఎస్ఇ సెన్సెక్స్ 260 పాయింట్లు పెరిగి 72,664 పాయింట్ల వద్ద నిలిచింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ కూడా 97 పాయింట్లు లాభపడి 2,055 పాయింట్ల వద్ద నిలిచింది. బిఎస్ఇ 30 ఇండెక్స్‌లో ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఏసియన్ పెయింట్స్, ఐటిసి, భారతీ ఎయిర్‌టెల్, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా మోటార్స్, టైటాన్, బజాజ్ ఫైనాన్స్, మారుతి సుజుకి, సన్‌ఫార్మా, బజాజ్ ఫిన్ సర్వ్, రిలయన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్, యాక్సిస్ బ్యాంకు, టాటా స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, ఎల్అండ్‌టి వంటి సంస్థలు లాభాల్లో ముగిసాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఎస్‌బిఐఎన్, టెక్ మహీంద్రా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, విప్రో, ఇన్ఫోసిస్, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. నిఫ్టీ మెటల్ 1.5శాతం, ఎఫ్ఎంసిజి, ఆటో, ఫార్మా ఒక శాతం చొప్పున పెరిగాయి. నిఫ్టీ రియాల్టీ 0.4శాతం, నిఫ్టీ పిఎస్‌యు బ్యాంకు 0.3 శాతం తగ్గాయి.



టాటా పవర్ కంపెనీ గత 12 నెలలో చేపట్టిన కార్యక్రమాలు, పెట్టుబడులు వచ్చే 12-18 నెలల్లో ఫలితాలను చూపుతాయని మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ప్రవీర్ సిన్హా చెప్పారు. గత నాలుగు సంవత్సరాలలో కంపెనీ సామర్థ్యాన్ని పెంపొందించడానికి రూ.40వేల కోట్లు పెట్టుబడి పెట్టిందన్నారు. మరో రూ.20వేల కోట్లు పెట్టుబడి పెట్టాలని యోచిస్తోందన్నారు. ఇందులో దాదాపు సగం పునరుత్పాదక వ్యాపారంలో పెట్టుబడి ఉంటుందన్నారు. జనవరి-మార్చి త్రైమాసికంలో యేడాది ప్రాతిపదికన లాభం రెండింతలు పెరిగి రూ.3,010 కోట్లకు చేరిన తర్వాత మే 10న పంజాబ్ నేషనల్ బ్యాంకు షేర్లు 1.8శాతం పెరిగి రూ.124.3కి చేరాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.50గా ఉంది.

# గో డిజిట్ ఐపిఒ

**ముంబై, మే 10:** ఆన్‌లైన్ వేదికగా ఇన్సూరెన్స్ సేవలందించే స్టార్టప్ సంస్థ గో డిజిట్ జనరల్ ఇన్సూరెన్స్ తొలి పబ్లిక్ ఆఫర్ మే 15న సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమై, 17న ముగియనుంది. ఐపిఒ ద్వారా గరిష్ట ధర వద్ద రూ.2,615 కోట్లు సమీకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. షేరు ధరల శ్రేణిని రూ.258-272గా నిర్ణయించారు. యాంకర్ ఇన్వెస్టర్లు ఒక రోజు ముందుగానే బిడ్లుదాఖలుచేయొచ్చు. ఫ్రెష్ ఇష్యూ ద్వారా రూ.1,125 కోట్లు తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ కింద ప్రస్తుత షేర్ హోల్డర్ల వద్ద ఉన్న రూ.1,490 కోట్ల విలువైన షేర్లను విక్రయించనున్నారు. ఐపిఒలో 75శాతం షేర్లను అర్హత గల సంస్థాగత కొనుగోలుదారులకు, 15శాతం సంస్థాగతేతరఇన్వెస్టర్లకు, 10శాతం రిటైల్‌లో కేటాయించారు. ఇన్వెస్టర్లు కనీసం 55 షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ కంపెనీలో విరుష్క దంపతులకు పెట్టుబడులు ఉన్నాయి. అయితే ఈ ఐపిఒలో వారు తమ వాటాలను విక్రయించం లేదు. మార్కెట్ నుంచి సమీకరించిన నిధులను సంస్థ మూలధనాన్ని పెంచుకునేందుకు, సాధా రణ కార్పొరేట్ అవసరాలను తీర్చుకునేందుకు వినియోగించనున్నట్లు తన ప్రాస్పెక్టస్‌లో కంపెనీ తెలిపింది. ఈ ఐపిఒకు ఐసిఐసిఐ సెక్యూరిటీస్, మోర్గాన్ స్టాన్లీ ఇండియా, యాక్సిస్ కేపిటల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, నవామా వెల్త్ మేనేజ్‌మెంట్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ బుక్ రన్నింగ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. తొలుత 2022 ఆగస్టులో ఈ కంపెనీ ఐపిఒ కోసంసెబీకి దరఖాస్తు చేయగా, పునః దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. దాంతో 2023 ఏప్రిల్‌లో మరోసారి దరఖాస్తు చేసుకోగా, ఈ యేడాది మార్చిలో గ్రీన్ సిగ్నల్ లభించింది.




# 'సింపుల్' ఉద్యోగులకు ఉద్వాసన

**ముంబై, మే 10:** ఫిన్‌టెక్ కంపెనీ సింపుల్ వివిధ విభాగాల్లో వందలాది ఉద్యోగులను తొలగించింది. యూజర్ల చేరిక మందగించడం, నిర్వహణ వ్యయం పెరిగిపోవడం వంటి కారణాలతో 15శాతం దాదాపు 100 మందిని కంపెనీ వదిలించుకుంది. కోతల ప్రభావం ఎక్కువగా ఇంజినీరింగ్, ప్రోడక్ట్ డెవలప్‌మెంట్‌లో అత్యధిక జీతాలు అందుకునే ఉద్యోగులపై పడినట్లు తెలుస్తోంది. తాజా తొలగింపులకు ముందు, సింపుల్ దాదాపు 650 మంది ఉద్యోగులను నియమించుకుంది. ఇందులో ప్రధాన కార్యకలాపాలు, ఇంటర్న్‌లు, కాల్ సెంటర్ ఏజెంట్లుఉన్నారు. ఈ స్టార్టప్‌లో ఇవి వరుసగా రెండవ సంవత్సరం తొలగింపులు. 2023 మార్చిలో సింపుల్ దాదాపు 160-170 మంది ఉద్యోగులను తొలగించింది. తాజా రౌండ్ తొలగింపుల్లో కొంతమంది ఇటీవలే చేరిన ఉద్యోగులు కూడా ఉన్నారు. వారిలో కొందరు ఉద్యోగంలో చేరి ఒకటి లేదా ఒకటిన్నర నెలలు మాత్రమే కావడం విశేషం. కంపెనీ వ్యవస్థాపకుడు, సిఇఒ నిత్యానంద్ శర్మ తొలగింపులను ఉద్దేశించి ప్రసంగించారు. లేఆఫ్‌ల నిర్ణయానికి విచారం వ్యక్తం చేశారు. క్షమాపణలు కోరారు. అవుట్‌ప్లేస్‌మెంట్ సహాయంతో సహా ప్రభావితమైన వారికి మద్దతునిస్తామని హామీ ఇచ్చారు.




# వాణిజ్యం

# ఐదువేల కోట్లకు చేరువగా బ్యాంక్ ఆఫ్ బరోడా లాభాలు!

**ముంబై, మే 10:** ప్రభుత్వరంగంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా నాలుగో త్రైమాసికంలో నికరలాభాలు 2.3 శాతం వృద్ధి నమోదు చేసాయి. బ్యాంకు 4886 కోట్ల రూపాయలు నిరకలాభం అర్జించిందని, మార్కెట్ నిపుణుల అంచనాలను కూడా అధిగమించినట్లు బ్యాంకు ఎక్స్ఛేంజీలకు నివేదిక ఇచ్చింది. మార్కెట్ నిపుణులు తమ అంచనాల్లో బ్యాంకు లాభాలు 4533.64 కోట్లుగా ఉంటాయని అంచనా వేసారు. నికరలాభాలు క్రమానుగతంగా చూస్తే 6.7శాతంగా ఉంటాయని తేలింది. నిర్వహణ ఖర్చులు కొంతమేర పెరిగాయి. అదే సమయంలో నికర ఆదాయం కూడా 20.9 శాతం పెరిగింది. 4191.5 కోట్లుగా ఉన్నట్లు వెల్లడి అయింది. నికరవడ్డీ ఆదాయం 2.3శాతం పెరిగి వార్షికవృద్ధి ప్రాతిపదికన 11,792 కోట్ల రూపాయలుగా ఉందని వెల్లడించింది. నికరవడ్డీ మార్జిన్ కూడా 3.27 శాతం వద్ద స్థిరపడి 26 బేసిస్ పాయింట్లు గత ఏడాది కంటే పెరిగింది. బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తులు 2.92శాతంగా ఉన్నాయి. అంతకుముందు త్రైమాసికంలో 3.08శాతం ఉన్న ఎన్‌పిఎలు తగ్గాయి. నికర ఎన్పీఎలు 0.70శాతం నుంచి 0.68శాతానికి తగ్గినట్లు బ్యాంకు వెల్లడించింది. ఇక ఉద్యోగులపరంగా కూడా వ్యయాలు 20శాతం పెరిగి రూ.4546 కోట్లుగా ఉన్నాయి. ఉద్యోగులకు కుటుంబ పింఛన్ పథకం కింద రూ.1454.41 కోట్లుగా కేటాయించింది. ఇక బ్యాంకు దేశీయ డిపాజిట్లు 7.7శాతంగా పెరిగాయి. నాలుగో త్రైమాసికంలో రూ.11.28 లక్షల కోట్లకు చేరాయి. మొత్తం దేశీయ స్థూల అడ్వాన్సులు 13శాతం పెరిగి రూ.8.98 లక్షల కోట్లుగా ఉన్నాయి.




బ్యాంక్ ఆఫ్ బరోడా రిటైల్ అడ్వాన్సులు 20.7శాతం పెరిగి రూ.2.14 లక్షల కోట్లుగా ఉన్నాయి. బ్యాంకు క్యాపిటల్ అడక్వసీ రేషియో 16.31శాతంగా ఉంది. ఏడాది కాలంలోనే ఏడు బేసిస్‌పాయింట్లుపెరిగింది. బ్యాంకు కామన్ ఈక్విటీ టైర్‌వన్ రేషియోనుచూస్తే 12.54శాతంగా ఉంది.

# పిఎన్‌బి ఖాతాదారులకు అలర్ట్!

**ముంబై, మే 10:** ప్రభుత్వ రంగ పంజాబ్ నేషనల్ బ్యాంకు (పిఎన్‌బి) తన ఖాతాదారులకు కీలక ప్రకటన విడుదల చేసింది. కొన్ని సంవత్సరాలుగా యాక్టివ్‌గా లేని అకౌంట్లు ఈ నెలాఖరు వరకే పనిచేస్తాయని, ఆలోపు కెవైసి పూర్తిచేయని ఖాతాలను మూసేయనున్నట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది. మే 31 నాటికి నో యువర్ కస్టమర్ (కెవైసి) ప్రక్రియ పూర్తి చేస్తే తప్ప, గత మూడేళ్ల నుంచి ఎలాంటి లావాదేవీ జరగని, బ్యాలెన్స్ లేని ఖాతాలను మూసేయనున్నారు. నిర్దేశించిన తేదీ తర్వాత సదరు ఖాతాదారులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అకౌంట్లు రద్దు అవ్వనున్నాయి. ఏప్రిల్ 30 నాటికి మూడేళ్లుగా ఇన్‌యాక్టివ్‌గా ఉండి, జీరో బ్యాలెన్స్ ఉన్న ఖాతాలు మూసేయనున్నారు.




ఇదే సమయంలో డీమ్యాట్ ఖాతాలు, లాకర్లు లేదా యాక్టివ్ స్టాండింగ్ సూచనలకు లింక్ చేసిన ఖాతాలు, 25యేళ్లలోపు స్టూడెంట్ ఖాతాలు, మైనర్ అకౌంట్లు, వివిధ పథకాలకు చెందిన ఖాతాలు, కోర్టు ఉత్తర్వులు, ఆదాయ పన్ను శాఖ, చట్టబద్ధమైన అధికారులు ఫ్రీజ్ చేసిన ఖాతాలకు మినహాయింపు ఉంటుంది. ఇన్‌యాక్టివ్‌గా ఉన్న ఖాతాలు కొనసాగాలంటే మే 31లోపు బ్యాంకు బ్రాంచులో కెవైసి డాక్యుమెంట్లను సమర్పించాల్సి ఉంటుంది. ఇన్‌యాక్టివ్ ఖాతాలు దుర్వినియోగం కాకుండా చూసేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు బ్యాంకు వెల్లడించింది.

# 219% పెరిగిన టాటామోటార్స్ లాభం

**ముంబై, మే 10:** టాటా మోటార్స్ నాలుగో త్రైమాసికంలో ఆదాయ వనరులు మూడురెట్లు పెరిగాయి. నాలుగో త్రైమాసికంలో వాయిదా వేసిన 9478 కోట్లతో పోలిస్తే మూడురెట్లు లాభాలు పెరిగాయి. ఆదాయవనరులు కూడా పెరిగాయి. నెక్సాన్ తయారీదారు నికరలాభం గత ఏడాదితో పోలిస్తే 219శాతం పెరిగి 17,529 కోట్లుగా ఉంది. మార్కెట్ నిపుణుల అంచనాలను చూస్తే టాప్‌స్థాయిలో 1.21 లక్షల కోట్లు రాబడులు, లాభాల్లో అత్యంత కనిష్టంగా 6966.98 కోట్లుగా ఉంటాయని అంచనావేస్తే అంచనాలకు విరుద్ధంగా 17వేల కోట్లకుపైగా ఆర్జించింది. రాబడులు 13.5శాతం పెరిగి 1.2లక్షల కోట్లుగా ఉన్నాయి. మార్కెట్ అంచనాలు 1.21 లక్షల కోట్లుగానే ఉన్నాయి. పన్నుల చెల్లింపులకు ముందు లాభాలు 32.8 శాతం పెరిగి 16,995 కోట్లుగా ఉన్నాయి. అంచనాలు 17,406.73 కోట్లు అనివేసినా స్వల్పంగా తగ్గాయి. ఇక వడ్డీ, తరుగుదల తీసివేయక ముందు 12.1శాతం మార్జిన్ నుంచి 14.2శాతంగా ఉంది. నికరలాభం కూడా 218.9శాతం పెరిగి 17,529 కోట్లుగా ఉంది. మార్కెట్ నిపుణులు మాత్రం 6966.98 కోట్లుగా అంచనా వేసారు. అంచనాలకు భిన్నంగా 17 వేల కోట్లకుపైగా లాభాలు నమోదయ్యాయి. నికరలాభాల్లో భారీ వృద్ధి నమోదు కావడంతో కంపెనీ బోర్డు డైరెక్టర్లు తుది డివిడెండ్‌ను సాధారణ రెండురూపాయల షేరుపై ఆరురూపాయలుడివిడెండ్ ప్రకటించారు. సాధారణ డివిడెండ్ మూడు రూపాయలు, ప్రత్యేకడివిడెండ్ రూ.మూడుగా ప్రకటించారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.